మొజాయిక్ నేటి సాహిత్యంపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం f: fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 72, పేజీలు : 10+6 వెల : 6.50

సినిమా షూటింగ్‌లో గాయపడిన సంజయ్‌దత్ 13

వచ్చే వారమే బైడెన్, సునాక్ భేటీ



## ఎండ ప్రచండం

### పెరిగిన వడగాడ్పులతో అల్లాడుతున్న జనం

**విజయవాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ప్రచండ ఎండలతో బెంబేలెత్తిస్తున్న భానుడు ఉదయం 10 గంటలకే నడిరోడ్డు మీద అవసరం ఉంటేనేగాని ప్రజలు తిరగడంలేదు. రానున్న రోజుల్లో 40 డిగ్రీలు పైన ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉండటంతో బయట ఎండలో తిరిగి ఇంటికి వచ్చి 18 డిగ్రీలు అంతకంటే తక్కువ ఉష్ణోగ్రతలు ఉండే ఏసి గదుల్లోకి వెళ్లవద్దని వైద్యులు సూచిస్తున్నారు. అవకాశంలేని వారు స్నానం చేయడం కూడా సరికాదని, ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గులు వడదెబ్బకు గురవుతారని అన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే నీడ లేదా చల్లని ప్రదేశానికి రోగిని తరలించాలని, చల్లని తడి నీటి టవల్‌తో నుదురు, మెడ, శరీరాన్ని తుడిచి వెంటనే ఆసుపత్రికి తరలించాలని, లేత రంగు దుస్తులు ధరించాలని ఉదయం 10 నుండి 3 గంటల లోపు అత్యవసరమైతే తప్పితే ఎండలో తిరగకపోవడం, ఉప్పు కలిపిన నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, ఓఆర్‌ఎస్ లాంటి ద్రావణాలు, నీటి శాతం ఎక్కువ ఉన్న పండ్లు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

| సిఎంలు | (రూ. కోట్లలో) |
|---|---|
| జగన్ | రూ.510 |
| పెమా ఖండూ | రూ.163 |
| పట్నాయక్ | రూ.63 |
| కెసిఆర్ | రూ.23 |
| నితీష్‌కుమార్ | రూ.3 |
| కేజ్రీవాల్ | రూ. 3 |
| ఆదిత్యనాథ్ | రూ.1 |
| విజయన్ | రూ.1 |
| మమత | 15 లక్షలు |

# సంపన్న సిఎంలలో జగన్ టాప్!




### దేశంలో 30 మంది సిఎంల ఆస్తులు వెల్లడించిన ఎడిఆర్

### 30లో 29 మంది కోటీశ్వరులు

### 13 మందిపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** దేశంలోని అత్యంత సంపనన్న ముఖ్యమంత్రుల్లో ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నంబర్‌వన్‌స్థానంలో నిలిచారు. ఆయన ఆస్తుల విలువ 510 కోట్లుగా ఉంది. అసోసియేషన్ ≫2

## కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు తీపికబురు

### ప్రత్యేకంగా 5 సాధారణ సెలవులు

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది.వారికి ఐదు ప్రత్యేక సాధారణ సెలవులను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వంలో రెగ్యూలర్ మహిళా ఉద్యోగులకు ప్రత్యేక ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా అదనంగా ఐదు ప్రత్యేక సాధారణ సెలవులు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ సదుపాయాన్ని తమకు కల్పించాలని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం సిఎం జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేసింది. ఇందుకు ≫2

## బాలినేని అలక.. బుజ్జగించిన సిఎం జగన్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు నేరుగా వాహనంలో వెళ్లేందుకు బాలినేని ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. వాహనం వదిలేసి హెలిప్యాడ్ వద్దకు నడుచుకుంటూ వెళ్లాలని పోలీసులు చెప్పడంతో మనస్థాపానికి గురైన బాలినేని అక్కడి నుంచి వెను తిరిగి ఒంగోలుకు బయలుదేరారు. జిల్లా ఎస్పీ మలికాగర్గ్, రాష్ట్రమంత్రి ఆదిమూలపు సురేష్ నచ్చచెప్పేందుకు ప్రయత్నించినా వినకుండా వెళ్లారు. అయితే సభాస్థలికి చేరుకున్న ≫2

## అగ్రవర్ణ పేద మహిళలకు

# ఇబిసి నేస్తం వరం

### రెండోవిడత మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేసిన సిఎం జగన్

### మార్కాపురంలో ఘనంగా జరిగిన కార్యక్రమం

### రెండు విడతల్లో 4.39 లక్షల మంది లబ్ధి



బుధవారం మార్కాపురంలో ఇబిసి నేస్తం రెండోవిడతను విడుదల చేస్తున్న సిఎం జగన్

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రవర్ణ పేద మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అమలు చేస్తున్న ఇబిసి నేస్తం వరం లాంటిదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మార్కాపురం పట్టణంలోని ఎస్‌వీకేపీ కళాశాలలో బుధవారం ఉదయం ఇబిసి నేస్తం రెండో విడత పథకాన్ని డిబిటి ద్వారా బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమ చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అగ్రవర్ణం మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈబీసీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో రెండు విడతల్లో 4.39లక్షల మంది నిరుపేద అక్కచెల్లెమ్మలకు రూ.1257కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే ఈబీసీ నేస్తం ద్వారా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని వారికుటుంబం ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. అగ్ర వర్ణ పేద మహిళలకు పేదరికం నుంచి విముక్తి కలిగించే దిశగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. 46నెలల వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.2.7లక్షల కోట్ల రూపాయలు నగదు నేరుగా లబ్ది దారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.
ఈ నగదులో అక్కచెల్లెమ్మల కోసమే వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, ఇబిసి నేస్తం వంటి పథకాలకు రూ.1.42వేల కోట్ల రూపాయలు అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. గత ఏ ప్రభుత్వం చేయని విధంగా మీ బిడ్డ ప్రభుత్వం ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. వైఎస్సార్ పెన్షన్ పథకం కింద 41.7లక్షల మంది లబ్ధిదారులకు రూ.40.94కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మ ఒడి పథకం కింద 4.40లక్షల మంది తల్లుల ఖాతాల్లోకి రూ.19,674 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకంద్వారా రూ.19,178వేల కోట్లను ≫2



## ప్రజలకు చేరవయ్యేందుకే బిజెపిలో చేరా

### -మాజీ సిఎం కిరణ్‌కుమార్

**విజయవాడ, ఏప్రిల్12,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు దగ్గర కాగలననే నమ్మకం కుదిరిన తరువాతనే భారతీయ జనతాపార్టీ (బిజెపి)లో చేరానని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి స్పష్టంచేసారు.అమరావతి రాజధాని అంశంలో పార్టీ నిర్ణయాలు తన శిరోధార్యమన్నారు. క్షేత్ర స్థాయినుంచి భారతీయ జనతాపార్టీని రాష్ట్రంలో బలపర్చేదిశలో పని చేస్తానన్నారు. ఇందు కోసం పార్టీ ఇచ్చే ప్రతిఆదేశాన్ని పాటిస్తానన్నారు. బిజెపిలో చేరిన తరువాత తొలిసారి రాష్ట్రానికి వచ్చిన ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి గ్రామాల స్థాయిలో బలపడే దిశలో పార్టీ కార్యచరణ చేపట్టిందన్నారు.తాను రాష్ట్ర విభజన తరువాత కాంగ్రెస్‌కు దూరంగా ఉన్నానన్నారు. అయితే కాంగ్రెస్‌వలన పెద్దగా ప్రయోజనం లేదని గుర్తించానన్నారు. ప్రజల మధ్యన నేను ఉండాలా?, లేదా? అని ఆలోచించానన్నారు.కాంగ్రెస్ వల్ల ప్రజలకు చేరువ కాలేనని అర్థంఅయిందన్నారు. రాష్ట్రంలో ≫2

# ముందు నీ రాష్ట్రం సరిదిద్దుకో

### హరీష్‌రావుకు వైఎస్సార్సీ నేతల హెచ్చరిక

### ఎపి గురించి మాట్లాడడానికి హరీష్ ఎవరు?: మంత్రి బొత్స

### ధనిక రాష్ట్రాన్ని నాశనం చేశారు : మంత్రి కారుమూరు

### కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటోంది: ఎమ్మెల్సీ అప్పిరెడ్డి


మంత్రి బొత్స సత్యనారాయణ


మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**అమరావతి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్ :** ఎపిలో జగన్మోహన్‌రెడ్డి పాలనపై విమర్శలు చేసిన తెలంగాణ మంత్రి హరీష్‌రావుపై వైఎస్సార్సీపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అధోగతి చేసింది చాలక ఇప్పుడు ఆంధ్రపై కన్నేస్తున్నారని వారు విమర్శించారు. ఒకసారి ఆంధ్రకు వస్తే ఇక్కడి పరిపాలన ఎంత జనరంజకంగా ఉందో చూపిస్తామని వారు సూచించారు. ఆంధ్ర వలస కార్మికులు తెలంగాణలో ఓటు హక్కు పొందాలని, ఆంధ్రలో ఉన్న దుర్భర పరిస్థితులు తెలంగాణలో లేవని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. ఆంధ్ర తెలంగాణకు భూమికి ఆకాశానికిఉన్న వ్యత్యాసం ఉందని హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు ఆంధ్రలో అధికారపార్టీలో కాకరేపాయి. మంత్రులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిలు హరీష్‌రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించారు. దేశంలోనే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కల్వకుంట కుటుంబం దోచుకుంటోందని, చివరకు అప్పులరాష్ట్రంగా మార్చినఘనత మూటకట్టుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో చిన్నపాటి వర్షం కురిస్తే ఇళ్లలోకి నీరు చేరి, ప్రజల జీవితాలు అస్తవ్యస్థం అవుతాయని వారు అన్నారు. అక్కడి పాఠశాలలు, ఆంధ్రలో ఉన్న పాఠశాలల పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని వారు చెప్పారు. ముందు తెలంగాణ రాష్ట్రం పరిస్థితులు చక్కదిద్దుకోవాలని వారు సూచించారు. ఎపీ కోసం మాట్లాడటానికి హరీష్‌రావు ఎవరని బొత్స ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఎలా పాలిస్తున్నామో ఇక్కడి ప్రజలకు తెలుసని, అయినా ఇన్నాళ్లు లేనిది ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారని ఆయన నిరసన వ్యక్తం చేశారు. తాము రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా పాలించడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నామని బొత్స అన్నారు. హరీష్‌రావు దౌర్భాగ్యపు మాటలు మాట్లాడుతున్నారని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే ఏం చేశారో మీకు తెలియదా అని ప్రశ్నించారు. తెలంగాణలో సంక్షేమ పథకాలకు, ఇక్కడి పథకాలకు ఎంత వ్యత్యాసం ఉందో ఒక్కసారి పరిశీలన జరుపుకోవాలని ఆయన హితవు పలికారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నామని, ఒకసారి తమ రాష్ట్రానికి వస్తే వాస్తవాలు తెలుస్తాయని ఆయన చెప్పారు. ముందు తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పథంలో తీసుకురావాలన్న అంశంపై దృష్టిసారించాలని హరీష్‌రావుకు ≫2



## ఒక్కరోజులో దాదాపు 8వేల కరోనా కేసులు

### మరో 16 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** దేశంలో కరోనా కేసులు భారీ ఎత్తున నమోదయ్యాయి. ఏడునెలలనాటి గరిష్టసంఖ్యలో బుధవారం కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. గడచిన 24 గంటల్లో 7830 మందికి కరోనాసోకినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. 223 రోజుల్లో అత్యధిక సంఖ్యలో తొలిసారి మళ్లీ నమోదయ్యాయి. దీనితో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 40,215కి చేరింది. అలాగే 16 మంది చనిపోవడంతో మొత్తం మృతుల సంఖ్య 5,31,016కి పెరిగింది. ఢిల్లీ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఇద్దరేసిచొప్పున మృతిచెందితే గుజరాత్; ≫2


బుధవారం విజయవాడ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

# అసత్యాలతో ప్రజలను మోసగించిన జగన్

### బెదరిస్తే భయపడం..

### రౌడీయిజం తోకలు కత్తిరిస్తాం

### విజయవాడ పర్యటనలో చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ రాష్ట్ర ప్రజలను అసత్యాలతో మోసం చేసారని విపక్షనేత చంద్రబాబు ఆరోపించారు. రాజకీయాలకు అవసరంలేని వ్యక్తులు ప్రజా జీవితంలోకి వచ్చి పిచ్చివేషాలు వేస్తే చూస్తూ ఊరుకోను అన్నారు.ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యక్తులు ప్రజా జీవితాలతో ఆడుకోవాలని తమాషాలు చేస్తే తోకలు కత్తిరిస్తానన్నారు.చంద్రబాబు విజయవాడ బుధవారం ఎన్టీఆర్, కృష్ణా జిల్లా పర్యటన నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఆయన విజయవాడ తూర్పు నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంలో ఆయన ఇదేం కర్మరా బాబు కార్యక్రమంలో మాట్లాడుతూ సిఎం జగన్‌ను తీవ్రపదజాలంలో విమర్శించారు.ఆయన తెలుగు ప్రజల ముద్దుబిడ్డకాదని క్యాన్సర్‌గడ్డని ఆరోపించారు. రాష్ట్రంలో చివరి సంవత్సరంలో జగన్ పాలన ఉందన్నారు.ఇక తిరిగి అధికారంలోకి రాడన్నారు.ఆయన ఆటలు ఇంకొన్ని నెలలే అని వ్యాఖ్యానించారు.
వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సైకో పోవడం ఖాయమన్నారు. రాష్ట్రం నుంచి సైకో పోకపోతే,మనమే రాష్ట్రాన్ని వదిలి పోయే పరిస్థితి నెలకొందన్నారు. ఇల్లు మీది, స్టిక్కర్ సైకోది, మధ్యలో సైకో పెత్తనం ఏంటన్నారు. ఇంటి యాజమానిఅనుమతి లేకుండా ఇంటికి స్టిక్కర్లు అతికించడం అనైతికం,చట్ట వ్యతిరేకమన్నారు. వాలంటీర్లుకు ఇచ్చేది ప్రజాధనం కాదా? అన్నారు.జగన్ తాత ముత్తాతల సొమ్ము తెచ్చి ఇస్తున్నాడా?అని నిలదీసారు. నంగి,నంగిగా జగన్ మాట్లాడి మిమ్మల్ని వలలో వేసుకోవాలన కుంటాడు. జగనే మా నమ్మకం ≫2

## చేనేత కార్మికుడు ఆత్మహత్య

**మదనపల్లెక్రైం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన బుధవారం చోటు చేసుకొంది. పోలీసులు కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కలకడ మండలం నడించెర్ల పంచాయితీ ఒడ్డిపల్లెకు చెందిన వెంకటరమణ, రెడ్డమ్మల కుమారుడు వెంకటేశ్వర్లు(31) పదేళ్ల క్రితం మదనపల్లెకు వచ్చి నీరుగట్టువారిపల్లెలో చేనేత కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మగ్గం పనులకు వస్తున్నా అతను రెండు రోజులుగా పనికి వెళ్లలేదు. అతను ≫2

# జగన్ పాలనలో రెడ్లకు అవమానాలే


ముఖాముఖి కార్యక్రమంలో లోకేష్

### రెడ్డి సామాజిక వర్గ ప్రతినిధుల ముఖాముఖిలో లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త బ్యూరో :** వైఎస్ జగన్ పాలనలో రెడ్లకు దక్కింది అవమానాలే. కాంట్రాక్టులుచేసి రెడ్లు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వచ్చారు. జగన్‌పాలనలో కనీసం రెడ్డి సామాజిక వర్గానికి అపాయింట్ మెంట్ కూడా దక్కడం లేదు. ఎన్నికల్లో వైఎస్ జగన్ సిఎం అయ్యేందుకు రెడ్లు ఎంతో కష్టపడినా వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు. అన్ని సామాజిక వర్గాలను సమానంగా చూసించి టిడిపి ప్రభుత్వమే. టిడిపి ప్రభుత్వం అధికారంలోకివస్తే రెడ్డి సామాజిక వర్గం కోసం ఏర్పాటు చేసిన రెడ్డి కార్పోరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించి అన్ని సంక్షేమ కార్యక్రమాలు వారికి అమలు చేస్తామని, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత లోకేష్ వెల్లడించారు. తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలంలో యువగళం పాదయాత్రలో భాగంగా తూట్రాలపల్లి గ్రామంలో రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులతో యువనేత నారాలోకేష్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులు వైఎస్సార్సీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకున్నారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లా ≫2

13-04Pg2exHMNWJQE:Layout 1 4/13/23 12:27 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో డిఫెన్స్ ఫైనాన్స్‌పై జరిగిన సదస్సులో రక్షణమంత్రి రాజ్‌నాథ్ తదితరులు

# మోసగించిన జగన్

≫ అంట, జగనే నమ్మకంకాదు,జగనే మన రాష్ట్రానికి పట్టిన దరిద్రం అన్నారు. జగన్ పోతేనే పిల్లల భవిష్యత్తు అన్నారు. జగన్ అధికారంలో ఉంటే రాష్ట్రానికి అంధకారమే అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు.కరెంటు చార్జీలు పంచారు.ఇచ్చేది పది రూపాయిలు, గుంజేది వంద రూపాయలన్నారు.బయటి రాష్ట్రాలు ఎపి పరిస్థితి చూసి జాలి పడుతున్నారన్నారు.తమని తమ పార్టీ నేతలు,కార్యకర్తలను బెదిరిస్తే భయపడమన్నారు. చాలా దీటుగా గట్టిగా బుద్ధి చెబుతామన్నారు. రౌడీయిజాన్ని తుంగలో తొక్కేస్తానన్నారు. రౌతు కొద్ది గుర్రం మాదిరిగా రాష్ట్రంలో పోలీసుల వైఖరి ఉందన్నారు.ప్రశ్నిస్తే చాలు పోలీసులు కేసులు పెడుతున్నారు.దాడులు చేస్తున్నారన్నారు. మహిళల నేది చూడకుండా అమానుషంగా వ్యవహరిస్తున్నారన్నారు.పోలీసులు తమ ప్రవర్తనకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విజయవాడ నగరంలో తమ పార్టీ పట్టుగట్టిగా ఉందన్నారు. ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహనరావు ఎవరు పిలిచినా పలుకుతారన్నారు.తన పర్యటనల్లో భారీ పాల్గొంటున్న కార్యకర్తలను చూస్తుంటే మనం గెలిచి తీరతామనే నమ్మకం కలిగిందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు ఈ రోజు మన పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు విజయవాడ- బందరురోడ్డు మీద మచిలీపట్టణం వరకు పర్యటన నిర్వహిస్తున్నారు. ఆయనకు పెనమలూరు మాజీ ఎంఎల్‌ఏ బోడే ప్రసాద్ నేతృత్వంలో మహిళలు,పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు.పలు చోట్ల ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను ఉత్తేజ పరిచారు.

## తీపి కబురు

≫ ఆయన స్పందించి ఆ దిశలో చర్యలు తీసుకుంటామని ఇటీవల ప్రకటించారు. మాట ఇచ్చినట్లుగా సిఎం జగన్ ఆ దిశలో చర్యలకు ఉన్నత అధికారయంత్రాంగాన్ని ఆదేశించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు అయిదు ప్రత్యేక సాధారణ సెలవులను వర్తింప చేస్తూ ప్రభుత్వం జీవో నెంబరు 39ని జారీ చేసింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేసారు.

## బుజ్జగించిన సిఎం జగన్

≫సిఎంకు విషయం తెలియడంతో ఫోన్ ద్వారా బాలినేనిని బుజ్జ గించినట్లు తెలిసింది. దీంతో సిఎం ప్రసంగిస్తున్న సమయంలో ఒంగోలు బయలుదేరిన బాలినేని తిరిగి సభావేదికపైకి వచ్చారు. సిఎం ప్రసంగం అనంతరం ఇబిసి నేస్తం పథకం ప్రారంభించేందుకు డిపిటి ద్వారా నేరుగా ఖాతలలోకి నొక్కే సమయంలో బాలినేనిని దగ్గరకు లాక్కొని బాలినేని చేతిని తీసుకుని సిఎం బటన్ నొక్కించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# ఇబిసి నేస్తం వరం

≫ ఇవ్వడంజరిగిందన్నారు. తాము అధికారంలోకి రాక ముందు గత ప్రభుత్వం రూ.25,574 కోట్ల అప్పు చెల్లించలేదని, ఈ కారణంగా గ్రూపుల గ్రేడ్ గణణీయంగా పడిపోయిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు విడతల్లో సున్నా వడ్డీ పథకం కింద రూ.19,178కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో 30లక్షల మందికి ఇళ్లు కట్టించే పక్రియ పూర్తి చేస్తున్నామని, పూర్తయిన ఇళ్ల ముందు సెల్ఫీ దిగడం కాదు, సెల్ఫీ అయిన పేదోడి ఇంటి ముందుకు వచ్చి సెల్ఫీ దిగే అర్హత బాబుకు ఉందా అని ప్రశ్నించారు. ప్రభుత్వపాఠశాలల్లో సీబీఎస్‌సీ సిలబస్‌ను అమలు చేస్తూ ఇంగ్లీష్ బోధనను నిర్వహిస్తున్నామని అన్నారు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో విద్యాదీవెన, విద్యా వసతి, గోరుముద్ద పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించేందుకు దిశ చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. 1.17కోట్ల మంది మహిళలు దిశ యాప్‌ను సద్వినియోగం చేసుకునే విధంగా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నామినేటెడ్ పదవుల్లో, ఉద్యోగాల్లో మహిళలకు రూ.50శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. రాష్ట్రంలోని 1.50కోట్ల కుటుంబాల ప్రజల జీవనోపాధి గురించి ఆలోచన చేసి 2.07వేల కోట్లు సంక్షేమ పథకాల గుర్తు చేయడం జరిగిందన్నారు. ఏనాడైనా టిడిపి ఆలోచన చేసిందా అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో దోచుకో పంచుకో తిసుకో నినాదం సాగిందన్నారు. చంద్రబాబు అబద్దపు ప్రచారాలు నమ్మవద్దని, ప్రజలను వంచిండమే బాబు నైజం అన్నారు. రాష్ట్రంలోని 53లక్షల రైతు కుటుంబాలకు వైఎస్సార్ భరోసా ఎంతో ఊతమిస్తుందని అన్నారు. ప్రతి రైతన్న కుటుంబాలకు నేరుగా ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

**అక్టోబరు నాటికివెలుగొండ నీరు ఇస్తాః**

ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి అక్టోబరు నాటికి నీరిస్తామని ప్రజల హర్షధ్వానాల మధ్య స్పష్టం చేశారు. తండ్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన వెలుగొండ ప్రాజెక్టును ఆయన తనయుడిగాపూర్తి చేసి పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో కేవలం రెండు కిలోమీటర్లు కూడా సొరంగ నిర్మాణ పనులు పూర్తి చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత పదకొండున్నర కిలోమీటర్ల మేరకు టన్నెల్ నిర్మాణ పనులను పూర్తి చేశామన్నారు. మొదటి సొరంగం నిర్మాణ పనులు పూర్తయ్యాయని, రెండో టన్నెల్ పనులు కూడా సెప్టెంబరు నాటికి పూర్తి చేసి ప్రాజెక్టు ద్వారా నీరందించే పక్రియ చేపడతామని అన్నారు. తొలుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.50కోట్లతో చేపట్టనున్న పెద్దచెరువు రిజార్వాయర్ శంకుస్థాపన, మార్కాపురం పట్టణంలో రెండో పైపు లైన్‌నిర్మాణానికి రూ.5.29కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్, జిల్లా ఇంఛార్జీ మంత్రి మేరుగ నాగార్జున, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# 8వేల కరోనా కేసులు

≫ హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మృతిచెందారు. కేరళలో ఐదుగురుచొప్పున మృతిచెందారు. దేశంలోప్రస్తుతం కరోనా బాధితులు 4.47 కోట్లకుపైగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఒక్కరోజులోనే కేసులు 7946కి పెరిగాయి. గత ఏడాది సెప్టెంబరు ఒకటవ తేదీ ఇదే సంఖ్యలోకేసులు నమోదయ్యాయి. మొత్తం క్రియాశీల కేసులు మొత్తం బాధితుల్లో 0.09శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.72 శాతంగా ఉందని ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. ఇప్పటివరకూ 4,42,04,771 మంది కోలుకున్నట్లు వెల్లడికాగా మరణాల రేటు మొత్తం కేసుల్లో 1.19 శాతంగా ఉంది. మంత్రిత్వశాఖ అంచనాలప్రకారం ఇప్పటివరకూ 22.0.66 కోట్ల కరోనా టీకాలువేసినట్లు వెల్లడి అయింది. గత 24గంటల్లో 4692 మందికోలుకున్నట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 3.65 శాతం కాగా వారం ప్రాతిపదికనచూస్తే 3.83శాతంగా ఉంది. ఇప్పటివరకూ 92.32 కోట్లమందికి పరీక్షలు నిర్వహించారు. ఒక్కరోజులోనే 2,14,242 మందికి పరీక్షలునిర్వహిస్తే 7830 మందికి వైరస్ పాజిటివ్ వచ్చింది. ఢిల్లీలో కూడా 980 కొత్తకేసులు గడచిన 24 గంటల్లో నమోదయ్యాయి. ఢిల్లీ పాజిటివిటీరేటు 25.98శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా కొవిడ్ అప్రమత్తతను తెలియజేస్తూ 35 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. దేశంలో మొత్తం 724 జిల్లాల్లో ఈ మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.



సింగరేణి అధికారుల బృందం బుధవారం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించిన దృశ్యం

# సంపన్న సిఎంలలో జగన్ టాప్!

≫ ఫర్‌ఖడెమొక్రటిక్ రిఫామ్స్ విడుదలచేసిన నివేదికలో దేశవ్యాప్తంగా 30 మంది సిఎంల ఆస్తుల వివరాలను అధ్యయనం చేసి నివేదిక విడుదలచేసింది. ఇపుడున్న 30 మంది ముఖ్యమంత్రుల్లో 29 మంది కోటీశ్వరులేనని వీరిలో వైఎస్‌జగన్ టాప్‌లో ఉంటే పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చివరి స్థానంలో ఉన్నారు. ఆమె ఆస్తులు కేవలం రూ.15 లక్షలే అని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక(ఎడిఆర్), ఎన్‌ఇ డబ్ల్యులు వెల్లడించాయి. దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల్లో 97శాతం అంటే 29 మంది కోటీశ్వరులున్నారు. ఒక్కొక్క ముఖ్యమంత్రి సగటు ఆస్థి రూ.33.96 కోట్లుగా ఉంది. రూ.510 కోట్లతో జగన్ మొదటిస్థానంలోను, రూ.163 కోట్లతో అరుణాచల్‌ప్రదేశ్‌ముఖ్యమంత్రిపెమా ఖండూ రెండోస్థానంలోను, రూ.63 కోట్లతో ఒడిశాముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ మూడోస్థానంలో ఉన్నారు. ఇక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆస్థులు రూ.23 కోట్లు అని ఎడిఆర్, ఎన్‌ఇడబ్ల్యులు వెల్లడించాయి. బెంగాల్ ముఖ్యమంత్రి, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ఆస్థులు కేవలం 15 లక్షలుమాత్రమేనని తేల్చింది.కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆస్థికోటిరూపాయలు, హర్యానాముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఆస్థికోటిరూపాయల పైనే ఉందని, ఎడిఆర్,ఎన్‌ఇడబ్ల్యు నివేదికలు వెల్లడించాయి.బీహార్‌సిఎం నితీష్‌కుమార్ ఆస్తులు రూ.3 కోట్లు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆస్తులు మూడు కోట్లకుపైగా ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. దేశంలోని అత్యంత పెద్దరాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆస్తులు కోటిరూపాయలకుపైగా మాత్రమే ఉన్నట్లు ఎడిఆర్‌ఎన్యీడబ్యులు వెల్లడించాయి. జమ్ముకాశ్మీర్‌కు ప్రస్తుతం ముఖ్యమంత్రి లేకపోవడంవల్ల కేవలం 29 రాష్ట్రాల్లోనే అధ్యయనంచేసారు. ఢిల్లీ,పుదుచ్చేరి రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఉన్న సంగతి తెలిసిందే. 30 మందిలో 13 మంది తమపై క్రిమినల్‌కేసులు కూడా ఉన్నట్లు వెల్లడించారు. వాటిలో హత్య, హత్యాయత్నం, కిడ్నాపింగ్, దౌర్జన్యందాడితో భయభ్రాంతులనుచేయడం వంటికేసులున్నాయి. తీవ్రస్థాయి నేరాలు అంటే ఐదేళ్లకుపైబడి జైలుశిక్ష, బెయిల్‌కు పరిధిలోకి రాని కేసులున్నవారు కూడా ఉన్నారు.

## సరిదిద్దుకో

≫కారుమూరి హితవు పలికారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ హరీష్‌రావు వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. అల్లుడు, కూతురు అందరూ కలిసి తెలంగాణను దోచుకుంటున్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలుచేసి తాము మాత్రం కోట్లు వెనకేసుకున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో ప్రతి పక్షాలను ఎదుర్కొనే దమ్ములేక ఎపి గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. చిన్న చినుకులు పడితేచాలు హైదరాబాద్ నగరంలోని రోడ్లపై పడవల్లో తిరగాల్సి న పరిస్థితి ఉందని ఆయన అన్నారు. లాభాల్లో ఉన్న సింగరేణిని సర్వనాశనం చేశారని, మేము మౌనంగా ఉన్నామని తక్కువ అంచనా వేస్తున్నారని, అది సరికాదని ఎమ్మెల్సీ హెచ్చరించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:12/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 657498
2nd Prize Rs.7000/- 95902
3rd Prize Rs.3500/-
00167 21224 21430 32000 43417
43707 43854 61747 96866 97001
4th Prize Rs.200/-
0370 0384 0748 1834 2050 5521 6885
9002 9161 9918
5th Prize Rs.100/-
0466 0852 1183 2386 2534 5294 5316
8842 9133 9153
6th Prize Rs.50/-
0173 2371 3799 4823 5883 7538 9199
0188 2660 3812 4912 6032 7637 9252
0290 2680 3907 5006 6292 8000 9441
0483 2739 3968 5058 6412 8127 9624
0492 2757 4128 5088 6645 8207 9652
0998 2876 4199 5308 6911 8228 9715
1266 3046 4216 5347 7011 8313 9857
1502 3256 4221 5459 7021 8373 9965
1618 3260 4238 5473 7065 8411 9976
1816 3278 4270 5486 7175 8490 9991
1892 3293 4488 5502 7249 8633
2029 3305 4491 5548 7252 8646
2074 3327 4546 5552 7412 8701
2075 3592 4638 5688 7458 8768
2084 3750 4791 5880 7534 9160

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 438953
2nd Prize Rs.7000/- 77672
3rd Prize Rs.3500/-
11982 18014 27395 45408 46593
49758 61800 61934 66308 91057
4th Prize Rs.200/-
0331 2745 3282 3503 5896 6388 8836
9069 9384 9677
5th Prize Rs.100/-
1105 1805 1898 3531 6038 6370 6815
7748 9449 9488
6th Prize Rs.50/-
0057 2587 4399 5966 7312 8139 9265
0093 2720 4491 6032 7332 8161 9284
0265 2845 4563 6093 7341 8210 9324
0276 3019 4568 6283 7389 8426 9465
0354 3040 4731 6287 7477 8485 9530
0502 3043 4750 6343 7493 8605 9609
0836 3263 4761 6376 7643 8678 9617
0893 3604 4819 6469 7817 8683 9679
1153 3697 4919 6548 7845 8817 9731
1562 3869 5177 6763 7848 8966 9917
1660 3936 5283 6800 7856 8995
2036 4036 5369 6854 7889 9022
2350 4080 5581 6909 7909 9119
2442 4204 5642 6921 8018 9210
2556 4262 5860 7035 8060 9245

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:12/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 286561
2nd Prize Rs.7000/- 55398
3rd Prize Rs.3500/-
12548 21596 51597 55215 62268
65296 69019 73337 81579 89175
4th Prize Rs.200/-
0262 3229 3441 4305 4618 5872 6406
8006 8303 9251
5th Prize Rs.100/-
0785 1567 1689 3280 4081 4089 4651
6387 7613 9371
6th Prize Rs.50/-
0442 1830 2847 4373 6212 7590 9442
0477 1900 2921 4403 6308 7648 9468
0748 1922 2981 4593 6324 7656 9580
0755 1938 3070 4826 6395 7755 9590
0899 2093 3147 4873 6592 7797 9633
0993 2149 3329 5017 6611 7843 9678
1064 2168 3331 5179 6667 7919 9719
1182 2170 3472 5310 6704 7979 9833
1252 2186 3603 5637 6805 7984 9909
1473 2444 3719 5699 6817 8076 9964
1520 2495 3790 5721 6964 8078
1562 2661 3792 5860 7031 8118
1680 2693 3940 5903 7039 8280
1730 2792 4191 5947 7351 8568
1788 2828 4196 5971 7373 8721

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 168237
2nd Prize Rs.7000/- 88241
3rd Prize Rs.3500/-
06606 19053 27336 42440 48139
58604 61406 68496 68542 92722
4th Prize Rs.200/-
0930 2293 2445 4040 4562 4568 5600
8386 8464 9145
5th Prize Rs.100/-
0105 0355 1447 5827 6926 7458 7781
8757 8802 9176
6th Prize Rs.50/-
0050 1510 3153 4756 6503 7725 9171
0166 1644 3258 4809 6538 7826 9355
0291 1749 3470 4826 6750 8000 9357
0317 1786 3833 4875 7039 8038 9379
0666 1952 3869 4880 7079 8170 9434
0729 2087 4103 4918 7241 8234 9451
0731 2094 4145 4921 7244 8322 9706
0734 2100 4167 4958 7300 8375 9856
0884 2154 4190 5144 7341 8462 9902
1022 2180 4305 5481 7374 8474 9979
1198 2297 4469 5713 7382 8629
1246 2462 4525 5849 7540 8697
1299 2718 4561 6045 7582 8738
1358 2788 4662 6062 7661 8894
1485 3152 4748 6287 7707 9026

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:12/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 656749
2nd Prize Rs.7000/- 22318
3rd Prize Rs.3500/-
10370 12882 27600 39447 43441
44156 74667 75821 82462 85857
4th Prize Rs.200/-
0349 2205 3720 3962 4447 7313 7854
8010 8103 8932
5th Prize Rs.100/-
0264 0836 2789 3259 5502 5974 7299
7453 8204 9006
6th Prize Rs.50/-
0029 1319 3290 4465 5803 7546 9293
0041 1345 3322 4547 5871 7553 9304
0143 1459 3348 4605 5944 7769 9369
0229 1613 3382 4636 6041 7975 9705
0352 1747 3388 4714 6043 7990 9732
0358 2053 3506 4732 6265 8239 9818
0439 2092 3685 4931 6273 8433 9883
0497 2613 3755 4949 6447 8560 9925
0578 2641 3793 5099 6551 8562 9963
0635 2647 3830 5206 6552 8572 9990
0758 2723 3948 5422 6985 8940
0778 2744 4024 5630 7081 8976
0940 3093 4104 5632 7243 8997
0970 3154 4107 5656 7432 9167
1222 3160 4401 5700 7517 9281

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 823572
2nd Prize Rs.7000/- 24074
3rd Prize Rs.3500/-
01300 02247 17154 27932 37451
43362 53616 59113 62525 67794
4th Prize Rs.200/-
0651 1017 2911 3339 3617 4007 4217
6404 9366 9954
5th Prize Rs.100/-
3512 4222 5300 5462 5721 6686 7367
7376 9854 9995
6th Prize Rs.50/-
0114 1166 2343 3817 5018 6677 7905
0227 1194 2512 3934 5115 6926 8165
0291 1240 2539 3938 5151 6945 8635
0421 1348 2794 4033 5248 6969 8670
0445 1436 2885 4118 5378 7010 8773
0464 1485 2891 4153 5385 7226 8985
0479 1508 2944 4289 5507 7230 9165
0513 1563 3090 4315 5710 7246 9167
0597 1651 3156 4513 5718 7424 9241
0676 1714 3235 4514 5895 7502 9901
0850 1878 3396 4643 5924 7567
0874 1888 3435 4671 6332 7574
0922 2174 3503 4694 6409 7758
1095 2286 3540 4791 6558 7780
1147 2321 3758 5015 6588 7826

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:12/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 463263
2nd Prize Rs.7000/- 05615
3rd Prize Rs.3500/-
12216 17831 22423 47029 53620
55289 55642 58775 82654 86319
4th Prize Rs.200/-
0459 0827 1412 4255 5857 6389 6975
8153 8443 8799
5th Prize Rs.100/-
1491 1566 3721 4302 7474 7891 8111
8750 9403 9770
6th Prize Rs.50/-
0009 1329 3305 5663 7016 8304 9415
0110 1366 3893 5811 7273 8391 9509
0185 1638 3931 5817 7409 8411 9522
0318 1943 3972 5909 7451 8485 9550
0538 1995 4086 5925 7496 8519 9590
0547 2009 4114 6002 7503 8537 9608
0559 2097 4173 6022 7518 8771 9638
0668 2180 4427 6032 7755 8846 9657
0981 2562 4434 6263 7942 8874 9777
1002 2689 4799 6316 7944 8902 9849
1100 2878 4850 6459 7957 8952
1210 2886 4932 6564 8029 9000
1259 2977 5062 6646 8265 9119
1288 3055 5181 6692 8271 9342
1319 3086 5404 6976 8291 9387

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 249484
2nd Prize Rs.7000/- 68974
3rd Prize Rs.3500/-
02409 11170 28568 31308 34307
40182 48439 51709 51841 92213
4th Prize Rs.200/-
3682 4874 5604 5896 6274 6912 7304
8608 9105 9574
5th Prize Rs.100/-
0480 1953 4043 4429 5043 5235 9289
9317 9716 9809
6th Prize Rs.50/-
0071 1685 2969 4203 6076 7186 9243
0322 1760 2975 4296 6077 7220 9259
0328 1773 3192 4478 6129 7486 9404
0339 1853 3203 4497 6135 7497 9568
0489 1949 3271 4730 6192 7605 9691
0580 1985 3355 4750 6212 7760 9706
0810 1991 3560 4939 6287 7860 9764
0838 2229 3602 4963 6393 7869 9906
0880 2328 3639 5182 6460 7941 9965
0979 2340 3826 5228 6515 7997 9978
1123 2417 3863 5466 6941 8278
1164 2497 3943 5676 6990 8409
1323 2725 3985 5688 7008 8833
1366 2875 4036 5808 7087 8871
1543 2897 4093 5880 7153 9102

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:12/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 449926
2nd Prize Rs.7000/- 29335
3rd Prize Rs.3500/-
03074 09568 16964 19109 41645
46087 47683 67213 70314 74024
4th Prize Rs.200/-
1870 2001 3356 3843 5620 6462 6679
6945 7345 9573
5th Prize Rs.100/-
0303 0339 1290 2890 5070 5891 7315
9066 9438 9887
6th Prize Rs.50/-
0114 1643 3410 5039 6926 8254 9153
0215 1689 3468 5265 6936 8285 9234
0248 1830 3606 5314 7053 8406 9236
0285 1895 3778 5441 7180 8416 9339
0645 1938 3996 5463 7228 8509 9402
0702 2074 4122 5621 7240 8510 9437
0842 2356 4183 6209 7289 8525 9469
0894 2498 4222 6356 7334 8617 9475
1033 2603 4469 6450 7519 8647 9768
1041 2730 4495 6507 7667 8709 9849
1127 3002 4513 6807 7891 8738
1256 3261 4524 6847 7894 8765
1273 3279 4546 6891 7994 8944
1478 3345 4695 6894 8101 9117
1583 3399 4976 6924 8151 9127

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 558256
2nd Prize Rs.7000/- 38127
3rd Prize Rs.3500/-
07630 21826 23010 23286 40561
51771 57974 63287 81689 99727
4th Prize Rs.200/-
0179 0546 1102 1449 2007 2928 6021
6451 7496 8325
5th Prize Rs.100/-
0201 1228 1286 3202 5206 6256 6543
6694 7268 9174
6th Prize Rs.50/-
0141 1124 2968 3980 5127 7091 8418
0168 1141 2969 4217 5321 7115 8538
0177 1345 2999 4324 5518 7118 8843
0266 1406 3174 4438 5561 7261 9036
0446 1614 3197 4442 5571 7335 9154
0447 1893 3280 4533 5574 7380 9211
0451 1910 3342 4616 5946 7472 9403
0535 2076 3430 4618 5950 7539 9553
0641 2141 3588 4644 6173 7944 9920
0748 2696 3631 4718 6518 7990 9944
0929 2753 3813 4763 6642 8200
1045 2761 3843 4839 6700 8255
1056 2839 3881 4902 6946 8351
1096 2858 3919 4980 7018 8374
1113 2917 3944 5039 7077 8408

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:12/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 417942
2nd Prize Rs.7000/- 41535
3rd Prize Rs.3500/-
17420 28502 39644 41959 52711
63528 74134 74348 85602 96219
4th Prize Rs.200/-
0279 0848 2478 3298 3793 3875 7277
8105 9039 9049
5th Prize Rs.100/-
0659 1022 1693 2806 6078 6557 7872
8730 8836 9946
6th Prize Rs.50/-
0123 1691 2862 4344 5135 7001 8596
0266 1803 2898 4404 5258 7157 8605
0280 1954 2953 4530 5501 7275 9028
0379 2033 3063 4626 5523 7299 9054
0424 2077 3120 4694 5903 7451 9243
0705 2105 3287 4723 5995 7561 9314
0740 2163 3312 4761 6102 7578 9645
0937 2211 3333 4779 6338 7624 9708
0939 2520 3457 4790 6517 7767 9793
0983 2579 3560 4799 6518 7931 9847
1165 2633 3829 4856 6596 8156
1261 2766 4015 4972 6668 8201
1396 2795 4028 5006 6785 8238
1471 2804 4187 5054 6829 8290
1510 2857 4313 5069 6896 8574

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 795308
2nd Prize Rs.7000/- 16136
3rd Prize Rs.3500/-
16481 27387 38591 49797 51299
51704 62292 73297 84606 95597
4th Prize Rs.200/-
0109 0588 2539 2923 6695 7965 8044
8304 9269 9928
5th Prize Rs.100/-
0676 0908 1466 3838 4820 5701 7188
9354 9486 9824
6th Prize Rs.50/-
0086 1583 2735 4259 5934 8071 9308
0200 1676 3136 4582 6091 8092 9443
0314 1679 3268 4632 6137 8108 9530
0469 1734 3304 4690 6152 8323 9604
0628 1748 3324 4775 6158 8465 9620
0682 1782 3638 4780 6600 8496 9634
0764 1895 3659 4814 6627 8602 9709
0820 2156 3662 4829 6744 8654 9952
0830 2242 3698 4945 7028 8719 9966
1062 2271 3759 5402 7066 8851 9980
1192 2372 3924 5503 7096 8881
1227 2394 3972 5771 7502 8970
1258 2511 4114 5848 7725 9096
1444 2568 4163 5898 7843 9124
1472 2636 4233 5912 7980 9228

# శాసన పరిషత్ సభ్యులుగా 9మంది ప్రమాణం

**సచివాలయం, ఏప్రిల్12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్‌కు నూతనంగా ఎంపికైన 9 మంది సభ్యులు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. వెలగపూడిలోని ఎపి శాసనసభ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శాసన పరిషత్ అధ్యక్షులు కొయ్యే మోషేన్‌రాజు తొమ్మిది మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. శాసన సభ్యుల కోటాలో ఎన్నికైన మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం, పోతుల సునీత, పివివి సత్యనారాయణ, బొమ్మి ఇజ్రాయిల్, జయమంగళ వెంకటరమణ, కడప-అనంతపురం-కర్నూలు ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికైన ఎంవీ రామచంద్రారెడ్డి, ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికైన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అనంతపూర్ స్థానిక సంస్థల నియోజకవర్గానికి ఎన్నికైన మంగమ్మ ప్రమాణ స్వీకారం చేశారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న మర్రి రాజశేఖర్

మంత్రులు అంబటి రాంబాబు, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, శాసన పరిషత్ సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య

≫ అద్దెకు ఉంటున్న గది నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు గుర్తించి అతను పని చేస్తున్న మగ్గాల యజమానికి సమాచారం ఇచ్చారు. యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ మురళీక్రిష్ణ ఆదేశాల మేరకు ఏఎస్‌ఐ రమణ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

### వారం - వర్జ్యం

13-4-2023 గురువారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి

అష్టమి రా.12-16; పూర్వాషాఢ ఉ.09-42

వర్జ్యం సా.05-10 ల 06-39

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

# రెడ్లకు అవమానాలే

≫ డుతూ.. మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి ఎన్టీ రామారావుపైనే పోటీ చేశారు. అయితే మేము జేసి ప్రభాకర్‌రెడ్డిని రాజకీయ ప్రత్యర్థిగానే చూశామని, ఏనాడూ వ్యక్తిగత కక్ష సాధింపులకు పాల్పడలేదన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నారా చంద్రబాబునాయుడులు కూడా ఏనాడూ వ్యక్తిగత దూషణలకు పోలేదు.జగన్ పాలనలో రెడ్డి సామాజిక వర్గం కూడా బాధతులుగా మారారు. 2019 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు రెడ్లు ఎంతో కష్టపడ్డారు. ఆస్తులు కూడా కోల్పోయారు. కానీ వారికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరగలేదని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్పోరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేశారు. రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, మేము అధికారంలోకి వస్తే దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని ఆయన వెల్లడించారు. రెడ్డి సామాజిక వర్గంప్రతినిదులంతా టిడిపి హయాంలో ఏం జరిగింది.. వైకాపా హయాంలో ఏం జరిగిందో గమనిచాలన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర పరువును ఏనాడూ దిగజార్చలేదన్నారు. వైఎస్సార్సీ పాలనలో కనీసం గౌరవం దక్కలేదని, రెడ్డి సామాజిక వర్గం బాధపడుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులు టిడిపి అధికారంలోకి వస్తే ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఆదారంగా చేసుకుని రెడ్లకు కూడా 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వైఎస్సార్సీ పాలనలో రెడ్లు బాగా నష్టపోయారని, టిడిపి అధికారంలోకి వచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. అక్రమ కేసులు తొలగించాలని తదితర సమస్యలను విన్నవించుకున్నారు.

## బిజెపిలో చేరా

≫ప్రస్తుతం ఉన్న పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగించేవిగా ఉన్నాయన్నారు. దాడులు చేసిన సంస్కృతి తాను సిఎంగా ఉన్నప్పుడు లేవన్నారు. ఈ విషయంలో తాను ఏ రాజకీయ పార్టీని విమర్శించడంలేదన్నారు.అన్ని ప్రాంతీయ పార్టీలు ఒకేలా ఉన్నాయన్నారు. తాను బిజెపిలో ఎందుకు చేరానో ఇప్పటికే స్పష్టంగా తెలిపానన్నారు. భారతీయ జనతపార్టీలో తాను ఆ పార్టీ గ్రామాభివృద్ధికి చేపట్టిన, చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితుడినైన చేరానన్నారు.ఆరవై సంవత్సరాలు పైన తమ కుటుంబం కాంగ్రెస్‌లోనే కొనసాగించామన్నారు. వివిధ పరిణామాలు వల్ల రాష్ట్ర విభజన వ్యతిరేకించి కాంగ్రెస్‌నుంచి బయటకు వచ్చానని పునరుద్ఘాటించారు. విభజన తరువాత రెండు తెలుగు రాష్ట్రాలకు అనుగుణంగా నడవాలన్నారు. రాజకీయాలకు దూరంగా ఉన్న సమయంలో మళ్లీ కాంగ్రెస్‌లోనే చేరానని పునరుద్ఘాటించారు. నాయకులు నిర్ణయం తీసుకునే ముందు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి పని చేయాలని చూసానన్నారు. అక్కడ నిర్ణయాలు ఒక్కో రాష్ట్రంలో పార్టీ దెబ్బతీసే పరిస్థితి ఉందన్నారు.తనకు రాహుల్ గాంధీకి మధ్య కొన్ని అంశాలపై చర్చ జరిగిందని గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబం తననాన్న అమర్‌నాథ్‌రెడ్డి సమయం నుంచి కాంగ్రెస్‌లో ఉందన్నారు. కాంగ్రెస్‌కు ఇందిరాగాంధీ సమయంలో ఎదురైన పరిస్థితులను వివరించి,పార్టీని తిరిగి ఎలా అధికారంలోకి తెచ్చారో చెప్పానన్నారు. అయితే తన మాట వినలేదన్నారు. ఆ పార్టీ అగ్రతనేతలు తనకు పిసి అధ్యక్షుడు ఇస్తామన్నా, తాను వద్దని చెప్పానన్నారు. నీళ్లు బాటిల్ నుంచి పడకముందే జాగ్రత్తగా ఉండాలన్నారు. కిందపడిన తరువాత మళ్లీ ఆ నీళ్లను సీసాలో పోయలేమన్నారు.ఈ విషయం వాళ్లకు చెప్పామన్నారు.ఐనప్పటికి అందరం కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు శాతం పెంచామన్నారు. కాంగ్రెస్ బలోపేతం అవుతున్న సమయంలో టిడిపితో పొత్తుకు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేసారు.పార్టీని దారుణంగా దిగజార్చారన్నారు.కాంగ్రెస్ బలోపేతం అవుతున్న అధిష్టానమే టిడిపితో కలిసి పార్టీని బలహీన పర్చిందన్నారు. ఎవరిని అడకుండా, చర్చించకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్లే తాను బయటకి వచ్చానని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ పాలన తనకు నచ్చిందన్నారు.ప్రజలకు మంచి చేయాలని తాను బిజెపిలోకి వచ్చానన్నారు.రాజకీయంగా తాను క్రియాశీలకంగా పని చేస్తానన్నారు.

### వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** సంతోషంగా గడుపుతారు. ప్రశాంతత లభిస్తుంది.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. కుటుంబ సౌఖ్యం.

**కర్కాటకం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. మానసికంగా అలసటకు లోనవుతారు.

**కన్య:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ప్రముఖులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**ధనుస్సు:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి.

**మకరం:** రుణాలు తీరుస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. స్వల్ప ధన లాభం.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. క్రయ-విక్రయాలు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

13-04Pg3exHMNWJQE:Layout 1 4/13/23 12:24 AM Page 1



# కళాకారుల 'మొర' వినేదెవరు 'గోవిందా'!




## జీతాలు రాక అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల ఆవేదన

**పభాతవార్తప్రతినిధి-తిరుమల:** "కొండలలో నెల కొన్న కోనేటిరాయుడు వాడు...అంతర్యామి అలసితి సొలసితి....అలర చంచలమైన ఆత్మలందుండ నీ యలవాటు చేసే నీ ఉయ్యాల...హరినామము కడు ఆనందకరము"వంటి ఆధ్యాత్మిక సంకీర్తనలతో సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని మెప్పించిన తొలి తెలుగువాగ్గేయకారుడు "తాళ్ళపాక అన్నమాచార్య పేరుతో నెలకొల్పిన ప్రాజెక్టు" కళాకారులు చాలీచాలని జీతంతో కొట్టు మిట్టాడుతున్నారు. ఏళ్లతరబడి ఆ దేవదేవునిపై భక్తివిశ్వాసాలతో కళాకారులు సేవలందిస్తున్నా నెలనెలా చెల్లించాల్సిన అరకొర జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకపోతుండటంతో మా మొర వినే దెవరు "గోవిందా"అంటూ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత మూడునెలలుగా ప్రాజెక్టు కళాకారులకు జీతాలు లేవని వాపోతున్నారు. కనీస సదుపాయాలు కూడా నోచుకోలేక పోతున్నామని అంతర్మథనం చెందుతు న్నారు. తమ కన్నీటిగాథలపై అధికారులకు మొర పెట్టుకుంటే తమ ఉనికికే ప్రమాదకరంగా మారు తుందని చెబుతున్నారు. కడపజిల్లా తాళ్ళపాకకు చెందిన తొలి తెలుగువాగ్గేయకారుడు అన్నమాచా ర్యులు కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిపై 32వేల సంకీర్తనలు రచించారు. కాలిబాటన నడచుకుంటూ శేషాచలాన్ని అధిరోహించి స్వామిసన్నిధికి చేరాడు. అంతటి మహానుభావుడు తాళ్ళపాక అన్నమాచార్య పేరున 1978లో తిరుపతిలో అన్నమాచార్యప్రాజెక్టును తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేసింది. తత్త్వం.. మహత్యం.. మధురభక్తి శరణాగతి విషయాలు తెలియజేసేలా కళాకారులు ముందుకు వచ్చారు. అన్నమాచార్యరచించిన 32వేల సంకీర్త నలలో కొన్నిటిని కళాకారులు నేటికీ దేశవ్యాప్తంగా అనేకఆధ్యాత్మిక భక్తికార్యక్రమాల్లో వీనుల సొంపుగా ఆలపించి ప్రజల మన్ననలు అందుకుం టున్నారు. సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తి సంకీర్తనలు ఆలపించే కళాకారుల అవసరం టిటిడి ధార్మిక ప్రాజెక్టు,అన్నమాచార్య ప్రాజెక్టుకు ఉంది. గత మూడు దశాబ్ధాలుగా ఈ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సుమారు 350మంది కళాకారులు పనిచేస్తున్నారు. ఈ కళాకారులను ఏ+,ఏ,బి,సి గ్రేడ్‌లుగా విభజించి కార్యక్రమాలకు పంపుతారు. ఒక్కో కళాకారునికి నెలకు 15ప్రోగ్రామ్‌లు కేటాయిస్తే ఒక్కో ప్రోగ్రామ్‌కు రవాణాభత్యంతో కలిపి 1,430రూపాయలు లెక్కన 16వేల రూపాయల నుండి 25వేల రూపాయల వరకు జీతం చెల్లిస్తారు. ఏ కళాకారుడికైనా నెలకు 15 ప్రోగ్రామ్‌లు తక్కువ చేస్తే 10వేల రూపాయలు కూడా చేతికి అందదు. అలాంటిది చాలీచాలని జీతా లకు పనిచేస్తున్న కళాకారులకు గత మూడు నెల లుగా జీతాలు చెల్లించడంలేదనే ఆవేదన వ్యక్తం చేశారు.గత ఆరుసంవత్సరాల నుంచి కళాకారులకు జీతాలు పెంచిన దాఖలాలు కూడా లేవు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న ఆల యాల్లో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ, ఆలయాల్లో నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల్లోనూ, తెప్పోత్స వాలు, వసంతోత్సవాల్లో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనలు మాధుర్యంగా ఆలపించడం, హరికథ తదితర ప్రోగ్రామ్‌లుఇస్తుంటారు. చిత్తూరు జిల్లా వెలుపలకు వెళ్ళే కళాకారులకు చెల్లించే టిఎ, డిఎ అలవెన్స్‌లు చాలా తక్కువని చెబుతున్నారు. ఇప్పటికే పలు దఫాలుగా అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు సమస్యలపై పాలకమండలికి, టిటిడి అధికారులకు మొరవినిపించారు. అయినా తమ బాధ అర్థంచేసుకోవడం లేదని ఆవేదన వెలిబుస్తు న్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల దుస్థి తిని మానవతా దృక్పథంతో పరిశీలించి ప్రోగ్రా మ్స్‌కు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పిం చాలని కళాకారుల వైపు రాయలసీమ పోరాట సమితికన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కళాకారులు ప్రోగ్రామ్స్ చేయడానిక ి కూడా సౌకర్యాలు లేక వెళ్లడానికి ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు.



## జూన్ 15లోపు శ్రీనివాససేతు
# అందుబాటులోకి తేవాలి
### మేనెలాఖరుకు ప్రాజెక్టు పనులు పూర్తికావాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** దేవ దేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుంచి తిరుమలకు వచ్చే యాత్రికుల సౌకర్యార్థం తిరుపతినగరంలో నిర్మాణంలో ఉన్న "శ్రీనివాస సేతు" ఫ్లయిఓవర్ (సీతకోకచిలుక నమూనాలో) పనులు మేనెలాఖరుకు పూర్తిచేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశా లిచ్చారు. ఈ పనులు పూర్తయితే జూన్ 15వ తేదీలోపు వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ధేశం చేశారు.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి లక్షమంది కిపైగా రోజువారీగా వస్తున్న యాత్రికుల సౌకర్యార్థం దాదాపు684కోట్ల రూపాయలు బడ్జెట్‌తో సుమారు 6కిలోమీటర్లు పొడవున ఈ వారధి పనులు చేపడు తున్న విషయం విదితమే. ఈ పనులు ఇప్పటికే మొదటి దశ, రెండవదశ పూర్తయ్యి యాత్రికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. మూడోదశ పనులు సాగుతున్నాయి.

ఈపనుల పురోగతిపై బుధవారం తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఒలు సదా భార్గవి,వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, తిరుపతి నగరపాలక కమిషనర్ హరిత, ఎస్ఇ మోహన్, స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చంద్రమౌళి, ఆప్కాన్‌సంస్థ ప్రతి నిధులతో సమీక్షించారు.

శ్రీనివాససేతు ఫ్లైఓవర్ మూడవదశ పనులు ఇంకా సాగుతున్నాయి. నిత్యం వేలాదిమంది యాత్రికు లతో కిటకిటలాడే రైల్వేస్టేషన్, ఆర్టీసి బస్టాండ్ వద్ద నుంచి రేణిగుంట వెళ్లే మార్గంలో, తిరుచానూరు వైపు వెళ్లే మార్గంలో శ్రీనివాససేతు పనులు జరుగు తున్నాయి. ఈపనుల పురోగతిపై ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు.

ప్రాజెక్టు పనులు మొత్తం పూర్తిచేసి జూన్ 15నాటికి భక్తులకు అందుబాటులోకి తేవాలన్నారు. రోడ్ల మధ్యలో మీడియన్స్ అభివృద్ధికోసం అవసరమైన స్థలాన్ని వెంటనే కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వేఓవర్ బ్రిడ్జి వద్ద గ్రిడ్డర్స్ పనులను త్వరగా చేపట్టాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన 92శాతం పనుల పురోగతిని 15వతేదీ టిటిడి పాలకమండలి సమావేశంలో సమాచారం తెలిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.



రాజగోపురం వద్ద మంత్రికి స్వాగతం పలుకుతున్న అధికారులు

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంత్రి ఉషాశ్రీచరణ్

**శ్రీశైలంప్రాజేక్టు,ఏప్రిల్ 12 , ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను బుధవారం నాడు మహిళ అభివృద్ధి, చిన్నపిల్లల సంక్షేమశాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీచరణ్ కుటుంబ సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ దర్శనార్థం చేరు కున్న వారికి రాజగోపురం వద్ద సహాయ కార్య నిర్వహణాధికారులు, మొహన్, హరిదాసు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయా లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు. తదుపరి ఇఒ లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## భారతదేశ ప్రజాస్వామ్య దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్



సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వల్లవన్

### రాజ్యాంగ హక్కుల సాధనలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అవసరం
### ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వల్లవన్
### ఎఎన్‌యులో డా॥అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్12, ప్రభాతవార్త:** ఆధునిక భారత ప్రజాస్వామ్య దిక్సూచిగా భారతరత్న డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ నిలిచారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్. కరికాల్ వల్లవన్ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ డా॥అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ 132వ ముందస్తు జయంతి వేడుకలు అట్టహాసంగాజరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా కీలకోపన్యాసం చేసిన కరికాల్ వలివేన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వెలుగొందుతున్న అంబేద్కర్‌ను ఒక వర్గానికి కేటాయించకూడదన్నారు. అయన అందరివాడ న్నారు. ఆయన రాసిన రాజ్యాంగం నేడు ప్రపంచ వ్యాప్తంగా అందరి మన్ననలు పొందుతుందన్నారు. రాజ్యాంగ పీఠికలో పొందుపర్చిన విధంగా ప్రతీ ఒక్కరికి సామాజిక ప్రజాస్వామ్యం, రాజకీయ స్వాతంత్ర్యం, ఆర్థిక సమానత్వం, సమన్యాయం దక్కినపుడే అంబేద్కర్ ఆశించిన సమసమాజ స్థాపన సాధ్య మౌతుందన్నారు. పీఠికను నేటితరం యువత అధ్యయనం చేయాలని సూచిం చారు. దేశ భవిష్యత్ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువత చేతుల్లో ఉందని సామాజిక స్వేచ్ఛ, ప్రజాస్వామ్యంకై నడుంబిగించాలని తద్వార సామాజిక మార్పుకు నాంధి పలకాలని పేర్కొన్నారు. గౌరవఅతిథిగా పాల్గొన్న వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను అధ్యయనం చేస్తే దేశాన్ని, ప్రపంచాన్ని అధ్యయనం చేసినట్లేనని అన్నారు. ప్రత్యేకవక్తగా పాల్గొన్న మద్రాస్ యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగం ప్రొఫెసర్ ఎస్.ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లా డుతూ అంబేద్కర్ ఆశించిన ఆధునిక భారత సమాజస్థాపనకు విద్య ఒక్కటే ఆయుధమన్నారు.

ముఖ్యంగా అంబేద్కర్ ఆశించిన హిందూకోడ్ బిల్ నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. కులం, మతం, వర్గం, వర్ణంలేని సమాజాన్ని స్థాపించడంలో నేటితరం చొరవ చూపాలన్నారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి సునీత, ప్రిన్సిపాల్స్ స్వరూపరాణి, గంగాధరరావు, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, డీన్‌లు, సిడిసి డీన్ మధుబాబు, సిడిఇ డైరెక్టర్ బట్టు నాగరాజు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥కనపర్తి అబ్రహాం లింకన్‌లు ప్రసంగించారు. అంబేద్కర్ చైర్ నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డిబేట్ పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు.



## ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం

**తిరుమల,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు దాతలు విరాళాలందిస్తూనే ఉన్నారు. బుధవారం ఉదయం భువనేశ్వర్‌కు చెందిన శివం కాండెవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు 10లక్షల రూపాయలు విరాళం అందిం చారు. ఈ విరాళాలడిడిని ప్రతినిధి వై.రాఘవేంద్ర టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

## డిఎస్సీ98 అభ్యర్థులకు న్యాయం చేయాలి
### సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన ఇరువురు అభ్యర్థులు



**మంగళగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** డీఎస్సీ 98 అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఆ బ్యాచ్‌కు చెందిన ఇరువురు అభ్యర్థులు సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన ఘటన గుంటూరు జిల్లా మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకానిలో బుధవారం చోటుచేసుకుంది. పులివెందులకు చెందిన రమేష్,నెల్లూరు జిల్లాకు చెందిన శ్రీనివాస్ అనే ఇద్దరు డిఎస్సీ అభ్యర్థులు సెల్‌టవర్ ఎక్కి నిరసన చేపట్టారు.గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లు 5887మందికి ఉద్యోగాలు ఇస్తున్నట్లు ప్రకటించారు.కానీ ఈనెల 7వ తేదిన 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ టీచర్ల షెడ్యూల్,కౌన్సిలింగ్ తేదీల్లో 4072ఉద్యోగాలు మాత్రమే ప్రకటించారు.దీంతో దాదాపు 1800 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు రానిపరిస్థితి నెల కొంది. గత ఏడాది జూన్ నెల 17వ తేదిన సర్టిఫి కేట్లు పరిశీలన పూర్తి చేసుకున్న 6852మందిలో ప్రతి ఒక్క అభ్యర్థికి ఉద్యోగం ఇస్తానన్న సిఎం జగన్మోహనరెడ్డి చివరకు 4072పోస్టులు కేటా యించారు. కడపలో 540అభ్యర్థులకుగాను 172 మందికి,కర్నూల్‌లో 579మందికిగాను 209 మందికి, గుంటూరులో 700మందికిగాను 229 మందికి,కృష్ణాజిల్లాలో 480మందికిగాను 196 మందికి, ప్రకాశంలో 730 మందికిగాను 165 మందికి, నెల్లూరులో 440మందికిగాను 239 మందికి, ఈస్ట్ గోదావరిలో 486మందికిగాను 285 మందికి,వెస్ట్ గోదావరి 437మందికి గాను 254మంది అభ్యర్థులను ఎంపిక చేశారు.దీంతో 2853మంది ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు. మాటిచ్చి మడమ తిప్పని సీఎం జగన్ ఇలా కొందరి అభ్యర్థులను తొలగించడాన్ని 1998 డిఎస్సీ క్వాలి ఫైడ్ అభ్యర్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. అప్పటి నుండి సీఎం జగన్మోహనరెడ్డికి పలుమార్లు విన్నవిం చినా ఫలితం లేకుండా పోయింది.ఈ నేపథ్యంలో నిరసనచేపట్టి అయినా తమ సమస్యను పరిష్కరిం చుకోవాలనే ఉద్దేశ్యంతో పులివెం దులకు చెందిన రమేష్,నెల్లూరుకు చెందిన శ్రీనివాస్ అనే ఇరువురు అభ్యర్థులు బుధవారం చినకాకాని వద్ద ఉన్న సెల్ టవర్ పైకి ఎక్కి ముఖ్యమంత్రి జగనో ్మహనరెడ్డి ఫ్లెక్సీని చేతబట్టుకొని నిరసనకు దిగారు.రోస్టర్ పద్దతి ప్రకారం పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థు లను ఎంపిక చేయాలని,ఆర్డర్ ఆఫ్ మెరిట్‌వల్ల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.

## 2024 ఎన్నికల్లో రిజర్వుడ్ స్థానాల్లో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలి
### రాయలసీమ జెఎసి డిమాండ్



**తిరుపతి,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** దళితులకు కేటాయించిన రిజర్వుడ్ స్థానాల్లో మాదిగలకు ప్రాధాన్యతనివ్వాలని రాయలసీమ మాదిగ రాజకీయ జెఎసి అధ్యక్షుడు పిసి స్వామి డిమాండ్ చేశారు. తిరుపతిలోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం జరిగిన రాయలసీమ జెఎసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులలోని అన్ని కులాలకు రాజకీయాలలో సముచిత ప్రాధాన్యత కల్పించాలని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు. దళితుల సమగ్ర అభివృద్ధి జరిగినపుడే అంబేద్కర్ ఆశయం నెరవేరుతుందని చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాదిగలకు ఏమాత్రం ప్రాధాన్యతలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో అన్ని పార్టీలు జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ, 2లోక్‌సభ స్థానాలలో మాల సామాజిక వర్గానికి టిక్కెట్లు ఇచ్చారని తెలిపారు. దీంతో తమ వర్గానికి మొండి చేయి చూపారని అన్నారు. 2024 ఎన్నికల్లో తమ వర్గానికి కనీసం ఒక ఎమ్మెల్యే, ఒక లోక్‌సభ స్థానం కేటాయించాలని పిసి స్వామి కోరారు. రాయలసీమ జిల్లాల్లో 10 ఎమ్మెల్యే, రెండు లోక్‌సభ స్థానాలు ఉన్నాయని చెప్పారు. ఇందులో తమ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఇద్దరు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఈ సారి రాయలసీమలోని రిజర్వుడు స్థానాలలో సగం తమ వర్గానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించిన పార్టీలకే తాము ఓట్లు వేస్తామని స్పష్టంగా చెప్పారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు వైసి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి టి.దాసు, నల్లారి బాబు, బి.కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.నాగలక్ష్మి



**విజయనగరం, ఏప్రిల్12 (ప్రభాత వార్త) :** జిల్లా కలెక్టర్‌గా ఎస్.నాగలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. కలెక్టర్‌గా తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగలక్ష్మికి జిల్లా అధికారులు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, ఎన్‌జీఓలు, వివిధ శాఖల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**సమన్వయంతో ముందుకు వెళ్తాం :**

ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని సమన్వయంతో పని చేసి, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామ న్నారు. తమను నేరుగా కలిసి సమస్యలు ఏవైనా చెప్పుకోవచ్చని సూచించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రతీ ఒక్కరూ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

# అర్ధనారీశ్వరాలయ పరిసరాలు ఆధ్యాత్మిక వనంలా మారాలి: ఎమ్మెల్యే బియ్యపు



అర్ధనారీశ్వరాలయం ఆవరణలో నక్షత్రవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పురాతన కాలంలో వెలసిన ప్రతి ఆలయాన్ని ఓ ఆధ్మాత్మిక దివ్యక్షేత్రంగా మార్చాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అధికారులను సూచించారు. బుధవారం ఆయన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో కలసి పట్టణానికి సమీపంలోని స్వర్ణముఖి నదీ తీరాన వెలసిన అర్థనారీశ్వరాలయాన్ని సందర్శించారు.

**పురాతన ఆలయం అభివృద్ధికి చర్యలు:**

శ్రీకాళహస్తి దేవస్థానంకు ఉత్తరాన వెలసిన దివ్యక్షేత్రం పూడి విశాలా పురం.ఇక్కడ స్వర్ణముఖి నదీ తీరాన అర్థనారీశ్వరరాలయం వెలసింది. ఇక్కడి ఆలయంలో స్వయంభువుగా వెలసిన దివ్యాలయంలో స్వామి అమ్మవార్ల విగ్రహం రెండు రంగుల్లో వెలసింది. ఈ ఆలయానికి పూర్వం నుంచి నిర్వహణకు మడిమాన్యాలును ఈ ప్రాంతాలను పరిపాలించినరాజులు ఏర్పాటు చేసారు. నదీ తీరాన వెలసిన ఈ దివ్యక్షేత్రంలోని స్వామి అమ్మవార్లను పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు దర్శించుకొని పూజలుజరిపించుకునే వారు. అయితే గత నాలుగేళ్లుగా స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి ప్రతి రోజూ స్వామి అమ్మవార్లను దర్శించుకునేవారు. దర్శనంతో పాటు ఆలయాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు న్నారు. మొదటిదశగా నాయుడుపేట: తిరుపతి ప్రధానరహదారి నుంచి చక్కటి రోడ్డును నిర్మింపజే సారు. దాంతో ఆలయానికి భక్తుల సంఖ్యతో పాటు ఈ దారిన వెళ్లే వారు కూడా దర్శనం చేసుకుంటు న్నారు. నదీ తీరాన ఉన్న ఈ ఆలయాన్ని ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారి చేసారు. అయితే ఈ ఆలయాన్ని తొలగించటానికి వీల్లేదని స్థానిక భక్తులు పట్టుబట్టి ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు. ఆయన అధికారులతో చర్చించారు. అభివృద్ధికి పూనుకున్నారు.

**నవగ్రహాలు, నక్షత్రవనం**

స్వర్ణముఖి నదీ తీరాన వెలసిన అర్ధనారీశ్వరా లయం అభివృద్ధికి సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయాధికారులు, ఇరిగేషన్ అధికారులకు కలసి పర్యటించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న దృష్ట్యా ఒక సారికి 200 నుంచి 300 మంది భక్తులు కూర్చొని అభిషేకాలు తిలకించే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మండపాలను నిర్మించాలని సూచించారు. కాగా ఆలయాన్ని విస్తృతం చేయటానికి సంబంధించి మ్యాపింగ్‌ను చూసి స్థలం సేకరించాలని అధికారు లకు ఆదేశించారు. అలాగే ఆలయం పరిసరాల్లో 'దేవతా మూర్తుల' వృక్షాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయం పరిసరాల్లో సప్త గోశాలను ఏర్పాటు చేసి దానికి స్థలాన్ని కూడా పరిశీలించి శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టాలని ఆదేశించారు.

**నక్షత్రవనాన్ని ప్రారంభించిన ఎంఎల్‌ఏ:**

ఇక్కడ ఏర్పాటు చేసిన నక్షత్రవనానికి, నవగ్రహాల చెట్ల పేర్లను తెలిపే విధంగాసూచిక బోర్డులను ఎంఎల్‌ఏ ప్రారంభించారు. ఈ బోర్డుల ఏర్పాటులో ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్, దేవస్థానం ఇఇ మురళీధర్‌రెడ్డి,ఇంజనీరింగ్ విభాగానికి చెందిన శ్రీనివాసులురెడ్డి, శోభారాణి, ప్రసాద్, స్తపతి కుమార్, పాలకమండలి సభ్యులు పసల సుమతి, పసల రమణయ్య, పసల కుమారస్వామి, పులి రామచంద్రయ్య, నరసింహులు, రమేష్, రవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం హైవే ప్రసాదం కౌంటర్‌లో .. ఇద్దరు ఉద్యోగులు సస్పెన్షన్
### ఇఒ ఆజాద్ ఉత్తర్వులు జారీ



**అన్నవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** అన్నవరం దేవస్థానంలో ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఇఒ ఆజాద్ ఆర్డర్ జారీ చేశారు. హైవే ప్రసాదం కౌంటర్‌లో డ్యూటీ చేస్తున్న సుబ్బారావు విధులకు సరిగ్గా హాజరు కాకుండా వేరే వ్యక్తితో డ్యూటీ చేస్తున్నాడు. ఇలా విధులకు నిర్లక్ష్యం చేసిన సుబ్బారావును సస్పెండ్ చేశారు. అక్కడ కౌంటర్‌లో మరో ఉద్యోగి చలపతి ప్రసాదం విక్రయం నగదు సకాలంలో జమచేయని కారణంగా సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఇదే హైవే ప్రసాదం కౌంటర్‌లో అవకతవకలకు పాల్పడిన మరో వ్యక్తిని 15 రోజులు క్రితం సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈ సస్పెండ్లు పర్వం ఆలయ ఉద్యోగుల్లో వణుకు పుడుతోంది. పాలన ప్రక్షాళన పట్ల భక్తులు, పలువురు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వార్త

తన ఆర్థికస్థితిని మించి జీవించేవాడు ఆటుపోట్లకు గురవుతాడు.

-అడిసన్

# ఆర్భాటమే తప్ప ఆరాటమేది?

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం,ఆవశ్యకత గురించి అందరు పెద్దలు పదేపదే చెబుతూనే ఉంటారు.అమ్మ భాషలోని ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదనే విషయం తెలియనివారు లేరు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడం, విద్యా రూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడంతో కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగుభాష పరిస్థితి కూడా అంత ఆశాజనకంగా లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీస్, ఆంగ్లంతోసహా అనేక భాషల ప్రభావాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగు ప్రస్తుతం నిరాదరణకు లోనవుతున్నదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై రెండు రాష్ట్రాల్లోనూ పాలకులకు అభిమానం, ప్రేమ, వాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రపంచ మహాసభల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. భాషకోసం ఒక మహాసభను ఏర్పాటు చేయడం దేశంలోనూ మొదటిసారిగా 1975లో తెలుగుకోసమే ప్రారంభమైంది. ఆ తర్వాతనే పొరుగునున్న తమిళులు తమ భాష కోసం సభలు ఏర్పాటు చేయడం ఆరంభించారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2017 తెలుగు మహాసభలను పెద్దఎత్తున నిర్వహించింది. ఇదంతా తెలుగు భాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగువెలుగులను నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. మరొకపక్క తెలుగురాష్ట్రాల్లోనూ క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులోపడి తెలుగుకు అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం.తెలుగుభాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గూర్చి పరిశీలిస్తే ఆవేదన కలగకతప్పదు. ఇదంతా పరాయిప్రభువులో మరెవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారినమాట వాస్తవమే కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు,తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవాల్సిందే. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానాన్ని పెంచుకోవడం తప్పుకాదు. మాతృభాషగా విశేషస్థానాన్ని కలిగిన తెలుగును బలిపెట్టి మరోభాషకు అగ్రతాంబూలం ఇవ్వడం క్షమించరాని నేరం. ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాల్లో అధికశాతం దేశాలు ఉన్నత విద్యతోసహా సాంకేతిక విద్యతోపాటు అన్ని తమతమ మాతృభాషల్లోనే బోధన చేస్తున్నారు. సాంకేతిక శాస్త్రం, వైద్యవిద్యశాస్త్రంతోపాటు అన్నీ తమతమ భాషల్లో తర్జుమా చేసుకుంటున్నారు. కానీ భారత్‌లో ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ఆంగ్లభాష మోజులో పడి తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్న చూపు చూడడం పరిపాటి అయింది.ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది పాలకులనే. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. పేరుకు అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏర్పడిన తర్వాత రెండు అధికార భాషా సంఘాలు ఏర్పడ్డాయి. ఏదోనామమాత్రపు అధికారాలు తప్ప కనీసం కార్యాలయాల్లో తెలుగును అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలనైనా కట్టబెట్టలేదు. గతంలో పనిచేసిన అధికారభాషా సంఘం అధ్యక్షులు జిల్లాల్లో పర్యటించి ఏమేరకు అమలు చేస్తున్నారో, చేయకపోతే ఎందుకు చేయలేదంటూ సమీక్షలు,సమావేశాలు పెట్టి అధికారులకు నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. అవి అలంకారప్రాయంగా తయారైపోయాయి. ఇక ఎట్టకేలకు దశాబ్దాల పోరాటం తర్వాత తెలుగుభాషకు ప్రాచీనహోదా వచ్చింది. తెలుగుభాషాభిమానులు న్యాయస్థానాలను ఆశ్రయించి పొరుగునున్న తమిళనాడులో తమిళ భాష గుర్తింపుపొందిన తర్వాత కొన్నేళ్లకు కానీ తెలుగుకు ప్రాచీన హోదా లభించలేదు. వాస్తవంగా చూస్తే తెలుగు భాషకు సుదీర్ఘచరిత్ర ఉంది. క్రీ.పూ కూడా తెలుగుజాతి ఉన్నట్లు ఆధారాలు స్పష్టంగా ఉన్నాయి. క్రీ.పూ రెండు వందల సంవత్సరాల నుంచి తెలుగు ఉనికినిచాటే ఎన్నో శాసనాలున్నాయని మన పరిశోధకుల వాదన.ఆంధ్రప్రదేశ్‌లోని కడపజిల్లా, కులమల్ల, ఎర్రగుడిపాడువద్ద లభించిన శాసనాలు క్రీ.శ 575కు సంబంధించినవి. వీటిని చోళవంశానికి చెందిన రాజు ఎరికల్ ముదిరాజ్ ధనుంజయుడు చెక్కించారని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు శాతవాహన రాజుహాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథా, సప్తశతిలోఎన్నో తెలుగుపదాలున్నట్లు చరిత్రకారులు స్పష్టం చేస్తు న్నారు. అలాగే తెలంగాణలోని ఆదిలాబాద్,కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాల్లో ఎన్నో ఆధారాలు లభించాయి. ఏ కోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల ఏళ్లకుపైగా చరిత్రఉన్నట్లు తెలుస్తున్నది. మాతృభాష పరిరక్షణ కు ఇంటినుంచే శ్రీకారం చుట్టాలి. ఆ తర్వాత బడిలో, గుడిలో ప్రాధాన్యత పెంచాలి. అందుకు పార్టీలకు అతీ తంగా నేతలు త్రికరణ శుద్ధిగా కృషిజరగాలి. అన్నింటికంటే ముందుగా ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలవుతుంది.

# దక్షిణ రాష్ట్రాలపై ఉత్తరాది కుట్ర

**పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండేందుకు దక్షిణాది రాష్ట్రాలంతా ఒక్కటై కేంద్రంతో పోరాడాల్సిన అవశ్యకత ఏర్పడింది. పోరాడకుంటే ఉత్తరాది పార్టీ ఆధిపత్యం కలిగిన కేంద్ర ప్రభుత్వం వినిపించుకునే పరిస్థితి లేదు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించినట్లు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడినట్లు ప్రత్యేక కార్యాచరణను రూపొందించుకోవాల్సిన అవసరమున్నది. దీనికోసం ముందుగా ప్రాంతీయపార్టీలను బతికించుకోవాల్సిన అవసరమున్నది. దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఉత్తరాది పార్టీలు పాగావేస్తే హైకమాండ్ అంటూ ఇక్కడి నేతలు నోరువిప్పే అవకాశముండదు. అందకు ప్రధాన జాతీయ పార్టీలను సమాన దూరంలో ఉంచుతూ ప్రాంతీయపార్టీలను ఆదరించాల్సిన అవసరమున్నది. అప్పుడేకేంద్రాన్ని ప్రశ్నించే, నిలదీసే అవకాశముంటుంది.**



ఫిరోజ్‌ఖాన్

నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై చూపుతున్న వివక్ష స్పష్టంగా అర్థమవుతున్నది. దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి చెల్లిస్తున్న పన్నుల్లో 20 నుంచి 50 శాతం మాత్రమే తిరిగి పొందుతుండగా, అదే బీహార్, యూపి వంటి ఉత్తరాది రాష్ట్రాలు తాము చెల్లించిన పన్నుల్లో ఐదు నుంచి పదిహేనురెట్లు ఎక్కువగా పొందుతున్నాయి. ఈ అన్యాయంపై దక్షిణాది రాష్ట్రాలు గళమెత్తుతున్నా, కేంద్రంలో పట్టించుకునే వారు లేరు. అయితే ఇప్పుడు ఆ గళాన్ని కూడా అణచివేసే కుట్ర జరుగుతున్నది. 2026లో జరిగే పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే ప్రమాదముంది. 2011 లేదా 2021 జనాభా లెక్కల పునర్విభజన జరిగితే సీట్లసంఖ్య 888 నుంచి వెయ్యి వరకు పెరగొచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలు ఎంతో లాభపడుతుండగా, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదమున్నది.ఈ అన్యాయాన్ని ఎలా సరిచేస్తామో చెప్పేందుకు సైతం కేంద్రం సిద్ధంకావడం లేదు. జనాభా నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించి, అభివృద్ధిలో దూసుకెళ్లడమే దక్షిణాది రాష్ట్రాలకు శిక్షగా మారుతున్నది. దేశంలో ప్రస్తుతం 545 పార్లమెంటు నియోజకవర్గాలు (లోక్‌సభ) ఉన్నాయి. వీటిలో 543 మంది ప్రత్యక్షంగా ఎన్నికల ద్వారా లోక్‌సభలో అడుగుపెడతారు. అయితే 1951-52లో దేశ జనాభా 36కోట్లు. అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశజనాభా 54 కోట్లు.అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో ఎమర్జెన్సీ సమయంలో లోక్‌సభ సీట్లసంఖ్యకు మరో 25ఏళ్లపాటు 1971 జనాభాలెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా అప్పట్లో ప్రధానిగా ఉన్నా వాజ్‌పేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ స్థానాల సంఖ్యనుపెంచకుండా పునర్ వ్యవస్థీకరణచేశారు. కొన్ని జనరల్ స్థానాలను ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కేటాయించి వారి ప్రాతినిధ్యం పెంచారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మరోసారి అధికారంలోకి వస్తే 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని బిజెపి భావిస్తున్నది.కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చినా ఆ పని చేయక తప్పే పరిస్థితులులేవు. ప్రస్తుతం 2011 సెన్సెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కరోనా కారణంగా 2021 జనగణనను వాయిదా వేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నందున 2021లో చేపట్టాల్సిన జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా అనేది అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నపార్టీ నిర్ణయం తీసుకోనున్నది. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం సీట్లసంఖ్య 80, పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్లసంఖ్య 160కిపైగా పెరిగే అవకాశముంది. అంటే సీట్ల సంఖ్య దాదాపు రెట్టింపు అవుతుంది. ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 14.7 శాతం నుంచి 16 శాతానికి పెరుగుతుంది. రాజస్థాన్‌లో ప్రస్తుతం 25 ఎంపి సీట్లు ఉండగా, అవికూడా 52కి పెరుగుతాయని అంచనా. ఇక్కడకూడా సీట్లు రెట్టింపు అవుతున్నాయి. అలాగే బీహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లోసీట్లు కూడా గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయి. తెలంగాణ లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 39కి పెరిగే అవకాశముంది. దీనిద్వారా పార్లమెంటులో తెలంగాణ ప్రాతినిధ్యం 3.1శాతం నుంచి 3.3 శాతానికి చేరుకుంటుంది. అదే ఆంధ్రప్రదేశ్‌ను తీసుకుంటే సీట్లసంఖ్య 25నుంచి 52కు పెరుగుతుండగా ఎపి వాటామాత్రం 4.6 శాతంనుంచి 4.3 శాతానికి పడిపోయింది.



తమిళనాడులో 28శాతం సీట్లు పెరగనుండగా కేరళలో కేవలం ఒక్క శాతం మాత్రమే సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇలా అయితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం 7.2 శాతం నుంచి 6.4 శాతానికి, కేరళ ప్రాతినిధ్యం3.7శాతం నుంచి 2.9 శాతానికి పడిపోతుంది. 1967లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టినప్పుడు దక్షిణ భారత రాష్ట్రాలు కొన్ని లోక్‌సభ స్థానాలను కోల్పోయాయి. 1962లో తీసుకొచ్చిన నియోజకవర్గాల పునర్విభజన చట్టం కింద లోక్‌సభ స్థానాల సంఖ్య 505 నుంచి 502కి పెరిగింది. అయితే సభలో తమిళనాడు స్థానాలసంఖ్యను 41నుంచి 39కి తగ్గించారు. ఉమ్మడి ఎపి సీట్లు కూడా 43 నుంచి 41కి తగ్గాయి.(1977లో 42కి పెరిగాయి).విభిన్న ప్రాంతాలు,రాష్ట్రాలు ఉన్న మన దేశంలో సభ్యుల సంఖ్య పెంచడంలో ఏమాత్రం తేడావచ్చినా రాజకీయంగా తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది.జనాభా తక్కువ ఉన్న రాష్ట్రాలు పార్లమెంటులో తమ ప్రాతినిధ్యం తగ్గడానికి ఏమాత్రంఒప్పుకోవు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల సీట్లసంఖ్యపరంగా చాలా నష్టపోతాయి.అంతేకాకుండా బిజెపి, కాంగ్రెస్ వంటి పార్టీలు బలంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో సీట్లు పెరుగుతాయి. దీంతో కేవలం నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటగలిగిన పార్టీలు కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశాలున్నాయి. సమాఖ్యవ్యవస్థ కలిగిన భారతదేశంలో పన్నులవ్యవస్థ అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రెండింటి చేతిలో ఉంది. జిఎస్టీ అనంతరం ఏ పన్ను అయినా సగం నేరుగా కేంద్రానికి వెళ్లనుంది. పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే రాబోయే రోజుల్లో దక్షిణాది నుంచి కేంద్రానికి వెళ్లిన ఆ డబ్బులు ఇక తిరిగిరాకపోవచ్చనే భయం దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్నది.అంతేకాకుండా దేశంలో మొదటి నుంచి ఉత్తరాది ఆధిపత్యమే ఎక్కువ. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని నెత్తిన రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. హిందీరాని వారిని అంటే దక్షిణాది వారిని దేశంలో రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గితే కేంద్రం నుంచి ఇలాంటి ఒత్తిళ్లు మరింత పెరిగే ప్రమాదముంది. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సీట్లతో అవసరం లేకుండా ఉత్తరాది వారే ప్రధానికావచ్చు. దక్షిణరాష్ట్రాల ప్రజల నిరసనలకు, వినతులకు విలువిచ్చే అవకాశముండదు. 2026లో లేటెస్ట్ సెన్సెస్ ప్రకారం నియోజకవర్గాల విభజన జరిగితే దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం శాశ్వతం అయ్యే ప్రమాదముంది. ఇది రాజకీయంగా, భాష, సంస్కృతిపరంగా, నిధులపంపకం. ఇలా అన్ని రంగాల్లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు కేంద్ర ప్రభుత్వం చాలా కసరత్తు చేయాల్సిన అవసరమున్నదని రాజకీయ విశ్లేషకులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. ముందుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని పేర్కొంటున్నారు. ప్రజాభిప్రాయాన్ని సేకరించాకే, దానికి అనుగుణంగా నియోజకవర్గాల పునర్విభజనకు ముందడుగులు వేయాల్సిఉన్నది. అంతేకాకుండా తమిళనాడులో గతంలో నియోజకవర్గాలను తగ్గించడంపై మద్రాస్ హైకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాష్ట్రాలకు ప్రాతినిధ్యం పునరుద్ధరించాలని, లేకుంటే తగిన ద్రవ్య పరిహారం చెల్లించాలని స్పష్టం చేసింది. లేదా సీట్ల సంఖ్య తగ్గినా రెండు రాష్ట్రాలకు అధిక రాజ్యసభ స్థానాలను ఇవ్వడం ద్వారా ఆ నష్టం ఎందుకు పూడ్చకూడదని ప్రశ్నించింది. జనాభా మార్పుతో సంబంధం లేకుండా అదే సంఖ్యలో లోక్‌సభ నియోజకవర్గాలను ప్రకటించేందుకు అవసరమైతే రాజ్యాంగంలోని 81వ అధికరణను సవరించడానికి వీలుందోలేదో కేంద్రం పరిశీలించాలని సూచించింది. మద్రాస్ హైకోర్టుతోపాటు రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్న పరిష్కార మార్గాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుంది. అంతేకాకుండా ప్రత్యేక కమిటీవేసి అన్నిరాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి ఆ తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన గురించి ఆలోచిస్తే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించే అవకాశముంటుంది. పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండేందుకు దక్షిణాది రాష్ట్రాలంతా ఒక్కటై కేంద్రంతో పోరాడాల్సిన అవశ్యకత ఏర్పడింది. పోరాడకుంటే ఉత్తరాది పార్టీ ఆధిపత్యం కలిగిన కేంద్ర ప్రభుత్వం వినిపించుకునే పరిస్థితి లేదు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించినట్లు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడినట్లు ప్రత్యేక కార్యాచరణను రూపొందించుకోవాల్సిన అవసరమున్నది. దీనికోసం ముందుగా ప్రాంతీయపార్టీలను బతికించుకోవాల్సిన అవసరమున్నది. దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఉత్తరాది పార్టీలు పాగా వేస్తే హైకమాండ్ అంటూ ఇక్కడి నేతలు నోరువిప్పే అవకాశముండదు. అందకు ప్రధాన జాతీయ పార్టీలను సమాన దూరంలో ఉంచుతూ ప్రాంతీయపార్టీలను ఆదరించాల్సిన అవసరమున్నది.అప్పుడేకేంద్రాన్ని ప్రశ్నించే,నిలదీసే అవకాశ ముంటుంది. ఉద్యమాలను నిర్మించేందుకు ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవశ్యకత ఉన్నది. లేకుంటే భారతదేశంలో దక్షిణాది ప్రజలు రెండో శ్రేణిపౌరులుగా మిగిలిపోయే ప్రమాదముంది.●

గుణానికి మనకంటే ఎక్కువ వాళ్లతోనూ, ధనానికి మనకంటే తక్కువ వాళ్లతోనూ పోల్చుకోవాలి.



మాతృశ్రీ అనసూయాదేవి

గడ్డిపోచలోని గాంభీర్యాన్నిగాని, పుష్పంలోని సౌందర్యాన్ని గాని తిరిగి తీసుకురాలేము. అందుకే ఆవేదన అనవసరం.



వర్డ్స్‌వర్త్

## ప్రజావాక్కు



### పెరిగిన పులుల సంఖ్య

ఇటీవల ప్రధానమంత్రి దేశంలోని పులుల గణాంకాలను విడుదల చేశారు. దేశంలో ఐదేళ్ల క్రితం 2,226గా ఉన్న పులుల సంఖ్య 3,167కు పెరిగింది. జీవ వైవిధ్యాన్ని కాపాడడంలో పర్యావరణాన్ని పరిరక్షించడంలో జంతుజాలం ఎనలేని ప్రాధాన్యతను కలిగిఉంది. పులుల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ద్వారా పులుల సంఖ్య పెరిగిందనడంలో సందేహం లేదు. అయితే యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన పడమటి కనుమలలో పులుల సంఖ్య 981 నుంచి 824కితగ్గడం ఆందోళన కలిగిస్తుంది. దేశంలో పులుల సంఖ్య పెరగడానికి టైగర్ ప్రాజెక్టు పథకం ఎంతగానో దోహదం చేసింది. ప్రపంచంలోని పులులలో 70 శాతం మనదేశంలోనే ఉండడం సంతోషకరమే అయినా వేటగాళ్ల బారి నుంచి పులులను పరిరక్షించడం ఎంతో అవసరం. అలాగే అభివృద్ధి పేరిట అడవులను నాశనం చేయడం ఎన్నో జీవజాతుల మనుగడకు ఆటంకంగా మారింది.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఇది మరీ విడ్డూరం

తాను కోర్టుకు వస్తే ట్రాఫిక్ సమస్య వస్తుందని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉంది. ట్రాఫిక్ సమస్య వస్తుందని ఏ కార్యక్రమమైనామానుకున్నారా?అధికారిక కార్యక్రమాలే కాకుండా వివాహాలు, మరణించిన వారి నేతల కుటుంబాలను పరామర్శించడానికి, చివరకు పీఠాధిపతుల దగ్గరకు పోవడానికి రాని ట్రాఫిక్‌సమస్యలు కోర్టువాయిదాకు వస్తుందా? న్యాయ వ్యవస్థ అంటే అంత చులకన భావనా? అసలు ఆ కోడికత్తి కేసు మీదే ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయి. నిందితుని ప్రాణాలకు కూడా ముప్పు ఉందని సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే కేసు విచారణ చాలా ఆలస్యం అయింది. త్వరగా పరిష్కారం కావడానికి అందరూ సహకరించాల్సిన అవసరం ఉంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### రుణాల ఉచ్చులో యువత

తెలుగు రాష్ట్రాలలో సులభ లోన్‌యాప్‌లహవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువ వడ్డీ, ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో రుణాల మంజూరువంటికారణాల వలన యువతసులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంతో యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### డిఎస్సీ నియామకాల్లో రిజర్వేషన్లు!

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లను మినిమమ్ టైం స్కేల్ కింద తీసుకుంటూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా సీనియారిటీ జాబితాలను తయారు చేసి అభ్యర్థుల నియామకాలు చేపట్టడానికి సిద్ధమైంది. దీని కారణంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీ అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఇప్పటికే రిజర్వేషన్స్ పాటించకుండా ఎంపిక జాబితాలను తయారు చేసిన నేపథ్యంలో ఆ జాబితాలను రిజర్వేషన్లు పాటిస్తూ సవరించాల్సినదిగా కోరుతూ విద్యాశాఖ అధికారులను పలుఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.కాబట్టిరాష్ట్రవ్యాప్తంగా ఇవ్వబోతున్న 1998 డిఎస్సీ నియామకాల్లో రాజ్యాంగపరంగా అమలు చేయాల్సిన ఎస్సీ,ఎస్టీ, బిసి,వికలాంగుల రిజర్వేషన్లు అమలుచేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఇవ్వనున్న 4072పోస్టులలో ఎస్సీ15శాతం, ఎస్టీ ఆరు శాతం, బిసి 27 శాతం, వికలాంగులు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే డిఎస్సీ 1998 నియామకాలు చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

### తెలంగాణకు అప్రతిష్ట

పదవ తరతి పరీక్ష పేపర్ల లీకేజీలో బిజెపి నాయకుల పాత్ర ఉందేమో. తెరవెనుక ఉండి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారనే అనుమానంకలుగుతోంది.ఎందుకంటే ఇదంతా ఒకపథకం ప్రకారం కావాలని ఎవరో చేస్తున్నట్టుగా ఉంది. వారు బిజెపి నాయకులే కావచ్చు. అనుమానించకపోవడానికి బిజెపి నాయకులు సచరితులు నిజాయితీపరులుకాదు.రౌడీయిజం, గుండా యిజం చేసి జైలుశిక్షలు అనుభవించినవారు అధికారం కోసం ఎంతకైనా తెగించేవారు. ఇంటివారు సమస్యలను సృష్టించగల రు.వీటిని తీవ్రతరం చేయగలరు. తెలంగాణ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసి ఎన్నికల్లో లబ్ధిపొందాలన్నదే వారి ముందున్న లక్ష్యం.

-కౌండిన్య, హైదరాబాద్

### కుల సంఘాలు వద్దు

ఇటీవలమనదేశంలో కుల సంఘాలు ఎక్కువైపోయినాయి. కొన్ని రాజకీయపార్టీలు వీటికి వంతపాడుతున్నారు. కులం కూడుపెట్టదు, మతం మంచినీళ్లు పోయదు. అనే సామెత మనం గుర్తుంచుకోవాలి. మనదేశంలో అన్ని కులాలు, మతాలు సమానమే.ఒకరినొకరు సహకరించుకోవాలి. అంతే కాని ఇలా కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టే కొన్ని రాజకీయ పార్టీలు కొంతమంది వ్యక్తులున్నారు. వారి విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తైవాన్‌పై డ్రాగన్ పంజా,ఆందోళనలో ప్రపంచ దేశాలు



పిన్నింటి బాలాజీరావు

చైనా-తైవాన్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. తైవాన్ అధ్యక్షురాలి అమెరికా పర్యటనపై కన్నెర్ర చేసిన చైనా ఆ దేశాన్ని అన్నివైపుల నుంచి దిగ్బంధం చేస్తోంది. భారీగా యుద్ధనౌకలు, ఫైటర్ జెట్లను తైవాన్ వైపు మోహరించింది. డ్రాగన్ మోహరింపు యుద్ధానికి ముందస్తు చర్యలుగా కనిపిస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ఆర్థిక మాంద్యం అందున నిలిచిన ప్రపంచ దేశాలకు ఇప్పుడు తైవాన్, చైనా రణవివాదం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. తైవాన్ ఐక్యరాజ్యసమితి గుర్తింపుపొందని, చైనాలోని అంతర్భాగంగా ప్రపంచంలో గుర్తించబడుతున్న పసిఫిక్ మహాసముద్రంలోని ఒక దీవి. తైవాన్ చైనా నుండి స్వాతంత్ర్యం ప్రకటించుకుంది. వాస్తవ నియంత్రణాధికారం దీనిపై చైనాకు లేదు. ప్రజల భాష చైనీసు. చైనా ముందు నుంచి తైవాన్‌ను తమదేశం నుంచి విడిపోయిన ప్రావిన్స్‌గానే పరిగణిస్తోంది.చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సైతం పలు సందర్భాల్లో చైనాలో తైవాన్ విలీనం జరిగి తీరుతుందని ఉద్ఘాటించారు. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా 100వ వార్షికోత్సవం జరగనున్న 2049నాటికి ప్రపంచంలోనే చైనాను అతిపెద్ద శక్తిగా నిలిపేందుకు జిన్‌పింగ్ ప్రణాళికలు రూపొందించారు. టిబెట్ హాంకాంగ్‌ను విలీనం చేసుకున్న చైనాకు తైవాన్ ఇప్పటికీ కొరకురాని కొయ్యగా మిగిలిపోయింది.ఆ ఒక్కటీ కలిస్తే గ్రేటర్ చైనాగా దేశాన్ని విస్తరించవచ్చనేది జిన్‌పింగ్ వ్యూహంగా తెలుస్తోంది. ఒకవేళ తైవాన్‌పై పట్టు సాధించుకుంటే టిబెట్, షిన్జియాంగ్ ప్రాంతాలో వేర్పాటు ఉద్యమాలు పెరిగే ప్రమాదముందని చైనా ఆందోళన చెందుతోంది. తైవాన్ ప్రత్యేక దేశంగా మనుగడ సాగించగలిగితే చైనా అధ్యక్షుడు బలహీనడవుతారు. ఇప్పటికే ఆర్థికంగా అమెరికా తరువాతి స్థానాన్ని అందుకున్న చైనా అంతర్జాతీయ ప్రతిష్ట మసకబారుతుంది. దాన్ని నివారించడానికై చైనా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. తైవాన్ సమీపంలో యుద్ధ విన్యాసాలు జరుపుతోంది. కానీ దుందుడుకు చర్యలతో చేటు జరిగే అవకాశం ఉంది. వన్ చైనా విధానంలో తైవాన్ భాగం అని చైనా సార్వభౌమాధికారం కిందకు తైవాన్ వస్తుందని డ్రాగన్ కంట్రీ వాదిస్తోంది. అయితే తైవాన్ మాత్రం తాము స్వతంత్ర దేశం అని చెబుతోంది. ఈ నేపథ్యంలో చైనా తన సైనిక శక్తితో తైవాన్‌ను భయపెట్టి లొంగదీసుకోవాలని చూస్తోంది.1993లో చైనా, తైవాన్‌పై మూడో శ్వేతపత్రంలో, 2012లో అధ్యక్షుడిగా షి జిన్‌పింగ్ పగ్గాలు చేపట్టిన తర్వాత తైవాన్ ద్వీపాన్ని తమ ఆధీనంలోకి తీసుకునేందుకు సైనిక చర్యలకు కూడా వెనుకాడనని ప్రకటించారు. అయితే చైనాకు వ్యతిరేకంగా తైవాన్‌కు అమెరికా అండగా నిలుస్తోంది. చైనాలో 1949 అంతర్యుద్ధంలో ఓడిపోయిన కొమింటాంగ్ పార్టీ సమీపంలోని ఫార్మోజా దీవికు పారిపోయి రిపబ్లిక్ ఆఫ్ చైనా పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. చైనా ప్రధాన భూభాగంలో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాను కమ్యూనిస్టుపార్టీ స్థాపించింది.చైనా,తైవాన్ వేరుకావని, అవి ఒకే దేశమని కమ్యూనిస్టుపార్టీ చెబుతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 15 రాజ్యాలే తైవాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నాయి. ఒకే చైనా విధానాన్ని భారత్, అమెరికాలతోసహా అత్యధిక దేశాలు ఆమోదిస్తున్నాయి. చైనా, తైవాన్‌ల ఏకీకరణల బలప్రయోగంతో కాకుండా పరస్పర అంగీకారంతో జరగాలని అగ్రరాజ్యం స్పష్టం చేస్తోంది. ●

# మరచిపోలేని చీకటి దినం జలియన్‌వాలాబాగ్



రామకిష్టయ్య సంగన భట్ల

పంతొమ్మిది వందల పంతొమ్మిది ఏప్రిల్ 13 భారత దేశ చరిత్రలో దుర్దినం. బ్రిటిష్ పాలకుల దమనకాండకు పరాకాష్ఠగా చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటిష్ పాలకుల చర్యలు వందలాది మంది అమాయకుల ప్రాణాలు కోల్పోయిన నేపథ్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం. పంజాబ్, బెంగాల్‌లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులుతున్న అసంతృప్తి మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి ఎస్ సిడ్నీరౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటిష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది.ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణచివేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్‌నోళ్లను కట్టేయడానికి, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటుదారులుగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టంపై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919 ఏప్రిల్ 13వ పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లోగల స్వర్ణదేవాలయం పక్కనే ఉన్న జలియన్‌వాలాబాగ్ తోటలో దాదాపు 20వేల మంది ప్రజలు సమావేశమయ్యారు. అది వైశాఖ మాసం. సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశమవడానికి ముఖ్య కారణం ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనను వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం కింద సత్యపాల్, సైపుద్దీన్, కిచ్లూలను అక్రమంగా నిర్బంధించడాన్ని వారికి ప్రాంత బహిష్కరణ శిక్ష విధించడానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసి సార్వజనీన సమావేశం. వివిధ విభాగాలకు చెందిన 90మంది సైనికులు (ఇండియన్ ఆర్మీ) వారితోబాటు రెండు ఆయుధాలతో కూడిన సురక్షిత వాహనాలు అక్కడికి వచ్చాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేకపోయాయి. జలియన్‌వాలా బాగ్ అన్ని పక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాల



తోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి.ఏప్రిల్ 13, 1919న బ్రిటిష్ సైనికుల జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు.ఈ కాల్పులు పదినిమిషాల పాటు కొనసాగాయి. కాల్పుల కారణంగా వందలాది మంది మరణించారు. అప్పటి ఆంగ్ల ప్రభుత్వం లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ వెయ్యికిపైగా మరణించారు. రెండువేల మందికిపైగా గాయపడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆస్పత్రులకు తీసుకొని వెళ్లడం సాధ్యంకాలేదు. పంజాబ్, అమృత్‌సర్‌లోని 1919 ఏప్రిల్ 3న జలియన్‌వాలా బాగ్‌లో శాంతియుతంగా వేలమంది సామాన్యపౌరులు సమావేశమై ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. తన ఆఫీసులో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ దయ్యర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతనికి తిరుగుబాటు విప్లవకారుల సేన ఎదురైనందున కాల్పులు జరపవలసి వచ్చింది. దయ్యర్‌కు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓడ్వయర్ ఇచ్చిన టెలిగ్రామ్‌లో 'నీ చర్య సరైనదే' దానిని లెఫ్టినెంట్ గవర్నర్ సమర్థిస్తున్నాడు అని రాసి ఉంది. ఈ ఉదంతంపై విచారణ జరపడానికి 1919లో హంటర్ కమిషన్ ఏర్పరచారు. ఆ కమిషన్ సమక్షంలో దయ్యర్ తనకు ఆ మీటింగ్ గురించి 12.40 తెలిసిందనీ, దానిని నిలపడానికి తానేవిధమైన ప్రయత్నం చేయలేదనీ, అక్కడ సమావేశమైన గుంపు కనుక కనిపిస్తే కాల్పులు జరపాలనే ఉద్దేశంతోనే తాను అక్కడికి వెళ్లాననీ చెప్పాడు. బహుశా కాల్పులు జరపకుండా గుంపును చెదరగొట్టడం సాధ్యం అయ్యుండవచ్చునని నేను భావిస్తున్నాను. కానీవాళ్లంతా మళ్లీ తిరిగి వచ్చి నన్ను అవహేళన చేసేవారు. నేను చేతగాని వాడినయ్యుండేవాడిని' అని హంటర్ కమిషన్ సమక్షంలో దయ్యర్ పేర్కొన్నాడు. అంతేకాకుండా ఆ స్థలంలోనికి వాహనాలు వెళ్లగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని, కాని ఇరుకైన సందులలోకి సాయుధ వాహనాలు వెళ్లడం కుదరలేదని చెప్పాడు.జనం చెల్లాచెదురైనా గాని కాల్పులు ఆపలేదని, కొద్దిపాటి కాల్పుల వల్ల ప్రయోజనం లేదని జనం అంతా వెళ్లిపోయేదాకా కాల్పులు జరపడం తన బాధ్యత అని చెప్పాడు. గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించడం తన బాధ్యత కాదు. గనుక అలాంటి ప్రయత్నమేమీ చేయలేదని,ఆస్పత్రులు తెరచి ఉన్నందున వారే వెళ్లవచ్చునని కూడా అన్నాడు. భారతదేశంలో దీనికి ప్రతీగ తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి.పంజాబ్‌లో జరుగుతున్న స్వాతంత్ర్యోద్యమానికి మరింత ఆజ్యంపోసింది. 1920లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం.విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటిష్ ప్రభుత్వం తనకిచ్చిన సర్ బిరుదును ఇంగ్లాండు ప్రభువుకు తిరిగి ఇచ్చివేశాడు. మొత్తంమీద ఈ సంఘటన స్వాతంత్ర్యోద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చి వేగవంతం చేసింది. ●

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో దామా సుబ్బారావు



7లో

## తెలుగుదేశం పార్టీలోకి చేరిన బిజెపీ నాయకులు

దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి సమక్షంలో...



విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలోకి బిజెపీ నాయకులు బుధవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గండి బాబ్జీ సమక్షంలో దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు నుంచి బిజెపీ దక్షిణ నియోజకవర్గంమిగతా7లో

## టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్





విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని నగరంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా నూతన కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా నియమితులైన సీఎం త్రివిక్రమ్ వర్మ విశాఖపట్నం డీసీపీగా నియమితులైన విద్యాసాగర్ నాయుడు కలిశారు.



## టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా బాలరాజు పరిశీలనలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గడప గడపకు జగనన్నే నీవే మా నమ్మకం కార్యక్రమం భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం గల ఆనందపురం గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వై విసుబ్బారెడ్డి, ముత్తంశెట్టి శ్రీనివాసరావుయ గడప మిగతా 11లో





## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

**-ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ -వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించిన మంత్రి, మేయర్**





విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 7వ జోన్ అనకాపల్లి పరిధి 84వ వార్డులోని గొల్లవీధిలో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్, జీవీఎంసీ సంయుక్తంగా రూ.110 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, నగర్ మేయర్ గొలగాని హరివెంకట కుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి వార్డులను వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిస్తున్నారు అన్నారు. 84వ వార్డు ప్రజల సౌలభ్యం కొరకు పట్టణ ప్రాథమిక ఆరోగ్యాన్ని మిగతా7లో

## బిసిల ఆశల అమలు దిశగా జగన్ ప్రభుత్వం

**-ఎంపి విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఏప్రిల్ 12,ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టాలన్న బిసిసంఘాల డిమాండ్‌కు జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం మొదటి నుంచి మద్దతుగా నిలుస్తుందని ఈమే రకు కేంద్రాన్ని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణంచేసినట్టు రాజ్యసభ సభు ్యడు ఎంపి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. ఎపిలో బిసి కులగణన ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకున్నారని అన్నారు.రాష్ట్రపరిధిలో ఈ అంశంపై అధ్యయానికి రాష్ట్రస్థాయి కమిటి ఏర్పాటు చేయానిసిఎం వైఎస్ జగన్‌రెడ్డి ఆదేశాలుజారీచేసారని అన్నారు. బిసి సంఘాల ఆశలు అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయంపై బిసి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు.

**అగ్రవర్ణ పేదలకు ఈబిసి నేస్తం సాయం:**

పేదరికానికి కులం, మతం ఉండదని, ఓసి వర్గాల్లోని అక్కచెల్లెమ్మలకు మంచి చేయాలన్న లక్ష్యంతో మేనిఫెస్టోలో లేకపోయినా ఈబిసి నేస్తం వంటి పథకాలు మిగతా7లో

**ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును మర్యాద పూర్వకంగా కలిసిన**

## ఏపీ పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ సభ్యులు

12లో



## అల్లూరి జిల్లా ఎస్పీగా తుహిన్ సిన్హా బాధ్యతల స్వీకరణ

7లో



- గంజాయి సాగు నిర్మూలనకు కృషి
- మావోయిస్టులో నియంత్రణ పెద్ద ఛాలెంజ్‌గా తీసుకుంటా

: అల్లూరి జిల్లా ఎస్పీగా తుహిన్ సిన్హా

## ఐటిడిఎ పిఓగా బాధ్యతలు స్వీకరించిన అభిషేక్

- గిరిజన ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తా

: నూతన ఐటిడిఎ పిఓ వి.అభిషేక్

7లో



# ప్రజలు మెచ్చేలా పనిచేస్తా

**- మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం - గంజాయి, సింథటిక్ డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా - రౌడీషీటర్లు ప్రభావం, ట్రాఫిక్ సమస్యలపై దృష్టి - సైబర్ నేరాలను తగ్గించడానికి చర్యలు - యువత మాదక ద్రవ్యాల జోలికెళ్ళద్దు - విశాఖ ప్రజలు శాంతికాముకులు : డీసీపీగా పని చేశా... విశాఖ అంటే అవగతమే**

**: నూతన పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం త్రివిక్రమ వర్మ**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత కల్పించి, ప్రజలు మెచ్చేలా పనిచేస్తానని విశాఖ నగర నూతన పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం త్రివిక్రమ వర్మ అన్నారు. నగర పోలీస్ కమిషనర్‌గా బుధవారం ఉదయం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ఆ నేరాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులకు భరోసా ఇచ్చే దిశగా చర్యలు చేపడుతామన్నారు. విశాఖ నగర ట్రాఫిక్ అంశాలపై అవగాహన ఉందని, వాహదదారుల కష్టాలు తీర్చేప్రయత్నం చేసే ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తానని అన్నారు. పెరుగుతున్న జనాభా రీత్యా వారు వినియోగించే వాహనాల సంఖ్య పెరుగుతుందని కానీ రోడ్ల విస్తీర్ణంలో మాత్రం మార్పు రాకపోవడం వలన ట్రాఫిక్ సమస్య పెరుగుతుందన్నారు. కావున ట్రాఫిక్ రద్దీని నియంత్రించి, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామన్నారు. గంజాయి అక్రమ



రవాణా, సాగు నియంత్రణపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని గుర్తుచేశారు. విశాఖ ట్రాన్సిట్ ఏరియా కావడంతో గంజాయి రవాణా విక్రయాలు ఎక్కువగా జరగడానికి అవకాశం ఉన్నందున, ఎక్కువగా ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ నగరాన్ని కేంద్రంగా చేసుకొని గంజాయి తరలిస్తున్న నేరస్తుల సమాచారం ఉందని, త్వరలోనే గంజాయి నేరస్తుల ఆటకట్టింది. విశాఖను మాదక ద్రవ్య రహిత నగరంగా మార్చుడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే సింథటిక్ డ్రగ్స్ విషయంలో కూడా ప్రత్యేక నిఘా పెడతామన్నారు. యువత మత్తుకు బానిసలు కావద్దని సూచించారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిగతా7లో



## విశాఖలో వేడిమి సెగలతో ప్రజల ఉక్కిరిబిక్కిరి



జగదాంబ, ఏప్రిల్ 12,ప్రభాతవార్త

విశాఖనగరంలో వేసవిని పురస్కరించుకుని బుధవారం 40 సెంటిగ్రేడ్‌ల వేడి సెగలతో ప్రజలు నానాఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా పెందుర్తి, గోపాలపట్నం, సింహాచలం, గాజువాక ప్రాంతాల్లో 40 డిగ్రీల వడగాల్పులు వేశాయి. ఈ వారంతం వరకు 37-40 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని, ఎంతో పనిఉంటే గాని బయట తిరగరాదని, వడగాల్పులు కారణంగా మధ్యాహ్నం తర్వాత బయటి పనులు ఏవైనా ఉంటే ఇంట్లోనే ఉండాలని తర్వాత పనులు చేసుకోవచ్చని ఈస్ట్‌కోస్ట్ వెదర్‌మేన్ తెలిపారు.

## భోగాపురంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం





విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మేజర్ పంచాయితీలో నెల్లిమర్ల శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మా నమ్మకం నువ్వే జగనన్న... ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ మిగతా7లో



## దేశంలో అత్యంత సంపన్న సీఎంగా జగన్మోహన్‌రెడ్డి రికార్డులకెక్కడం మరోసారి చర్చనీయాంశం

**-తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

దేశంలో అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రికార్డులకెక్కడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరోసారి చర్చనీయాంశం కావడం బాధాకరం ఇటీవల కాలంలో అరాచకాలకు, అవినీతికి, అక్రమాలకు అడ్డాగా మారిన ఆంధ్రప్రదేశ్ తాజాగా అదే కోవలో ఈ ఖ్యాతిని దక్కించుకోవడం దురదృష్ణకరం అని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. 2004 ముందు ఆస్తులు ఎన్ని, ఇప్పుడు ఎంత అన్న చర్చకు పోవడం కూడా వృధానే ఒకవైపు రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయి మధ్యతరగతి, సామాన్య ప్రజల జీవితాలు గాల్లో దీపాలు లా మారితే మరోవైపు మా ముఖ్యమంత్రి దేశంలోనే సంపన్నుడు అని చెప్పుకోవడానికి నవ్వాలో ఏడవాలో తెలియని దుస్థితి.అదేదో రాష్ట్ర స్థూల జాతీయ ఉత్పత్తి లోనో తలసరి ఆదాయం పెంపుదల లోనో ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం లోనో పారిశ్రామిక అభివృద్ధి లోను ఉంటుందని ఆశించడం కూడా ఈ ప్రభుత్వం లో నేరమే కాలమే సమాధానం చెప్పాలి, దేశంలోనే సంపన్న సీఎం జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షాన పోరాడతానని చెప్పడం ఈ శతాబ్ధపు అతిపెద్ద జోక్ అని తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త





జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు సచివాలయం పరిధి జై భారత్ నగర్ లో 48వ వార్డు ఇంఛార్జి నీలి రవి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని ఇంటింటికి వెళ్లి జగనన్న పాలనలో జరుగుతున్న మంచి గురించి అడిగి తెలుసుకున్నారు. జగనన్న పాలనపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. అలాగే ప్రతిపక్ష చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో కర్రి రామారెడ్డి, భూలోక్ పి పద్మ, అప్పారావు, సచివాలయం గృహ సారధులు పద్మావతి లక్ష్మీ హరినాథ్ మౌనిక్ వాలంటీరీలు 48వ వార్డు నాయకులు, కార్యకర్తలు సీనియర్ నాయకులు, యువజన విభాగం ఇంచార్జి ఏం సునీల్, షేక్ బాబ్జి, కె చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ, దువ్వాడలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



పంజాబ్ నేషనల్ బ్యాంక్ 129వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం నూతన శాఖను దువ్వాడలో వి వి వేణుగోపాల్ రావు డైరెక్టర్ (ఫైనాన్స్) రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా డిజిఎం సర్కిల్ హెడ్ సిఓ విశాఖ వి నీలిమ ఏజీఎం ఎంసిసి కో, భిక్షపతి, చీఫ్ మేనేజర్ జిఎస్ఏడి, ఎల్ అప్పలరాజు, సిఓ విశాఖ బి అనిల్‌కుమార్, బ్రాంచ్ మేనేజర్ ఇతర సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డిజిఎం సర్కిల్ హెడ్ సిఓ విశాఖ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కస్టమర్లకు శ్రేయోభిలాషులందరికీ తెలిపారు. ఎల్లవేళలా పిఎన్‌బి పై కస్టమర్లు చూపిన మద్దతు అప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో కూడా అలాగే ఉండాలని అకాంక్షించారు. దువ్వాడ నూతన శాఖతో కలిపి ఇది 66వ శాఖ అని అమె తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల వారి అవసరాలను తీర్చడానికి ప్రస్తుత మార్కెట్‌లో ఉన్న తక్కువ వడ్డీ రేట్లతో ఎంఎస్ఎంఈ రుణాలు, రిటైల్ రుణాలు, సెగ్ రుణాలు గోల్డ్ లోన్‌లు కార్ లోన్‌లు మొదలైన వాటిని అందించడానికి మేము ఈ శాఖను ప్రారంభించామని ఈ శాఖ సేవలను దువ్వాడ ప్రజలు వినియోగించుకోవాలని అభ్యర్థిస్తున్నామని ఈ శాఖ సేవలను దువ్వాడ ప్రజలు వినియోగించుకోవాలని అభ్యర్థిస్తున్నాము ముఖ్య అతిథిగా వి వి వేణుగోపాల్ రావు తన ప్రసంగంలో పిఎన్‌బి సిబ్బందిని అభినందించారు రాబోయే రోజుల్లో వ్యాపారం మంచిగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెం సర్వే పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

మాకవరపాలెం ఏప్రిల్ 12 ప్రభాతవార్త



రీ-సర్వేచేసిన భూములు సరిహద్దుల్లో రైతులకు సమక్షంలోనే హద్దులు రాళ్ళు వేయాలని జిలాల కలెక్టర్ రవిపటాన్‌శెట్టి అధేశించారు. ఈమేరకు బుదవారం మాకవరపాలెం మండ లంలోని జి.గంగవరం పంచాయితీ శీతన్నఅగ్రహారంలో ఇటీవల రీ-సర్వేచేసిన భూములకు అధికారులు రైతులు సమక్షంలో సరిహద్దు రాళ్ళు వేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని బుదవారం కలెక్టర్ నేరుగా రైతులు భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా పాల్గొన్న నర్సీపట్నం అర్‌డిఓ జయరామ్ తహశీల్దార్ ప్రసాద్‌రావులతో జరుగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వే అధికారులకు కలెక్టర్ పలు సూచలను చేశారు. సరిహద్దు రాళ్ళువేసే సమయంలో రైతులను హద్దులు గూర్తి వివరించారలని వారి సమక్షంలోనే పనులు చేయాలని ఆదేశించారు. సర్వే చేస్తున్న సయమంలో హద్దులు ఎటువంటి తప్పులు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రక్కనే ఉన్న ఎంపిడిఓ అరుణశ్రీ ఉద్దేశించి మాట్లాడుతూ ఎండలు తీవ్రత అధికంగా ఉందని ఉపాధి కూలీలను ముందుగా వచ్చి ముందుగా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు మరింత వేగంగా సరిహద్దు రాళ్ళువేసే పక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డి,టి. శంకర్‌రావు సర్వే డి,టి కృష్ణమూర్తి మండల సర్వేయర్ శ్రీరామూర్తి ఉపాధి పథకం ఎపిఓ ఇంజనీరింగ్ అధికారులు సర్వే అధికారులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటిస్తే పెరిగిన కూలీరేట్లు అమలు

మాకవరపాలెం ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఉపాధి కూలీలు ఎండలు తీవ్రత దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటల నుంచి 11 గంటలకు పనిచేయాలని ఎంపిడిఓ అరుణశ్రీ తెలిపారు. ఈమేరకు బుదవారం మండలంలోని దాలింపేటలో పనిచేస్తున్న ఉపాధి పనులను అమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో ఆమె మాట్లాడుతూ సమయ పాలన పాటించినట్లు అయితే పెరిగిన కూలీరేట్లు వర్తిస్తాయన్నారు. కొత్తగా నిర్ణయించిన పెరిగిన రేట్లు ప్రకారం రోజుకి కూ,272 వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బండా శ్రీను ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఇబిసి నేస్తంతో ఆర్థికంగా వెనుకబడిన కులాలకు సహకారం


మాకవరపాలెం ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అర్థికంగా వెనుక బడిన కులాల అభివృద్దికి ఎంతో కృషిచేస్తున్నారి వైసిపి సీనియర్ నాయకులు తామరం గ్రామాభివృద్ది కమిటి చైర్మన్ గొంతిన హరిబాబు అన్నారు. ఈమేరకు బుదవారం మండలంలోని తామరం సచివాలయం పరిదిలో ఇబిసి నేస్తం పథకం ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న సందర్భంగా ఆయనకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి చిత్రపటానికి తామరం మహిళలు హరిబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల వైస్.ఎంపిపి రుత్తల లక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ వైఎస్సార్‌పార్టీ పాలనలో రాష్ట్రంలో అన్ని కులాలు వారికి అన్ని మతాలు వారికి సమాన ప్రాతిపధికన ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే చెందుతుంది అన్నారు. అగ్రకులాల్లో ఉన్న పేద మహిళలు ఎటువంటి ఇబ్బందులు పడకూడని వారికి ఆర్థిక చేయూత అందించాలన్న సకల్పంతోనే ఇబిసి నేస్తం పేరుతో వారికి నగదు పోత్సాహం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహరెడ్డి అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్.ఎంపిపి లక్ష్మి మాట్లాడుతూ అన్ని వర్గాల అక్కా చెల్లమ్ములను తన సొంత ఆడపడుచులుగా చూసుకునే అందరి అన్న జగన్మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో తామరం చెందిన ఇబిసి అబ్ధిదార మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ బ్రేకర్ ప్రారంభం

గోపాలపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



వేసవి ఎద్దడి తీవ్రతను దృష్టిలో వుంచుకుని వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన బ్రేకర్‌ను ఎపిఇపిడిసిఎల్ సూపరిం టెండెంట్ ఇంజనీర్ ఎల్.మహీంద్రనాథ్ బుధవారం ప్రారంభించారు. గోపాలపట్నం టౌన్ పరిధి కొత్తపాలెం 33/11 కెవి సబ్‌స్టేషన్‌లో 10 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన బ్రేకర్‌ను ప్రారంభించిన సంధర్భంగా మహీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి తీవ్రరూపం దాల్చిందని, అలాగే రానున్న రోజుల్లో ఎండలు మరింతగా పెరగనున్న దృష్ట్యా విద్యుత్ వినియోగం ఎక్కువగా వుంటుందన్నారు. దీన్ని దృష్టిలో వుంచుకుని ప్రత్యేకంగా బ్రేకర్‌ను ఏర్పాటు చేశామన్నారు. దీంతో కొత్తపాలెం, పాతగోపాలపట్నం, చంద్రనగర్, యల్లపువానిపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు అవకాశముంటుందన్నారు. కార్యక్రమంలో ఇఇలు పోలాకి శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, డిప్యూటి ఇఇ ఆర్.రామునాయుడు, ఎఇఇ జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకళావేదికలో డా.బాబ్జీకి సత్కారం

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



తిరుపతిలో ఇటీవల నిర్వహించిన సాహిత్య బ్రహోత్సవాల్లో భాగంగా విశాఖకు చెందిన తెలుగు అధ్యాపకుడు మాజీ ప్రిన్సిపాల్ డా.రఘుపాత్రుని గణేశ్వర బాబ్జిని ఘనంగా సత్కరించారు. తెలుగు భాష ఔనత్యానికి భాషాభివృద్ధికి సహకరిస్తున్న ఆయనను కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు సత్కరించారు ఈసన్మాన కార్యక్రమంలో హరి సర్వోత్తమ నాయుడు, రమావతి, కత్తిమండ ప్రతాప్ తదితరులు పాల్గొని దుస్సాలతో సత్కరించి జ్ఞాపిక సర్టిఫికేట్ ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్రకు చెందిన కడలి ప్రకాశరావు, తెప్పల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. బాబ్జి అవార్డును సాధించడం పట్ల సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, పలువురు శిష్టకరణ సంఘ నాయకులు ఆయనను అభినందించారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో 132వ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు భారత రాజా ్యంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాన్ని అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఘనంగా నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు బొడ్డ కళా ్యణరావు, ప్రధాన కార్యదర్శి జే వి ప్రభాకర్ తెలిపారు. నగరంలోని బుల్లయ్య కాలేజీ సమీపాన గల అంబేద్కర్ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడు కుందాం అనే పిలుపుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 14న ఉదయం ఎల్ఐసి వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుకు పూలమాలలు వేసి నివాళు అర్పించనున్నామని చెప్పారు. తిరిగి ప్రాంగణం లోనెలకొని ఉన్న గ్రంధాలయ నివాళులర్పించనున్నామని చెప్పారు. అదే రోజు సాయంత్రం డాబాగార్డెన్స్ లో అంబేద్కర్ విగ్రహం నుంచి సాయంత్రం 4గంటలకు ప్రదర్శన ప్రారంభమై అంబేద్కర్ భవన్ వరకు కొనసాగుతుందన్నారు. సాయంత్రం అంబేద్కర్ భవన్ లో జయంతి మహాసభను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం దేశ అబివృద్ధికి మూలధారవుతుంటే ఆ రాజ్యాంగాన్ని మార్చివేసే కుట్ర సాగుతుందని దేశ సంపద ను కార్పొరేటర్ కంపెనీలకు అప్పగించే విధానం కొనసాగుతుందన్నారు. ఈకార ్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు కళ్యాణ్‌రావు, జే వీ ప్రభాకర్, కోశాధికారి జి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గురుమూర్తి, కడితి సాధు సహాయకార ్యదర్శులు పి రాంబాబు, బి గౌతంబాబు, సభ్యులు సరస్వతి తాడికాంతారావు, ఎన్ శ్రీనివాసరావు, పెద్ది నాయుడు అచ్చంనాయుడు పి చిరంజీవి, అలమండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనాలో అత్యవసర సాహసోపేత వైద్య చికిత్సలు అందించిన పాడేరు ఆర్ఎంపి డాక్టర్ దాసరి పాములు ప్రసాద్‌కు డాక్టరేట్ అవార్డు

### అవార్డు ప్రదానం చేసిన కేంద్ర మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ

పాడేరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త



దేశంలో.. రాష్ట్రంలో.. గిరిజన ప్రాంతాల్లో కరోనా విజృంభిస్తూ గిరిజనుల ప్రాణాలు పోతున్న సమయంలో మేము ఉన్నామంటూ ప్రాణాలకు తెగించి సాహసోపేత అత్యవసర వైద్య సేవలు అందిస్తూ కరోనా ప్రభావిత సమయంలో కరోనా రోగులకు ప్రధమ చికిత్సలు చేస్తూ కరోనా వ్యాప్తి చెందకుండా ఉత్తమ సేవలు అందించిన అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో పాడేరులో ప్రధమ వైద్య చికిత్స కేంద్రం నిర్వహిస్తున్న ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ దాసరి పాములు(ప్రసాద్) సేవలను కేంద్ర మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఉత్తమ వైద్యులుగా గుర్తించి ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డు-2023 ప్రకటించారు. కరోనాలో ఉత్తమ సాహసోపేత వైద్యం కరోనా రోగులకు అందిస్తూ అందరి మన్ననలు పొందిన కరోనా వ్యాధి ప్రబలకుండా సేవలించిన సందర్భంగా 'వరల్డ్ హెల్త్‌డే'సందర్భంగా ఈనెల 7వ తేదీ (శుక్రవారం) న్యూఢిల్లీ కేంద్ర మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్ అవార్డును సంస్థ ప్రతినిధులు చేతుల మీదుగా పాడేరుకు చెందిన డాక్టర్ దాసరి పాములు(ప్రసాద్) అందుకున్నారు. కరోనా సమయంలో ఉచిత వైద్యశిబిరాలను, ఉచిత రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి కరోనా వ్యాప్తి చెందకుండా అత్యవసర వైద్య సేవలు అందిస్తూ సాహసోపేత వైద్య చికిత్సలు చేసిన డాక్టర్ దాసరి పాములు(ప్రసాద్) కేంద్ర సంస్థ గైరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డు పొందిన డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ కరోనా సమయంలో జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షే సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను, ఉచిత రక్తదాన శిబిరాను ఏర్పాటు చేశామని తమ వంతుగా కరోనా కట్టడికి సహకరించడంతో మా సేవలను గుర్తించి మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేయడం చాలా సంతోషంగా ఉందని గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన డాక్టర్ దాసరి పాములు(ప్రసాద్) పేర్కొన్నారు.




## ప్రశాంతతకు మారుపేరు విశాఖనగరం

### కొత్త సిపి త్రివిక్రమ్ వర్మ

### సింహాద్రినాథుని దర్శించుకున్న కొత్త సిపి

సింహాచలం, ప్రభాతవార్త



విశాఖపట్నం కొత్త సిపి త్రివిక్రమ్ వర్మ బుధవారం శ్రీవరహలక్ష్మి నృసింహస్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. వీరికి ఆలయ ఎఇఓ శ్రీనివాసారావు ఆలయ మర్యాదలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్వీరచనము, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సి.పి. విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నం ఎంతో ప్రశాంతమైన నగరమని ఆ ప్రశాంతతను కాపాడతామని నగర పోలీసు కమిషనర్ త్రివిక్రమ్ వర్మ అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఉదయమే బాధ్యతలు తీసుకున్నానని చెప్పారు. 2015-16లో డిసిపిగా విశాఖలో పనిచేసిన అనుభవాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. నగరంపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. నగర పరిధిలో ఉన్న అన్ని డిపార్ట్‌మెంట్స్ చర్చించి ట్రాఫిక్ సమస్య పరిష్కరానికి కృషి చేస్తానని చెప్పారు. గంజాయిపై ప్రత్యేక దృష్టికి పెట్టనున్నట్లు వెల్లడించారు. రౌడీషీటర్లకు సంబంధించి అన్ని పోలీస్ స్టేషన్లు పరిధిలో సమాచారాన్ని బట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

## జగనన్న మా భవిష్యత్‌లో నిరసన తెలిపిన రైతులు, మహిళలు

సింహాచలం ప్రభాతవార్త



98వ వార్డు పాత అడవివరంలో బుధవారం జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంలో నిర్వహిస్తున్న నాయకులను, స్థానికులు మహిళలు, వైఎస్సార్ నాయకులు అడ్డగించారు. పంచగ్రామాలు భూసమస్య మాటలకే పరిమితం అయింది. పరిష్కార దిశగా లేదు అని నిలదీశారు. పంచగ్రామలు భూసమస్య, బిఆర్‌టిఎస్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి అయిన తరువాత పాత అడవివరంలో ప్రాంతం ప్రచారము చేసుకోండి. మహిళలు స్థానికలు నినాదాలు చేశారు. వైఎస్సార్ పార్టీ నాయకులు ఎంత సిర్ధిచెప్పిన వినలేదు. చేసింది ఏమి లేక నాయకులు వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టి వార్డు అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, పీతలు అప్పలరాజు, లంక సత్తిబాబు, మదురెడ్డి, లండ రమణ, మజ్జి ధర్మ, లండ భాస్కర్, బోట్ట శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న సేవలకు నూతన వస్త్రాలు

సింహాచలం, ప్రభాతవార్త



సింహచలేశుని ఆలయంలో బోయిలుగా పనిచేస్తున్న వారికి అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యుడు, జాతీయ జర్నలిస్టుల ఫోరం, అద్యక్షుడు గంట్ల శ్రీనుబాబు వస్త్రాలు అందించాడు. సింహాద్రినాదుని పల్లకి సేవల్లో తరిస్తున్న వారందరూ తెల్లని వస్త్రాలతో నిత్యనూతనంగా కళకళలాడాలన్న ఉద్దేశంతో వారికి పంచె, చొక్కా కండువాలు అందజేశారు. బుధవారం స్వామివారి దర్శనానికి వచ్చిన శ్రీనుబాబు దేవస్థానం అధికారలతో కలిసి బోయిలకు వస్త్రాలు అందించారు. ప్రతియేటా తమకు నూతన వస్త్రాలు అందిస్తున్న శ్రీనుబాబుకు ధన్యవాదాలంటూ బోయిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్ సివిరామన్ యంగ్‌జీనియస్ అవార్డుకు ఎంపికైన శ్రీప్రకాష్ విద్యార్థిని హంసిని

పాయకరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో 7వ తరగతి చదువుతున్న ఎం.హంసినికి ఈ ఏడాది ఫిబ్రవరి 4వ తేదీన సుచిరిండియా ఫౌండేషన్ వారిచే దేశవ్యాప్తంగా నిర్వహించిన 11వ నేషనల్ ఒలింపియాడ్ పోటీలనందు జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం సాధించి సర్‌సివిరామన్ యంగ్‌జీనియస్ అవార్డుకు ఎంపికైందని శ్రీప్రకాష్ విద్యానికేతన్ వైస్‌ప్రిన్సిపాల్ ఎంఅపర్ణ తెలియజేశారు. ఈ విద్యార్థిని ఈనెల 16వ తేదీన తెలంగాణా రాష్ట్రంలో నాంపల్లిలో రవీంద్రభారతీ ఆడిటోరియంనందు జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు తీసుకోనున్నట్టు ఆమె తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థిని హంసినికి విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవివిఎస్‌మూర్తి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు అభినందించారు.

## లారీ ఢీకొన్న సంఘటనలో ఒకరి మృతి

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



అదుపుతప్పిన లారీ ఒక వ్యక్తిని ఢీకొట్టడంతో ఆ వ్యక్తి దారుణంగా మృతిచెందాడు. బుధవారం పాయకరావుపేట మండలం నామవరం జాతీయ రహదారి టీటైం ప్రాంతం వద్ద ఆ గ్రామానికి చెందిన ఇసరపు సూర్యారావు నిలబడి ఉండగా ఇంతలో అదుపుతప్పిన లారీ ఎదురుగా ఉన్న కారును ఢీకొట్టి సూర్యారావుపైకి దూసుకువెళ్ళింది. ఈ సంఘటనలో సూర్యారావు తలభాగం పూర్తిగా నుజ్జు అయిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు సోదరుడు తాతారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎడిషనల్ ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలియజేశారు.

## నేడే ప్రారంభం... రూ. 61.80 లక్షలతో గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాలు

పాయకరావుపేట. ఏప్రిల్ 12 ప్రభాతవార్త



స్థానిక మండల కాంప్లెక్సు ఆవరణలో రూ. 61.80 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు గురువారం ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. సచివాలయాలు ప్రభుత్వ నిధులతో నిర్మించాలని పాయకరావుపేటలో అనేకప్రాంతాలలో సచివాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. వీటిలో అత్యంత శరవేగంగా మండల కాంప్లెక్సు ఆవరణలో మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ గూటూరుశ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రామసచివాలయం, రైతు భరోసా కేంద్రాల నిర్మాణం పూర్తయ్యాయి. గ్రామ సచివాలయం రూ 40 లక్షల వ్యయంతో నిర్మించగా రైతు భరోసా కేంద్రం రూ21.80 లక్షలతో నిర్మించారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతులమీదుగా వీటిని గురువారం ప్రారంభించనున్నారు.

## కష్టమంటే కరిగిపోతాం.. ఆపదంటే ఆదుకుంటాం..

### అగ్నిబాధితులకు సాయమందించిన ఎంవివి, టిడిపి నేతలు

కొయ్యూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



కష్టమంటేచాలు కరిగిపోతా మంటూ, ఆపదంటే చాలు చేతనైనంతమేర ఆదుకుంటామంటూ ఆ టీంసభ్యులు మరోసారి రుజువు చేశారు. జిసిసి మాజీచైర్మన్, టిడిపినేత ఎంవివిప్రసాద్, టిడిపి నేతలు దుచ్చరిచిట్టిబాబు, లోతా భీమరాజు, అనిశెట్టి చిరంజీవి తదితర టిడిపిటీం సభ్యులు రాజకీయాలకతీతంగా మండలంలోనేకాక మండల పరిధి దాటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. కోవిడ్19 సమయంలోనూ ఈ టీం సభ్యులు చేసిన సేవలు మరలేనివి. అలాగే ఎవరికైనా, ఎక్కడైనా ఆపదకలిగినా, ఆసపత్రుల్లో ఎవరైనా రోగులు కష్టంలోఉన్నా ఈ టీం సభ్యులు ఇట్టే వాలిపోయి చేతనైనంత సాయంచేయడం పరిపాటే. ఇందులో భాగంగా ఇటీవల మండలంలోని పెదమాకవరం పంచాయితీ, గానుగుల గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లుకాలిపోయిన కుటుంబాలకు బుధవారం ఈ టీంసభ్యులు నిత్యావసరసరుకులు, దుస్తులు, కొంత ఆర్థికసాయమందించి మరోసారి తమ మానవతా, సేవా దృక్పధాన్ని చాటుకున్నారు. ఈ సంధర్భంగా టిడిపినేతలు మాట్లాడుతూ విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంబవించినందున బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆమెకామే సాటి.. ఆమెకెవరూ లేరు పోటీ

### పార్టీ కార్యక్రమాల నిర్వహణలో దిట్ట గిడ్డి ఈశ్వరికి ఘనసన్మానం

కొయ్యూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



'బాదుడే బాదుడు', 'ఇదేంఖర్మ రాష్ట్రానికి'వంటి పార్టీకార్యక్రమాల నిర్వహణలో రాష్ట్రంలోనే మూడో స్థానం దక్కించుకోవడంతోపాటు, కొయ్యూరు మండలాన్ని టాప్‌టెన్‌లో నిలబెట్టడానికి కారణమైన మాజీఎమ్మెల్యే, పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరిని బుధవారం మండల టిడిపినేతలు ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలోనే పాడేరు టిడిపినేతలకు గుర్తింపురావడానికి గిడ్డిఈశ్వరి చేసిన ఎనలేని కృషి, తపన, పట్టుదలే ఆకరణమని కొనియాడారు. అటుపై డౌనూరు, మూలపేట పంచాయితీల్లో ఇందేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించగా ఇందులో మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి పాల్గొని ఇలా అన్నారు. రాష్ట్రంలో పాడేరు మూడోస్థానాన్ని దక్కించుకోవడానికి అసలు కారణం సమిష్టికృషేనన్నారు. ముమ్ముందు మరింత కష్టపడితే మొదటిస్థానాన్ని దక్కించుకోవచ్చునని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాడేరులోనూ, రాష్ట్రంలోనూ టిడిపి జెండాను ఎగురవేయ వచ్చునన్నారు. వైసిపి హయాంలో రాష్ట్రంలో అభివృద్ధిలో వెనబడిపోయిందని, జగనన్నే మా భవిష్యత్ అని ప్రజలు చెప్పుకోవాలితప్పా, నేతలు చేతికి సంచులు తగిలించుకుని, ఇంటింటికి స్టిక్కర్లు అంటించడమేమిటని వ్యంగ్యంగా విమర్శించారు. జిఓనెం.3ని రద్దు చేయడంతోనూ, బోయవాల్మీకిలను ఎస్టీజాబితాలో చేర్చడంతోనూ గిరిజనులకు వైసిపిప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, తోట దొరబాబు, కొర్రురామమూర్తి, ఉల్లివెంకటేశ్వర్లు, బోనంగి సత్యవతి, గర్రెంగిరాజేశ్వరి, ఏలూరిరత్నం, కొర్రు పుల్లయ్య, పొటుకూరిసన్యాసిరావు, వరలక్ష్మి, పుష్ప లత, వజ్రపురమణ, జంపా వెంకటరమణ, బూత్ కన్వీనర్లు, సేవామిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.13.92 కోట్లతో వేపగుంట, పినగాడి రహదారికి శంకుస్థాపన

పెందుర్తి ప్రభాతవార్త



వేపగుంట నుండి పినగాడి రహదారికి సుమారు 13.92 కోట్లు రూపాయలు నిధులతో రహదారి నిర్మాణం గాను బుధవారం గుడివాడ అమర్‌నాథ్ శంకుస్థాపన చేశారు. స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి, అదీప్‌రాజ్ ఇటివల అసెంబ్లీ సమావేశంలో లేవనెత్తిన అంశాలలో ఒక్కటైన ఈ రహదారి గత చాలాకాలంగా అపరిష్కృత సమస్యగా ఉంది. ఈనాటికి మోక్షం కలిగినందుకు స్థానికలు వాహన చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం మంత్రి అమర్‌నాథ్ ఎమ్.ఎల్.ఎ అదీప్‌రాజ్ మీడియాతో మాట్లాడుతూ సబ్బవరం, చోడవరం, దేవరపల్లి, పాడేరు, సహ ఇతర ప్రాంతాలకు వెళ్ళె వారు ఎక్కువగా వేపగుంట, పినగాడి మార్గం గుండా ప్రయాణం చేస్తుంటారు అని కొన్ని అనివార్య కారణాలు వలన రోడ్లు పునఃనిర్మాణం ఆలస్యం అయిందని, వీలైనంత త్వరితిగతిన రహదారి నిర్మించి అందరికి అందుబాటులోకి తేనున్నామని అన్నారు. అందుకు గాను జరగనున్న రోడ్డు విస్తారణ పనులకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైరామ్, ఆదిరెడ్డి మురళీ, ఫాకస్ చైర్మన్ గోర్ల రామనాయుడు తదితరలు పాల్గొన్నారు.

## మళ్లీ మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలని ప్రజల కోరిక

జగదాంబ, ఏప్రిల్ 12,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఇంటింటా ప్రజా మద్దతులో భాగంగా దక్షిణ నియోజకవర్గం 37వ వార్డు కార్పొరేటర్ చెన్నజానకీరామ్ ఆధ్వర్యంలో పెయిన్‌దొరపేట సచివాలయం 185 క్లస్టర్ 2 పరిధిలో కన్వీనర్స్,గృహసారధులు వాలెంటర్స్ తో 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమం ఎపిటూరిజం డైరక్టర్, కన్వీనర్ రెయ్యి రేవతిడేవిడ్‌రాజు నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్ళి వారి అవసరాలను అడిగి తెల్సుకున్నారు. మళ్ళీ మళ్ళీ జగనన్న ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గృహసారధులు కాకర మహాలక్ష్మి, బి.రాజు, బుజ్జి, వాలంటీర్స్ వెంకటలక్ష్మి, భవాని, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో దామా సుబ్బారావు

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా బుధవారం గాజువాక లోని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు 86వ వార్డు లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి జగనన్న పాలనలో జరుగుతున్న మంచి గురించి తెలుసుకుని, జగనన్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ప్రజల అందరి వద్ద నుంచి జగనన్నే మా కు మంచి చేస్తున్నారని మంచి స్పందన లభిస్తుందని అన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి చేరిన బిజెపి నాయకులు

5వ పేజీ తరువాయి

ఇస్నార్తి పల్లా చలపతి సీనియర్ మహిళ నాయకురాలు, పల్లా లక్ష్మి ఒమ్మి వెంకట అప్పారావు, పాల శ్రీనివాస్ బొత్తా రాజు తదితర నాయకులు 100 మంది కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి ఆహ్వానించడం జరిగింది. సందర్భంగా పార్టీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అన్నీ శుభపరిణామాలే జరుగుతున్నాయని అన్నారు ప్రజల్లో మార్పు కూడా కనిపిస్తుందని ఈ సమయంలో పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ విజయానికి అభివృద్ధికి దోహదపడిన ప్రతి ఒక్క కార్యకర్తను కూడా చంద్రబాబు నాయుడు గుర్తిస్తారని భరోసా ఇచ్చారు. సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రం నుంచి మొట్టమొదటి గెలిచే స్థానం దక్షిణ నియోజకవర్గమే అవుతుందని అది చంద్రబాబు నాయుడికి గిఫ్ట్‌గా ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఉరుకూటి గణేష్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

5వ పేజీ తరువాయి

నెలకొల్పడం జరిగిందన్నారు. అలాగే ప్రతి ఇంటికి ఒక ఫ్యామిలీ డాక్టర్‌ను ఏర్పాటు చేసి 63 రకాల వైద్య పరీక్షలు ఇంటివద్ద చేస్తున్నట్లు తెలిపారు. గైనకాలజిస్ట్, ఫిజిషియన్, ఈ ఎన్ టి కు సంబంధించిన ప్రత్యేక డాక్టర్లను నియమించడం జరిగింది. వీరు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో సామాజిక భవనం నిర్మాణం చేయమని స్థానిక నాయకులు మంత్రిని కోరగా దీనికి సానుకూలంగా స్పందిస్తూ సిఎస్ఆర్ నిధులతో 10 లక్షల రూపాయల వ్యయంతో మూడు నెలల్లో సామాజిక భవననిర్మాణం పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ప్రజలు పెద్దఎత్తున జై కొట్టారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ గతంలో ఎక్కడో ఉన్న పెద్ద ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకునే వారిని మన జగనన్న ప్రభుత్వంలో అన్ని పరీక్షలు ఇంటి వద్ద ఫ్యామిలీ వైద్యులు సహకారంతో చేయించడం జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలు చిన్న చిన్న రోగాలకు వెళ్లి వేలకు వేలు ఖర్చు పెడుతున్నారని ఇకపై వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో అన్ని పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు.

**అనకాపల్లి ప్రాంతానికి జీవీఎంసీ పెద్ద స్వీపింగ్ మిషన్ కేటాయింపు:**

అనకాపల్లి జోన్‌కు 15వ ఆర్థిక సంఘం నిధులతో 95 లక్షల వ్యయంతో పెద్ద స్వీపింగ్ మిషన్ మంత్రి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి జోన్ పరిధిలోని ప్రధాన రహదారి లో రోడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ పెద్ద స్వీపింగ్ మిషన్ కేటాయించడమైనదని ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నగర సుందరీకరణలో భాగంగా అనకాపల్లి జోన్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పారిశుద్ధ్యం మెరుగు పెంపకం ద్వారం నుండి విద్యుత్ మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎమ్ సునీత, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు జాజుల ప్రసన్నలక్ష్మి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దాడి రత్నాకర్, వైఎస్ఆర్‌సీపీ పట్టణ అధ్యక్షుడు జానకిరామ్, అనకాపల్లి డి సి ఎం హెచ్ ఓ హేమంత్, జోనల్ కమిషనర్ వెంకటరమణ, ప్రధాన వైద్యులు రామమూర్తి, రత్నకుమారి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పలకరపు, యువజన విభాగం అధ్యక్షుడు జే రమేష్, 84వ వార్డు ఇంచార్జ్ రాఘవ, వైఎస్సార్సీపీ స్థానిక నాయకులు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ఆశల అమలు దిశగా జగన్ ప్రభుత్వం

5వ పేజీ తరువాయి

అమలు చేస్తున్నామని సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారనిచెప్పారు. వైయస్సార్ ఇబిసి నేస్తం ద్వారా అగ్రవర్ణాల్లోని పేద అక్కచెల్లెమ్మల ఖాతాల్లో బుధవారం సిఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి నగదు జమచేశారన్నారు. ఈ పథకంలో 4,39,068 మంది లబ్ధిదారులకు గాను రూ.659 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

**ప్రతి రాష్ట్రంలోను జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయాలి**

క్రిమినల్ కేసులలో దోషులకు శిక్షపడేలా చేయడంలో ఫోరెన్సిక్ విచారణకీలకపాత్ర పోషిస్తుందని విజయ సాయిరెడ్డి అన్నారు. ఫోరెన్సిక్ నివేదికలు ప్రతి నేరానికి సంబంధించిన అన్ని కోణాల నుండి దర్యాప్తు చేయడంలో ఫోరెన్సిక్ రిపోర్టులు ఎంతగానో సహాయపడతాయని తెలిపారు. ప్రతి రాష్ట్రంలోను అత్యాధునిక వాంగులతో జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ఏర్పాటుకు కేంద్రం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## భోగాపురంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

5వ పేజీ తరువాయి


పార్టీ అధ్యక్షులు, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజామద్దతు కోరి అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లు వారి అనుమతితో వారింటి ముంగిట అతికించారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మే 5న ప్రతిభ క్రీడా, సాంస్కృతిక సంస్థ 23వ వార్షికోత్సవ సంబరాలు

జగదాంబ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ప్రతిభ, క్రీడా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు పట్టాభిషేకం–2023 పేరిట 23వ వార్షికోత్సవ సంబరాలను కళామిత్ర సేవకులు వి.వి.జగన్నాథరావు పర్యవేక్షణ కళాప్రాంగణంలో మే 21వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంస్థవ్యవస్థాపకుడు ఆదిరాజు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలు కలిపి వివిధ కళారూపాలతో నిష్ణాతులైన వారికి వివిధ అవార్డులు ప్రదానం చేస్తామని, దీనిలో భాగంగా ప్రతిభ ఆధ్యాత్మిక,విద్యారత్న, సేవారత్న, నటరత్న (నాటకరంగం) నృత్య రత్న (నృత్య రంగం) సాహిత్యరత్న, క్రీడారత్న, ప్రతిభ ఆధ్యాత్మిక సేవా రత్న అవార్డులను కళాకారులకు ప్రదానంచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు, సినీ ప్రముఖులు పాల్గొంటారని ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రతిభావంతులయిన వారు మీ రంగాలలో సాధించిన విజయాలు, పేపర్‌కటింగ్స్ (జెరాక్స్)2 పాస్‌పోర్ట్‌సైజు ఫోటోలతో కూడిన మీ బయోడేటాలను రెవెన్యూకాలనీ, మిథిలాపురం వుడాకాలనీ, మధురవాడ,విశాఖ మే 5వ తేదీ లోపల పంపాలని ఇతర వివరాలకు సెల్: 8106778611లో సంప్రదించాలని కోరారు.

## సింహాద్రి ఎన్టీపీసికి పర్యావరణ అవార్డు



పరవాడ, ఏప్రిల్13, ప్రభాతవార్త

సింహాద్రి ఎన్టీపీసి పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషికి ఎక్సలెన్స్ కేటగిరిలో అవార్డుకు ఎంపిక అయ్యిందని ఎన్టీపీసి పిఆర్ఓ మల్లయ్య తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ సింహాద్రి ఎన్టీపీసి పర్యావరణ పరిరక్షణకు అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంభించడం ద్వారా చట్టబద్ధమైన సంస్థల ఆదేశాలను పాటించడంతో ఈఅవార్డు లభించిందని తెలిపారు. ఈనెల 11వ తేదిన గోవాలో సిడిఈ డిలో జరిగిన ఆక్విస్ ఇండియా గ్రీన్ లీఫ్ అవార్డు వేదిక ద్వారా ఈఅవార్డును ప్రధానం చేసారని తెలిపారు. ఈఅవార్డును జీఈయం సంజయ్‌కుమార్ సిన్హాఏయం వి విజయన్‌లు అందుకున్నారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక ఐటిపి శాఖ సహకారంతో ప్రతి సంవత్సరం 40 వేల మొక్కలను నాటుతున్నామని వీటి సంరక్షణ భాధ్యత ఎన్టీపీసి శాఖ చూడడంతో పర్యావరణ పరిరక్షణ ఎన్టీపీసికి కట్టుబడి ఉందని అన్నారు.

## చింతలవీధి సచివాలయం తనిఖీ చేసిన డిజిపిఓ

పాడేరు, ఏప్రిల్12, ప్రభాతవార్త



గ్రామ సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామ పంచాయితీ అధికారి టి కొండలరావు అన్నారు. బుధవారం పాడేరు మండలం చింతలవీధి గ్రామ సచివాలయంను అఖస్మికంగా డిజిపిఓ కొండలరావు తనిఖీ చేసారు. ఈసందర్భంగా అక్కడి సచివాలయ రికార్డులు తనిఖీ చేసారు. సిబ్బంది హాజరు సక్రమంగా ఉండడంతోను ఈ సర్వీసెస్ ప్రజలకు అందుతున్న తీరుపై డిడిఓ కార్యదర్శి కృష్ణారావును, అక్కడి సిబ్బందిని అభినందించారు.గ్రామంలో పారిశుద్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు పనితీరు సక్రమంగా ఉండాలని వీటిపై నిరంతరం పంచాయితీ, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని అన్నారు.కార్యాలయం పనిరోజుల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5గంటల వరకు ప్రత్యేకంగా స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వినతులు తీసుకుని వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.

## లబ్ధిదారులకు మేయర్ చేతుల మీదుగా పట్టాలు పంపిణీ


ఆరిలోవ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పెదగదిలి మేయర్ క్యాంప్ ఆఫీసులో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం కింద ఒన్ టైం సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై ఆమె చేతుల మీదుగా 39 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4864 మందికి ఈబిసి నేస్తం

### -రూ.7.29 కోట్లచెక్కును అందచేసిన కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

అనకాపల్లి, ఏప్రిల్ 12,ప్రభాతవార్త



జిల్లాలో ఆర్థికంగా వెనుకబడినఅగ్రవర్ణాలకు చెందిన 45 నుంచి 60 సంవత్సరాల వయసుగల మహిళలకు రెండోవిడత ఈబిసి నేస్తం విడుదలచేసారు. ఈ పథకంలో భాగంగా ఒకొక్కరికి రూ.15 వేలు చొప్పున 4,864 మందికి రూ.7.29 లక్షల చెక్కును జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అందచేసారు. నర్సీపట్నంలో ప్రైవేట్‌ఫంక్షన్ హాల్లో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో రెండో విడత ఈబిసినేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. బటన్‌నొక్కి మహిళల ఖాతాల్లో నగదు జమ చేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించిన అనంతరం, మహిళలకు జిల్లాకలెక్టర్ చెక్కును అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జయరాం, జిల్లా బిసి కార్పొరేషన్, ఇడి జి.పెంటోజీరావు, బిసిసంక్షేమ శాఖ డిడి జి.రాజేశ్వరి, రాష్ట్ర మత్స్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలా గురువులు, ఎంపిపి ఎస్.రాజేశ్వరి, ఎంపిడిఓ జయమాధవి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ పిఓగా బాధ్యతలు స్వీకరించిన అభిషేక్

### గిరిజన ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తా : నూతన ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు ఏప్రిల్ 12,ప్రభాతవార్త

ఐటిడిఏ నూతన ప్రాజెక్టు అధికారిగా వి.అభిషేక్ బుధవారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకర్ రావు, ఎం.వేంకటేశ్వరరావు, పరిపాలనాధి కారి హేమలత పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఐటిడిఏ కార్యాలయం అధికారులు, సిబ్బంది నూతన పిఓకు బోకెలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, పి.హెచ్.ఓ అశోక్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డివిఆర్ ఎం.రాజు, కేర్ అధికారి సుబ్రహ్మణ్యం, డిఆర్‌డిఏ పిడి మురళి, ఎస్‌డిసి శర్మ, పలువురు తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా గిరిజనులకు సేవలు**

అనంతరం స్థానిక విలేఖరులతో నూతన పీఓ అభిషేక్ మాట్లాడుతూ ప్రభుత్వం తనమీద ఉంచిన నమ్మకానికి అనుగుణంగా గిరిజనులకు ఉత్తమ సేవలందిస్తానని చెప్పారు. రెండు సంవత్సరాలుగా ఏజెన్సీలో సేవలందిస్తున్నానని చెప్పారు. గిరిజన ప్రాంతంపై అవగాహన ఉందని అన్నారు. అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తనమీద నమ్మకంతో పిఓ బాధ్యతలు అప్పగించారని ఆమేరకు గిరిజనాభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తానన్నారు. అంతక ముందు ఐటిడిఏ గార్డెన్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా ఎస్పీగా తుహిన్ సిన్హా బాధ్యతల స్వీకరణ

### గంజాయి సాగు నిర్మూలనకు కృషి -మావోయిస్టుల నియంత్రణ పెద్ద ఛాలెంజ్ తీసుకుంటా : అల్లూరి జిల్లా ఎస్పీగా తుహిన్

పాడేరు,ఏప్రిల్ 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్.పి)గా నియమితులైన తుహిన్ సిన్హా బుధవారం మధ్యాహ్నం పాడేరు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈయన 2017 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందినవారు. గత పది నెలలుగా పాడేరులోని ఎస్పీ కార్యాలయంలోనే అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా విధులు నిర్వహిస్తున్నారు. పదోన్నతిపై జిల్లా ఎస్పీగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లాలోని పలువురు పోలీస్ అధికారులు ఎస్పీ కార్యాలయం సిబ్బంది తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ లాంచనాలతో ఆయనకు స్వాగత సత్కారాలు చేశారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా జిల్లా కేంద్రం విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఎస్పీగా తాను నియమితులై బాధ్యతలు స్వీకరించినందుకు సంతోషంగా ఉందన్నారు. తాను మొదటి పోస్టింగ్ విశాఖపట్నం గ్రేహౌండ్స్ అసిస్టెంట్ కమాండర్.. ఆ తర్వాత నర్సీపట్నం ఏఎస్పీగా కర్నూల్లో అడిషనల్ ఎస్పీ (ఎస్ఈబీ)గా విధులు నిర్వర్తించానని ఎస్పీ తెలిపారు. అల్లూరి ఏజెన్సీలో ప్రధాన సమస్యలపై తాను దృష్టి సారిస్తానని, గంజాయి సాగు నిర్మూలనకు కృషి జరిపి దీన్ని సాగు చేసే రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టే విధంగా చైతన్యపరిచే వారికి అన్ని విధాలా తోడ్పాటు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఏజెన్సీలో మావోయిస్టుల కార్యకలాపాల నియంత్రణ పెద్ద ఛాలెంజ్, నియంత్రించేందుకు గతంలో పనిచేసిన అధికారుల మాదిరిగానే ఆపరేషన్ నిర్వహించి అదే పంథాను తాను కొనసాగిస్తానని ఆయన వెల్లడించారు. దానిలో భాగంగానే ప్రతిరోజు సీఆర్పీఎఫ్ గ్రేహౌండ్స్ బలగాలతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం ఏవోబిలో మావోయిస్టు కదలికలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో పాడేరు, అరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు సుధాకర్, రుద్రశేఖర్ పలువురు సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్పీ కార్యాలయం ఏవో, సూపరింటెండెంట్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## టిడిపి నుంచి వైసీపీలో చేరిన ఎల్బీ పట్నం కార్యకర్తలు

మాడుగుల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలంలోని లింగ భూపాలపట్నం (ఎల్‌బి పట్నం) గ్రామానికి చెందిన గండి తాతబాబు, బండారు నారాయణ మూర్తితో సహా 50 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్సార్ సిపిలో చేరారు. వీరంతా లింగ భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వెంకట రమణమ్మ ఆధ్వర్యంలో బుధవారం దేవరాపల్లి మండలం తారువ గ్రామంలోని ఉప ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో పార్టీలో వారికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చేరగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నూతనంగా చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులందరికీ పథకాలు మంజూరు చేస్తున్న సిఎం జగన్ నాయకత్వానికి ఆకర్షితులై వైసిపిలో చేరమన్నారు. గతంలో పథకాల మంజూరుకు టిడిపి నాయకులు ముక్కుపిండి లంచాలు వసూలు చేసేవారని, సిఎం జగన్ మాత్రం వివక్షకు, లంచాలకు తావు లేకుండా అర్హులందరికీ నేరుగా పథకాల సొమ్మును ఖాతాలలో జామ చేస్తున్నారని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులు ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాల్గొని డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు నాయకత్వంలో గ్రామంలో పార్టీ విజయానికి తామంత కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా విప్లవాత్మక పాలన సాగిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని నూతనంగా చేరిన కార్యకర్తలకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జై జగన్.. జై బూడి అంటూ నినాదాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కురాచ సత్యనారాయణ, బండారు పైడినాయుడు, రొంగలి తాతం నాయుడు, పోతల తాతం నాయుడు, మల్లేటి వెంకట రమణ తదితరుల పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు జరిపి ఎరువులు వాడకాన్ని తగ్గించండి

ఆనందపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

భూసార పరీక్షలు అనుసరించి ఎరువుల వాడకంను తగ్గించి నన్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి పేర్కొన్నారు. బుధవారం వేములవలస రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ ఉద్యాన సహాయకులకు, మండల డివిజన్ అధికార్లకు, జిల్లా స్థాయి మట్టి పరీక్ష శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో రైతులకు మట్టి నమూనా సేకరణ విధానాన్ని క్లుప్తంగా వివరించారు. ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం వుందన్నారు. భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి వ్యవసాయ గ్రామ సహాయకులు విధిగా క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాలు సేకరించాలని అదే విధంగా భూసారం పరిరక్షణలో ప్రతి రైతు కూడా భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెవికె కొండెంపుడి శాస్త్రవేత్తలు పాల్గొని భూసార పరీక్ష ప్రాముఖ్యతను వివరించారు. ఉద్యాయనశాఖ అధికారి మన్మధరావు, జిల్లా శిక్షణ అధికారి సి.హెచ్.సుబ్రమణ్యం, జిల్లాలోని ఎడిఎలు మాణిక్యాంబిక, దేవీ మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ప్రధాన రోడ్డు విస్తరణపై రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్

### ప్రధాన రోడ్డు విస్తరణ ప్రక్రియను వ్యతిరేకిస్తూ స్థానిక వ్యాపారస్తులు పిటీషన్ దాఖలు

నర్సీపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం రోడ్డు విస్తరణపై రిట్ పిటిషన్ నర్సీపట్నం టౌన్ నర్సీపట్నం ప్రధాన రోడ్డు విస్తరణపై రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలయింది. ప్రధాన రోడ్డు విస్తరణ ప్రక్రియను వ్యతిరేకిస్తూ స్థానిక వ్యాపారస్తులు రాష్ట్ర హైకోర్టులో రిట్ దాఖలు చేశారు. మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ద్వారా ఈ పిటిషన్‌పై వాదనలను వినిపించేందుకు పురపాలక సంఘం సిద్ధమవుతోంది. బుధవారం ఈ మేరకు ఎజెండాలో పొందుపరిచారు. ఈ ఎజెండా ద్వారానే రోడ్డు విస్తరణపై కోర్టులో పిటిషన్ దాఖలు అయినట్లు ప్రజలకు తేట తెల్లమైంది. రిట్ పిటీషన్ వేసిన వారిలో సయ్యద్ హుస్సేన్, జిఎస్ బంగారాజు, గ్రంధి నాగేశ్వరరావు, డా.సి.ఎస్ కుమార్, రావాడ రాము ఉన్నారు. రిట్ ఫిటీషన్ దాఖలు చేసిన వారిలో కౌన్సిల్ తరఫున వాదన వినిపించేందుకు పురపాలక సంఘం రూ.49 వేలు చెల్లించినట్లు ఏజెండాలో పొందుపరిచారు. బుధవారం కౌన్సిల్‌కు మున్సిపల్ అధికారులు ఈ ఎజెండాను అందించారు. ఎజెండాలో మున్సిపల్ చైర్‌పర్సన్ వైస్ చైర్మన్‌ల రాజీనామా అంశాలను చేర్చారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి దానిలో ఈ అంశాలపై చర్చించి నిర్ణయం తీసు కోవాల్సి అవసరం ఉంది. పట్టణంలో వ్యాపారస్తులు నోటీసులు పూర్తిస్థాయిలో అందుకున్నట్లయితే వ్యాపారస్తులు అందరూ ఇంకా రిట్ పిటీషన్ ఎక్కువమంది వేసే అవకాశాలు ఉన్నట్లు పట్టణంలో వినిపిస్తోంది.

## భూమిలోని పోషకాలు స్థాయిని బట్టి ఎరువుల వినియోగం


### జిల్లా వ్యవసాయి అధికారి ఎస్‌బిఎస్ నంద్

పాడేరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

భూమిలోని పోషకాలు స్థాయిని బట్టి ఎరువులను వినియోగిస్తే సాగు ఖర్చు తగ్గటమే కాకుండా అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయి అధికారి ఎస్‌బి ఎస్.నంద్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయి అధికారులకు, గ్రామా వ్యవసాయి సహాయకులకు నిర్వహించిన భూసార పరీక్షల అవగాహనా సదస్సులో నంద్ మాట్లాడుతూ పంట సాగులో పోషకాల యాజమాన్యం కీలకం అన్నారు. అందుకు అనుగుణంగా జిల్లాలో విస్తృత స్థాయి భూసార పరీక్షలు నిర్వహించడానికి వ్యవసాయిశాఖ కృషి చేస్తోందని అన్నారు. అందులో భాగంగా మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రానికి పంపిస్తున్నామన్నారు. పంటలను తరచూ పరిశీలించడం ద్వారా భూమిలో పోషక లోపాలను గుర్తించి రైతులకు తెలియజేయాలని, సేంద్రియ పంటల సాగును ప్రోత్సహిస్తూనే అవసరమైన పోషకాలను అందించి దిగుబడులు తగ్గకుండా చూడాలని కోరారు. వ్యవసాయి సలహా, సాంకేతిక కేంద్రం (ఏరువాక కేంద్రం) శాస్త్రవేత్తలు డా.జే.జగన్నాథం, డా.వెంకట్రావు, భూసార పరీక్షల నిర్వహణ విధానం, ఫలితాలు, విశ్లేషణ, ఎరువుల వినియోగం రైతులకు సలహాలు, సూచనలు అందించడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహనా సదస్సులో జిల్లాలోని 22 మండలాల వ్యవసాయి అధికారులు, ఎంపిక చేసిన గ్రామ వ్యవసాయి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దండపురం వద్ద రోడ్డు ప్రమాదం... ఇరువురికి తీవ్ర గాయాలు

నక్కపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



మండలంలోని ఉద్ధండపురం జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన ప్రమాదంలో ఇరువురి తీవ్రంగా గాయపడ్డారు. ఉద్దండపురం గ్రామానికి చెందిన రాము అనే వ్యక్తి బైక్ మీద వెళుతుండగా కాకినాడ జిల్లా తుని వైపు వస్తున్న కారు అదుపుతప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న వ్యక్తితో పాటు కారులో ఉన్న విశాఖపట్నం చెందిన సీతా రామయ్య సడన్ బ్రేక్ వేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే 108 సిబ్బంది చేరుకొని సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## ప్రజలు మెచ్చేలా పనిచేస్తా

5వ పేజీ తరువాయి...

సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పనితీరును ముమ్మరం చేయనున్నట్టు తెలిపారు. అలాగే పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. విశాఖ నగరం పై తనకు పూర్తి అవగాహన ఉందని, ఇక్కడి ప్రజలు శాంతి కాముకులని ఆయన కొనియాడారు. తనపై విశ్వాసం ఉంచి విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన డీసీపీలు ఆనందరెడ్డి, నాగన్న, సుమిత్ సునీల్‌తో పాటుగా పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంలో ప్రస్తుత పరిస్థితులు గురించి ఆరా తీసి, వాటిపై తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. పలువురు పోలీస్ అధికారులు కొత్త సిపి డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

**డీసీపీగా పని చేశా.. విశాఖ అంటే అవగతమే**

విశాఖ నగరంలో శాంతి భద్రతల డీసీపీగా పనిచేసిన అనుభవం ఉందని విశాఖ నగర నూతన పోలీస్ కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ అన్నారు. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో సమర్ధవంతంగా పని చేశామని గుర్తు చేశారు. తాజాగా వున్న అంశాలపై రివ్యూ చేసి తదుపరి విధానాలను త్వరలోనే తెలియజేస్తామన్నారు. ప్రజలు మెచ్చేలా మెరుగైన రీతిలో పని చేస్తానన్నారు.

**ఇక్కడ పనిచేయడం గర్వకారణం : సిహెచ్ శ్రీకాంత్**

విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా పనిచేయడం తనకు గర్వకారణమనిబదిలీపై వెళ్తున్న సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. కొత్త సీపీగా నియమితులైన డా.సి.ఎం.త్రివిక్రమవర్మకు శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ నగరంలో పని చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణను తమ సిబ్బందితో కలిసి సమర్ధవంతగా పనిచేశామన్నారు. సిటీలో ఎన్నో రకాల ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సదస్సుల బందోబస్తులను సమర్ధవంతంగా నిర్వహించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశామన్నారు.

## 14న శ్రీకృష్ణరాయభారం పద్యనాటక ప్రదర్శన

మాధవధార, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఈనెల 14న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సాగరి బహిరంగ రంగస్థల వేదిక శ్రీ సీతారామ కళ్యాణ మండలం సాలిగ్రామపురంలో శ్రీకృష్ణరాయభారం పద్యనాటకాన్ని విశాఖపట్నం పోర్టు అథారిటీ వారి ఆర్థిక సహాయంతో పోర్టులో పని చేస్తున్న కార్మికులు పోర్టు ఓనర్స్, ఔత్సాహిక కళాకారులచే చౌదరి అప్పారావు అధ్యక్షతన బి.వి.ఎ.నాయుడు దర్శకత్వంలో ప్రదర్శించబడుతుందని ఈ కార్యక్రమంలో దుర్గేష్‌కుమార్, బి.సిహెచ్ మసేన్, దాడి సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## శివాజీనగర్ తదితర ప్రాంతాల్లో 14న విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

కెవిఆర్ 33కెవి విద్యుత్ ఫీడర్‌లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న కారణంగా 14న ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 1గం. వరకు శివాజీనగర్, కూర్మన్నపాలెం, ప్రశాంతినగర్, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జోన్–2, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

గిరిజన ఆరాధ్య దైవం మోద కొండమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐటిడిఏ కార్యాలయం సమావేశ మందిరంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవ కమిటీ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ స్టాల్సు ఏర్పాటు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, విద్యుత్తు సదుపాయాలు, భోజన వసతి సౌకర్యాలు, ప్రజా మరుగు దొడ్ల ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, అగ్నిమాపక ఏర్పాట్లు, వైద్య సేవలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. తాగునీటి సమస్యలు ఏర్పడకుండా మంచి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. పండగ రోజులలో అదనపు పారిశుధ్యపు సిబ్బందిని నియమించి పారిశుధ్యపు పనులు చేయాలని పంచాయితీ విభాగం అధికారులను ఆదేశించారు. పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఉత్సవానికి వచ్చే భక్తులకు తిరిగి గ్రామాలకు వెళ్లడానికి రాత్రి సమయంలో రవాణా సదుపాయాలు ఉండవని ఉదయం వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె.సుభద్ర మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు. గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఉత్సవాన్ని నిర్వహించాలని చెప్పారు. జిల్లా ఎస్.పి.తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయం సంఘటనలు జరగకుండా ఏడు వందల నుండి ఎనిమిది వందల మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, డిఆర్ఓ, అంబేద్కర్, ఐటీడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, ఉత్సవకమిటీ అధ్యక్షులు వి.పిన్నయ్య దొర, కార్యదర్శి తమర్భ ప్రసాద్ నాయుడు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా జడ్జిని కలుసుకున్న

## నూతన పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ




విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

నూతనంగా విశాఖ నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ సిటీ లా అండ్ ఆర్డర్ డీసీపీ–1 వాసన విద్యాసాగర్ నాయుడు, డీసీపీ–2 ఆనందరెడ్డి, క్రైమ్ డీసీపీ నాగన్న తదితరులు ఉన్నారు.

## కల్పనా కుమారి నిబద్దత గల అధికారి

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



అనకాపల్లి, ఏప్రిల్ 12,ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఎంతో నిబద్దత గల అధికారి అని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అభినందించారు. ఇప్పటి వరకు అనకాపల్లి జాయింట్‌కలెక్టర్ గా పనిచేసిన కల్పనా కుమారి బదిలీపై సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బదిలీపై వెళ్తున్నందున మంగళవారం రారతి కలెక్టర్‌కార్యాలయంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ వారు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కొత్తగా ఏర్పడ్డఇనరోజున తనతోపాటుకల్పనా కుమారి జెసిగా వచ్చారని,అంతకుముందు కర్నూలుజిల్లా జెసిగా పనిచేస్తున్నప్పుడు తనకు పరిచయం ఉందని చెప్పారు. ఆమె కష్టతరమైన పనులను కూడా సులభంగా పరిష్కరించే వరని, జిల్లాలో రీ సర్వే వేగంగా జరగడానికి ఆమె కృషి మూలమన్నారు.మద్యపానం మాన్పించేందుకు 'విముక్తి' స్వాభిమాన్ కార్యక్రమాల అమలులో ఎంతో చొరవ చూపించారన్నారు. ఆమె పని విషయంలో ఎంతో కోపంగా ఉంటారని చాలా మంది చెప్పారని కానీ కోపంఅనేది పరిపాలనలో భాగమని అన్నారు. కల్పనాకుమారి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో జెసిగా పనిచేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. గ్రామీణ జిల్లాలో ఎన్నో వెనుకబడిన ప్రాంతాలున్నాయని పనిలో తనకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.అన్నిచోట్ల కొత్త విషయాఉ నేర్చుకుంటున్నానని చెప్పారు. డిఆర్ఓ పి.వెంకటరమణ , ఆర్డీఓ చిన్నికృష్ణ, ఎస్‌డిసి అనిత,డ్వామ పిడి సందీప్,ఆర్ఎసి ఎ అధ్యక్షులు మాడుగుల తాసిల్దార్ రత్నం, సూపరింటెండెంట చంద్రశేఖర్ మాట్లాడుతూ కల్పనా కుమారి చిన్న చిన్న విషయాలను కూడా సూక్ష్మ దృష్టితో పరిశలించేవారని, పనివిషయంలో ఎట్టిపరిస్థితుల్లో రాజీపడే వారు కాదని,అదేవిధంగా సిబ్బంది,ప్రజల పట్ల ఎంతో సానుభూతితో వ్యవహరించే వారని చెప్పారు. సమావేశంలో ఆర్డీఓలు చిన్ని కృష్ణ జయరాం, ఇతరరెవెన్యూ అదికారులు సిపిఓ రామారావు, డిపిఓ శిరీష రాణి, మత్స్యశాఖ డిడి లక్ష్మణరావు, డిఓ మహాలక్ష్మమ్మ, ఎస్‌డిసిలు రమామణి, జ్ఞానవేణి జిల్లాలోని అన్ని మండలాలు తాసిల్దారులు డిప్యూటీ తాసిల్దారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు 7వ మహాసభను జయప్రదం చేయాలి

జగదాంబ, ఏప్రిల్ 12,ప్రభాతవార్త

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) అఖిల భారత 7వ మహాసభను జయప్రదం చేయాలని ఈనెల 16,17,18 తేదీల్లో తిరుపతిలో అఖిలభారత మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభలో ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ప్రసంగించనున్నారు. 17వ తేదీ నాటి ప్రారంభ సభలో ప్రారంభ ఉపన్యాసంను అరుణ్‌కుమార్ చేయనున్నారు. అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డాక్టర్ అపర్ణ, బి.ప్రదీప్ జాతీయ కార్యదర్శి పి.ప్రసాద్ పాల్గొననున్నారు.ఆర్ఎస్ఎస్ బిజెపిల కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత దేశంలో అమలవుతున్న విధానాలుసంపూర్ణంగా కార్మిక వ్యతిరేక వైఖరిని కలిగిఉన్నందువల్ల కార్మిక వర్గం గత 9 సంవత్సరాలుగా అనేక హక్కులను కోల్పోతూ వచ్చిందన్నారు వాటినిఅన్నింటినీ సమీక్షించి సమరశీల పోరాటాలు చేపట్టే ఉద్దేశ్యంతో ఈ మహాసభలు జరుగుతున్నాయి కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కె.మల్లయ్య, ప్రధానకార్యదర్శ పి.లక్ష్మి, జిల్లాకమిటిసభ్యులు జయమ్మ,శంకర్ దుర్గ,కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమస్యలపై పూర్తి అవగాహన తెచ్చుకుని సమస్యల పరిష్కారం కృషి చేస్తా

### -జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ

అనకాపల్లి, ఏప్రిల్ 12,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పూర్తి అవగాహన తెచ్చుకునికృషిచేస్తానని జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ అన్నారు.బుధవారం ఆయన జిల్లా ఎస్పీతగా భాధ్యతలు చేపట్టారు. ముందుగా పలువురు అధికారులను పరిచయంచేసుకున్నారు.అనంతరం విలేకరుల సమాశం నిర్వహించి జిల్లాల సమస్యలపపై పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాకు జిల్లాపై పూర్తిసమాచారం సేకరించి సమస్యలు పరిష్కారంతోపాటు ప్రజల సమస్యలపై న్యాయంచేసేందుకుకృషి చేస్తున్నారు. పత్రికాప్రతినిధులతో స్నేహపూరిత వాతావరణం కల్పించుకుంటూ ప్రజల సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీవి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



యలమంచిలి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఎండ తీవ్రతకు అల్లాడుతున్న బాటసారు లకు దాహార్తి తీర్చేందుకు మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో యూనియన్ బ్యాంక్ సమీపంలో చందర్రావు స్వామి పీఠం అయ్యప్ప స్వామి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని టౌన్ ఎస్ఐ పాపి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ పాపినాయుడు మాట్లాడుతూ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషమని యువత ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఆడారి వెంకట్ బి.సురేష్, రామ్ లక్ష్మణ్, కట్టమూరు పరమేశ్వరరావు, బాలు, శ్రీను, గిరి, గోవింద్ పాల్గొన్నారు.

## భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం

భీమునిపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం 1సం. పూర్తి అయిన సందర్భంగా చైర్మన్ యల్లమంచిలి సూర్య నారాయణ ఆధ్వర్యంలో 9వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు మాపై ఉంచిన నమ్మకంతో అప్పగించిన మార్కెట్ కమిటీ బాధ్యతలు సంవత్సరం కాలం పూర్తి అయిందని, ఈ కాలంలో ఎమ్మెల్యే చొరవతో తగరపువలసలో రైతుబజార్ నిర్మాణం కోసం కాంట్రాక్టర్‌ని రప్పించడం జరిగిందని, నిర్మాణం సెప్టెంబర్ కల్లా పూర్తి చేస్తామని అందులో షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మాణం చేపట్టి నిరుద్యోగులకు ఉపాధిని అందిస్తామని, అలాగే ఆనందపురం మార్కెట్‌పై దృష్టి సారించి 200 షాపులు నిర్మాణంతో పాటు రైతులు కష్టంతో పండించిన పంట పాడైపోకుండా వారి కోసం మిని కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేపడతామని, భీమిలిలో పాడైపోయిన మార్కెట్ కమిటీ యార్డ్ భవనం కూడా నూతనంగా నిర్మిస్తామని, పాడైపోకుండా రైతు దళారుల ఆధిపత్యం రైతులు కష్టాన్ని ఆర్జించే విధానం అరికట్టాలంటే రైతుబజార్‌లు నిర్మాణమే సరైన నిర్ణయం అని పైన పేర్కొన్న సమస్యలు అన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో వైస్‌చైర్మన్ బోని అప్పలనాయుడు, డైరెక్టర్‌లు భాగం స్వాతి సుధాకర్ రౌతు శ్రీను, పల్ల అప్పారావు, పందిరి ఆదిలక్ష్మి, కనకల సన్యాసినాయుడు, ఎర్రాదేవి, గీతల చెల్లెమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఐ.ఎస్.రాజావర్మ, సూపర్‌వైజర్‌లు బి.లక్ష్మి చైతన్య, మేరీ కుమారి పాల్గొన్నారు.

## ఘనంగా డా.బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

భీమిలి రెల్లివీధి అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ రూపకర్త డా.బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని లైఫ్ షేర్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా రక్త దాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసే రక్తదాతలకు లైఫ్ షేర్ బ్లడ్ సెంటర్ వారు ప్రైవేట్ హాస్పిటల్స్, డయాగ్నోస్టిక్స్ సెంటర్స్ చికిత్సలకు గాను కొంత రాయితీ కల్పిస్తున్నారు. ఇందుకు గాను రక్తదానం చేసిన దాత వారి కుటుంబంలో రక్తదానం చేసిన వారితో కలిపి నలుగురు వరకు ఈ రాయితీ అనేది వర్తిస్తుందని ఇందుకుగాను తమ కుటుంబ సభ్యుల నలుగురి ఆధార్ కార్డు జిరాక్స్ తప్పని సరిగా తీసుకొని రావలసిందిగా ఓఎన్‌జి ఫౌండేషన్, ఎస్ఎస్ఆర్‌కె ఫౌండేషన్ వారు కోరారు.

## తాబేలు బంధ కెనాల్‌ను పరిశీలించిన భీమిలి తహశీల్దార్



భీమునిపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు చిట్టివలస సర్వే నెంబర్ 68/41 భూమిలో తాబేలు బంధ కెనాల్‌ను భీమిలి తహశీల్దార్, రెవెన్యూ సిబ్బందితో పరిశీలించారు. ఈ గెడ్డ కప్పడం వలన 14 గ్రామాల రైతులు, ప్రజలు ఇబ్బంది పడతారని చుట్టుప్రక్కల గ్రామాలు మునిగి ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందని అన్నారు. 68/41 సర్వే నెంబర్ మొత్తం సర్వే చేసి రిపోర్ట్ ఆర్‌డీఓకి పంపామని చెప్పారు. భూమి వివరాలు గెడ్డ వివరాలు స్థానిక రైతులు చెప్పారు. న్యాయం చేయమని తహశీల్దారుని కోరారు.

## ఆదాయ ఆర్జనలో విశాఖ ఆర్‌టిఏ రాష్ట్రంలోనే ప్రథమ స్థానం

మాధవధార, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



రవాణా శాఖ ఆదాయ ఆర్జనలో విశాఖ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. 2022–23 ఆర్థిక సంవత్సరానికి రూ.410.72 కోట్ల లక్ష్యానికి గాను రూ.418.82 కోట్లు (101.57) లక్ష్యం సాధించింది. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండడం జరిగింది. త్రైమాసిక పన్నులలో రూ.73.02 కోట్లు, జీవిత కాల పన్నులలో 291.17 కోట్లు, ఫీజుల ద్వారా 22.55 కోట్లు, సర్వీసు చార్జీల ద్వారా 27.09 కోట్లు తనిఖీల ద్వారా 4.99 కోట్లు మొత్తం కలిపి 418.82 కోట్లు లక్ష్యాన్ని సాధించడం జరిగింది. పన్ను చెల్లించని, నిబంధనల ఉల్లంఘించిన వాహనాలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక తనిఖీలను నిర్వహించడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించడం జరిగింది. ఈ లక్ష్య సాధనలో కృషి చేసిన ప్రతి అధికారుకు, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు.

## సీతం కళాశాలలో గ్రామరథాన్ మూడవరోజు కార్యశాల

మాధవధార, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రామరథాన్‌లో భాగంగా ఆఖరిరోజు నిర్వహించిన సదస్సులో ఎల్.ఇ.డబ్ల్యు.ఎఫ్ అడ్మిన్ ఆర్.యు. నరసింహం, ఎల్.ఇ.డబ్ల్యు.ఎఫ్ సభ్యుడు ఆర్.వి.జె. నాయుడు పాల్గొన్నారు. ఆర్.యు. నర సింహం మాట్లాడుతూ డబ్ల్యూహెచ్ రూపాలు, భాషరూపాలు, క్రియా విశేషణం, పరిమిత, అపరిమిత క్రియలు మొదలైన విషయాలను వివరించారు. ఆర్.వి.జె. నాయుడు మాట్లాడుతూ వివిధ రకాల క్రియలు, కృత్సన్ ట్యాగ్, అత్యవసర, ప్రత్యక్ష, పరోక్ష వాక్యాలు, కాలాలు వాటి ఉదాహరణలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో విపులంగా వివరించారు. మధ్యాహ్నం విభాగంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడంతో మూడు రోజుల గ్రామర థాన్ కార్యశాల ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు అతిథులను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, ఆంగ్ల అధ్యాపకులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మన్యం సుందరయ్యకు సిపిఎం శ్రేణుల ఘననివాళి

వి.ఆర్.పురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మన్యం సుందరయ్యగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పదిలపర్చుకున్న, సిపిఎం తొలి తరం నాయకులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి రెండవ వర్ధంతి వేడుకలు, బొజ్జి స్వగ్రామం మండలంలోని అడవివెంకన్న గూడెం గ్రామంలో మండల కేంద్రం రేఖపల్లి లోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం శ్రేణులు, బొజ్జి కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. బొజ్జి వర్ధంతిని పురస్కరించుకొని వెంకన్న గూడెం గ్రామంలోని బొజ్జి, బొజ్జి సతీమణి లాలమ్మ స్మారక స్థూపానికి ఎర్రని రంగులతో ముస్తాబు చేశారు. స్మారక స్థూపం వద్ద ఎంపిపి కారం లక్ష్మి బొజ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి, సిపిఎం జెండాను ఎగుర వేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ బొజ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. బొజ్జి తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని, ఆ మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. బొజ్జి తన జీవిత కాలంలో పార్టీ కట్టుబాట్లకు లోబడి పనిచేసే, అనేక సిద్ధాంత, నికార్సైన నాయకుడుగా అన్ని వర్గాల ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. నేటి తరం నాయకులు బొజ్జిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బొజ్జి సతీమణి లాలమ్మ స్మారక స్థూపం వద్ద సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన బాబు పార్టీ జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బొజ్జి పెద్ద కుమారుడు నాగిరెడ్డి, సిపి ఎం నాయకులు అసు లక్ష్మయ్య, చినమట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్, కారం సుందరయ్య, వల్ల కృష్ణా రెడ్డి, సోడి మల్లయ్య, పద్దాల రమేష్, గూటాల శ్రీనివాస్ రావు, పొడియం శ్రీరామమూర్తి, గుండెపూడి లక్ష్మణరావు, చీరపు తాతబాబురెడ్డి, ఆత్మకూరు కాంతారావు, వల్ల కృష్ణారెడ్డి, కుంజా కన్నయ్య, చిక్కాల రామారావు, తదితర నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేఖపల్లి ఎస్‌సి కాలనీలో జగనన్నే మా నమ్మకం.. జగనాన్నే మా భవిష్యత్ కార్యక్రమం

వి.ఆర్.పురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లి ఎస్‌సి కాలనీలో బుధవారం ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య ఆధ్వర్యంలో జగనన్నే మా నమ్మకం., జగనన్నే మా భవిషత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గడప గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రాలతో కూడిన స్టిక్కర్లను అతికించారు. వైసిపి ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరించారు. వైసిపి ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు వచ్చే ఐదేళ్ళు కొనసాగాలంటే, వచ్చె ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్ళిన నాయకులను, కాలనీ వాసులు సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి ఎటపాక డివిజన్ మానిటరింగ్ సభ్యులు చిక్కాల బాలు, రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, వైసిపి నాయకులు చీమల కాంతారావు, మోడెం నరేష్, మోడెం రాజేష్, గృహ సారధులు వార్డ్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యాకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్



నర్సీపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ బుధవారం నర్సీపట్నం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు రాబోతున్నాయని, ఈ ఎన్నికల్లో టీడీపీని, అయ్యన్నను భారీ మెజార్టీతో మున్సిపాలిటీలోని పీనారిపాలెం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 1, 2 వార్డుల క్లస్టర్ ఇన్‌చార్జ్ వార్డు పెద్దలు, గెలిపించుకోవడానికి ఇప్పటి నుంచే సమాయత్తం అవ్వాలన్నారు.

## జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో జనసేన నర్సీపట్నం ఇన్‌చార్జ్ సూర్యచంద్ర భేటి

నర్సీపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర భేటి అయ్యారు. మనోహర్ పిలుపుమేరకు బుధవారం హైదరాబాద్‌లో ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం ఏ విధంగా చేయాలనే దానిపై తగు సూచనలు అందించారు. అలాగే నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను మనోహర్ దృష్టికి తీసుకువచ్చారు. పార్టీని రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి సమస్యలపై బలంగా పని చేయాలని సూచించారు. అనంతరం మనోహర్‌ను శాలువతో సత్కరించారు. ఆయనతో పాటు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో వైఎస్సార్ ఈబిసి నేస్తం ప్రారంభించిన జిల్లా కలెక్టర్



నర్సీపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఈబిసి నేస్తం పథకం కింద అనకాపల్లి జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన 4884 మందికి రూ.7కోట్ల 29 లక్షల 60 వేల నగదు విడుదలకు సంబంధించిన చెక్కును అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి నర్సీపట్నంలో అందజేశారు. బుధవారం ఈ పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. ఇందుకు సంబంధించి నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆర్థికంగా వెనుకబడిన కులాలకు చెందిన 45 నుంచి 60సం.ల మధ్య వయస్సు కలిగిన మహిళలకు రూ.15 వేల చొప్పున రెండో విడత ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. నర్సీపట్నం నియోజకవర్గంకు సంబంధించి 466 మందికి రూ.69.90లక్షలు, పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి 1316 మందికి రూ.197.40 లక్షలు, పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి 959 మందికి రూ.143.81 లక్షలు, అనకాపల్లికి సంబంధించి 739 మందికి రూ.110.85లక్షలు, చోడవరం నియోజకవర్గానికి సంబంధించి 507 మందికి రూ.76.20 లక్షలు, యలమంచిలి నియోజకవర్గానికి సంబంధించి 465 మందికి రూ.69.75లక్షలు, మాడుగుల నియోజకవర్గానికి సంబంధించి 411 మందికి రూ.61.65 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హెచ్‌వి. జయరాం, నర్సీపట్నం ఎంపిపి సర్ల రాజేశ్వరి, లబ్ధిదారులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి జాతర గోడ పత్రిక ఆవిష్కరణ

### పాడేరు శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి

చింతపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు మన్యం ఆరాధ్య దైవం గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ గోడపత్రికను పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొండు సీతారాంతో కలిసి ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శి దురియా హేమంత్ కుమార్, పోతురాజు బాలయ్య, పసుపులేటి వినాయక రావు, పెద్దిరెడ్ల బేతాళుడుల ఆధ్వర్యంలో లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామదేవత ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ప్రజలు సహకరించాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. జాతర మహోత్సవంలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడవలసిన బాధ్యత ఉత్సవ కమిటీ సభ్యులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీపీ అనూష దేవి, ఎంపిటిసి సభ్యులు దాసరి ధారలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, ఉత్సవ కమిటీ సభ్యులు పైల శ్రీనివాస్, తాటిపాకల రమేష్, దాసరి మత్యరాజు, సిఐ రమేష్, ఎస్ఐ అరుణ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి మరణాలు సంభవించకుండా తగుచర్యలు తీసుకుంటాం

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయ ప్రతాప్‌రెడ్డి



రంపచోడవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

జాతీయ ఆహార భద్రత చట్టం ప్రకారం ప్రతి పేద వాడు ఆకలి మరణాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ తో 11 మండలాలకు సంబంధించిన సివిల్ సప్లై అధికారులతో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో 11 మండలాలకు సంబంధించిన మండల విద్యాశాఖ అధికారులతో అన్ని మండలాలకు సంబంధించిన ఐసిడిఎస్ సిడిపిఓలతో అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన సూపర్‌వైజర్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వివిధ హాస్టల్స్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు గర్భిణులకు ఆశ్రమ గురుకుల పాఠశాలలు, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, మండల పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం పక్కాగా నిర్వహించే విధంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాపరెడ్డి రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిర్వహిస్తున్న భోజన పథకాలకు అన్ని నిబంధనల ప్రకారం మెనూ పక్కాగా అమలు చేయాలని అదేవిధంగా ఎక్స్‌పైర్ అయిపోయిన నూనె, పాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలకు సరఫరా చేయరాదని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈనెల పదో తారీకు నుండి 12వ తారీకు వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని చింతూరు డివిజన్, రంపచోడవరం డివిజన్ లోని నాలుగు జిసిసి డిఆర్డిపోలు. ఒక ఎండియు వాహనం రెండు మండల్ లెవెల్ స్టాక్ పాయింట్లు, 11 అంగన్వాడీ కేంద్రాలు, ఆరు వివిధ పాఠశాలలు, 17 వివిధ వసతిగృహాలను 8 మండలాలలో 41 సెంటర్లను ఈ మూడు రోజులలో పర్యటించి పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. రంప చోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సాల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ ఎండియు వాహనాల ద్వారా ప్రతి నెల సకాలంలో ఎప్పటికప్పుడు సరఫరా చేయడం జరుగుతుందని అదేవిధంగా ఈ రేషన్ గురించి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో ఏ విధంగా నిర్వహించుచున్నది అనే అంశంపై పర్యవేక్షించడం జరుగుతుందని అదేవిధంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ సమీక్షించిన వాడిని పర్యవేక్షించి సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డిప్యూటీ డైరెక్టర్ పి.సురేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి ఆర్.శివ ప్రసాద్, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి సూర్యలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, డిఎంఓ గణేష్ కుమార్, ఏడిఎం అండ్ హెచ్ఓ డా.అనూష, ఏఎంఓ సి.శ్రీహరి. జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, సిడిపివోలు సంధ్యారాణి, ప్రసన్నకుమారి, మండల విద్యాశాఖ అధికారులు ఎం.సత్యనారాయణ దొర, మల్లేశ్వరరావు, ఏటిడబ్ల్యూఓ రామ తులసి, జిసిసి మేనేజర్లు, ముర్ల నాగ రాజు రెడ్డి, విజయలక్ష్మి, సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## నువ్వే మా నమ్మకం... నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం కిలగడ పంచాయితీ తరిగేడ గ్రామంలో 24 ఇళ్లలో నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జున ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి నువ్వే మా నమ్మకం స్టిక్కర్ అంటించి ప్రతి ఇంటి వాళ్లకి 8296082960 నెంబర్‌కి మిస్డ్ కాల్ చేయించి, ప్రతి ఇంటి వాళ్లకి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కోసం వివరించారు. దీంతో ప్రభుత్వం పాలన కోసం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పరిపాలన చాలా బాగుందని తెలిపారు. వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జునతో పాటు, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా మండల కన్వీనర్ పాంగి పులిరాజు, సచివాలయం కన్వీనర్‌లు కె.బాలు, ఎ.చంటి, గృహ సారధులు మధు, నాగేష్ ఎగ్ సర్పంచ్ జయదేవ్ వాలంటీర్ నర్సింగ్, కార్యకర్తలు బుజ్జి గోపాల్ నారాయణ పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ పోలవరం ముంపు గ్రామాల స్ట్రెక్చర్ వాల్యూషన్ సర్వే

కూనవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

కూనవరం మండలంలో నేటి నుండి (13వ తేదీ) జరగాల్సిన స్ట్రెక్చర్ వాల్యూషన్ సర్వే వాయిదా పడినట్లు స్థానిక తహశీల్దార్ అనసూయ తెలిపారు. మండలంలో పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాలైన కూనవరం, టేకుల బోరు, కొండ్రాజుపేట, శబరి కొత్తగూడెం, పంద్రాజుపల్లి, పెదార్కూర్, టేకుబాక గ్రామాల్లో జరగాల్సిన స్ట్రెక్చర్ వాల్యూషన్ సర్వేను అధికారులు వాయిదా వేశారు. తదుపరి సర్వే నిర్వహించే తేదీని ప్రకటించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఇటీవల జరిగిన గ్రామసభలలో వచ్చిన దరఖాస్తుల డేటా పరిశీలన పనులు పూర్తి కాకపోవడం వలన ఆ పనులు పూర్తి అయిన వెంటనే స్ట్రెక్చర్ వాల్యూషన్ సర్వే పనులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వారం రోజుల అనంతరం స్ట్రెక్చర్ వాల్యూషన్ సర్వే నిర్వహించే అవకాశాలున్నట్లు తెలుస్తుంది.

## రాష్ట్రం అంతటా మా నమ్మకం నువ్వే జగన్ నినాదం

### ఈ కార్యక్రమానికి వస్తున్న స్పందన చూసి తట్టుకోలేకే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు లేని విమర్శలు : పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



చింతపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

రాష్ట్రం అంతటా ఒకే ఒక్క నినాదం వినిపిస్తుందని అదే మా నమ్మకం నువ్వే జగన్ అని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి వస్తున్న స్పందనను చూసి ప్రతిపక్షాలు ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. పచ్చ పత్రికలు ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలనే ఉద్దేశంతో సంబంధం లేని కథనాలు ప్రచురిస్తున్నాయని దానికి కొందరు వంతపాడుతున్నారని విమర్శించారు. చింతపల్లి గ్రామ సచివాలయం–1 పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రతి లబ్ధిదారుని కలిసి ప్రభుత్వం పనితీరుపైనా, సంక్షేమ పథకాల అమలుపైనా ఆరా తీశారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజల ద్వారా అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. నాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి నేటి జగనన్న ప్రభుత్వానికి తేడాను గమనించి మరోసారి జగన్మోహన్ రెడ్డిని ఆదరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తామంతా గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ నుంచి సంక్షేమం పొందుతున్న ప్రతి లబ్ధిదారుడినీ కలిసి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రజల మద్దతును జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఇవ్వాల్సిందిగా అభ్యర్థించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సానుకూల స్పందన రావడం శుభ పరిణామం అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మా నమ్మకం నువ్వే జగన్ వినాదం మారుమోగు తుండడంతో ప్రతిపక్షాలకు ఏం చేయాలో తోచగా ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పేదల పక్షాన నిలబడడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని ఎద్దేవ చేశారు. పేదల పక్షాన్న అండగా నిలబడి వారికి సంక్షేమ పథకాలు అందిస్తుంటే అది చూసి ఓర్వలేని కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు నిరంతరం లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ దుష్ప్రచారాలను ప్రజలు సునిసితంగా పరిశీలించి వాస్తవాలను గ్రహించాలని సూచించారు. స్థానిక సర్పంచ్ గెమ్మిలి లలిత ఎంపీటీసీ మీన జెడ్పిటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ కోరాబు అనుషాదేవి, దురియా పుష్పలత, జల్లి సుధాకర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం

### చింతపల్లి మండలం చౌడపల్లి-1, చౌడపల్లి-2 గ్రామ సచివాలయాల ప్రారంభోత్సవంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

చింతపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ పాలనలో నూతన విప్లవం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, గాంధీజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యం దిశగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం చౌడపల్లి గ్రామ సచివాలయం–1, చౌడపల్లి గ్రామ సచివాలయం–2లను బుధవారం ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలనంత ఒకే వ్యవస్థ కింద తీసుకురావడంలో భాగంగా ఈ గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. గ్రామ స్వరాజ్యం, ప్రజల వద్దకే పాలన దిశగా ఎప్పుడైతే ప్రభుత్వ పెద్దలు ఆలోచించేస్తారో ఆనాడే ప్రజలకు నేరుగా ప్రభుత్వ ఫలాలు అందుతాయని చేసిన సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అడుగులు వేశారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి గ్రామ సచివాలయ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఏర్పాటు చేసిన కొత్త శకానికి నాంది పలికారని తెలిపారు. ఈరోజు ప్రతి 2000 మంది ప్రజలకు ఒక గ్రామ సచివాలయం, ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు అక్కడే కల్పించి ప్రజలకు మేలైన పాలన అందిస్తున్నటువంటి ప్రభుత్వం తమది అని చెప్పారు. వాలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల అవసరాలు, సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారని అన్నారు. భవిష్యత్తులో ఇంతకు మించినటువంటి ఉత్తమ పాలనను అందించేందుకు జగన్ మోహన్ రెడ్డి ప్రణాళికలను సిద్ధం చేశారని చెప్పారు. మనమంతా జగన్మోహన్ రెడ్డి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. స్థానిక సర్పంచ్ గెమ్మిలి లలిత ఎంపీటీసీ మీన జెడ్పిటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ కోరాబు అనుషాదేవి, దురియా పుష్పలత, జల్లి సుధాకర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి మార్కెట్ యార్డ్ చైర్మన్. రాజులమ్మ, డైరెక్ట్ అచ్చుత్ మీరా, స్థలదాతలు, ఉగ్రంగి కళ్యాణి, సాగిన వీరన్న పడ్డాల్, వైఎస్ఆర్సిపి నాయకులు రఘునాథ్, ఎంపిటిసి లోవరాజు, నూకరాజు, గంగన్న పడ్డాల్ కరుణ నిధి, గంగన్న దొర, మత్యలింగం, రామారావు, తిరుపతిరావు, బుజ్జి, పద్మ, లోవ, వార్డు మెంబర్ కామాక్షి, బుజ్జి, దాసు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన బాలబాలికల పరిరక్షణే బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ముఖ్య ఉద్దేశం

### ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు సీతారాం



చింతపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త


శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో బాల బాలికలకు రక్షణ కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం అన్నారు. బుధవారం మండల పరి షత్ సమావేశ మందిరంలో శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) ఏసిడిపిఓ ఎం.రామలక్ష్మి అధ్యక్షతన అత్యవసర సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి బాల వీర వెంకట వరప్రసాద్, ఏటిడబ్ల్యూఓ నాగ జయలక్ష్మిలతో కలిసి హాజరైన ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో బాల బాలికలకు పౌష్టిక ఆహారం అందించడంతోపాటు సరుకులు భద్రపరుచుకోవాల్సిన బాధ్యత కార్యకర్త, సహాయకురాలకు బాధ్యత ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలను ప్రతి ఒక్కరు గౌరవించి బాలికలకు 21 ఏళ్లు, బాలురుకు 25 ఏళ్లు నిండిన యువతి, యువకులకు మాత్రమే వివాహాలు జరపాలన్నారు. ఆ చట్టాలను అతిక్రమించి వయసు నిండిన బాలబాలికలకు వివాహాలు జరిపితే చట్టపరంగా వివాహం చేసుకున్న బాలబాలికలతో పాటు తల్లి దండ్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కూడా వెనకాడబోమన్నారు. పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న బాలికలు చదువు మధ్యలో చదువు వదిలేస్తే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అదేవిధంగా విద్యను అభ్యసిస్తున్న బాలికలకు ధ్రువపత్రాలు ఇచ్చేముందు ఉపాధ్యాయులు ఆలోచించి, తల్లిదండ్రుల నుంచి లిఖితపూర్వకంగా హామీ పత్రం తీసుకొని టీసీ, స్టడీ ధ్రువ పత్రాలు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలతో పాటు పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు సమయానికి పౌష్టిక ఆహారం అందించి ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్ఐ అరుణ్ కిరణ్, సూపర్‌వైజర్లు జి.రమ్య, ఎస్.కె.గౌహన్ ఉన్నిస్, విజయకుమారి, సత్యవతి, అప్పలనర్సమ్మ, గౌరి, ఆర్.నగర్ వైద్యాధికారిణి సౌమ్య, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ సచివాలయాల మహిళ సంరక్షకురాలు పాల్గొన్నారు.

### బోయ వాల్మీకులు, బెంతు ఒరియలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని

## వైకాపా ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

### గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి నిరసన సెగ

చింతపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



బోయ వాల్మీకులు, బెంతు ఒరియలను గిరిజన జాబితాలో చేర్చేందుకు శాసనసభలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలంటూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని గిరిజనులు నిలదీశారు. అల్లూరి జిల్లా, చింతపల్లి మండలం, చౌడుపల్లి పంచాయితీ వాముగెడ్డలో సచివాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమెను గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం గిరిజనులు నిలదీశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో ఎలా చేరుస్తున్నారని ప్రశ్నించారు. అంతే కాకుండా రాయలసీమలో బిసి(ఏ) జాబితాలో ఉన్న బోయ వాల్మీకులను, ఒరిస్సా నుండి వలస వచ్చి శ్రీకాకుళం సముద్ర పరివా హాక ప్రాంతంలో ఏ జాతుల జాబితాలలో బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు వైఎస్ జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ నియమిస్తూ జీవో నెం.52 జారీ చేసిందని, విద్యా ఉద్యోగం ఉపాధి అవకాశాలు, రాజకీయ పదవులు కోల్పోతారన్నారు. రాజకీయ అధికారంతో పెత్తనం పెరిగి గిరిజనులు తమ ప్రాంతంలో నిరాశ్రయులుగా తయారయ్యే ప్రమాదం ఉందని, కావున ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.52 రద్దుచేసి విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్యామల్ ఆనంద్ కుమార్ ఏకసభ్య కమిషన్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. ఆదివాసి ఎమ్మెల్యేలు ఏడుగురు, ఒక ఎంపీ ఉండి కూడా జగన్మోహన్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై ఎందుకు ప్రశ్నించలేదని, మీరు ఆదివాసి ఓట్లతో గెలిచారా లేక బోయ వాల్మీకులు బెంతు ఒరియల ఓట్లతో గెలిచారా అని, చట్టసభల్లో గిరిజన హక్కులు, చట్టాలపై మాట్లాడతారని గెలిపించుకుంటే ఈ విధంగా చేయడం తగునా అని భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. పదవులకు రాజీనామా చేసి ఉద్యమాలకు రావాలని లేనిపక్షంలో అడుగడుగున అడ్డుకుంటామన్నారు. గిరిజన సంఘం నాయకులు సింహాచలం, దేవుడు బాబు రాంబాబు, జి.మంగు, డి.వెంగలయ్య, లక్ష్మయ్య డి.సత్య నారాయణ గిరిజనులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో గంజాయితో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్

పద్మనాభం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయితో ఉన్న వ్యక్తిని పద్మనాభం పోలీసులు అరెస్టు చేశారు. విశాఖ నగరానికి చెందిన వాసుపల్లి అమర్నాథ్‌తో పాటు మరో వ్యక్తి ఈ నెల 9న అనంతగిరి మండలం నుండి విశాఖ నగరానికి వస్తుండగా మార్గమధ్యం లో పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలోకి వచ్చేసరికి వాళ్లు నడుపుతున్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురికావడంతో ఇద్దరు వ్యక్తులు గాయాలు కావడంతో దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వగా పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన ద్విచక్ర వాహనం పరిశీలించగా అందులో మూడు కేజీల పైన గంజాయి లభించడంతో పద్మనాభం పోలీసులు కేసు నమోదు చేసి భీమిలి కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వాసుపల్లి అమర్నాథ్‌కు 14 రోజుల రిమాండ్ విధించడం జరిగినదని పద్మనాభం సీఐ ఎన్ సన్యాసినాయుడు తెలిపారు.

## హైరిస్క్ ప్రాంతాల్లో పూర్తిస్థాయి టీకాపై దృష్టి సారించాలి



**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** హైరిస్క్ ప్రాంతాల్లో పిల్లలకు పూర్తి స్థాయిలో టీకా నిర్వహణపై వైద్య సిబ్బంది దృష్టి సారించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన పట్టణ శివారు ప్రాంతాలను సందర్శించి పిల్లల టీకా కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేస్తూ ముఖ్యంగా మురికి వాడలు,శివారు మరియు మూల ప్రాంతాలు,వలస కార్మికులు, సంచార జీవనం గడిపేవారు,ఇటుక బట్టీ,గృహ నిర్మాణ కోసం తాత్కాలిక జీవనం సాగించే ప్రదేశాలు తదితర హై రిస్క్ ప్రాంతాలను సిబ్బంది గుర్తించి పై కారణాల వల్ల అక్కడ పిల్లల్లో ఎవరికైనా షెడ్యూలు ప్రకారం వేయవలసిన టీకా ఉంటే వెంటనే వేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. తద్వారా సంబంధిత వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు. తదుపరి మూడవ వార్డులో వైద్య సిబ్బంది నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేసి, ఆర్ సి హెచ్ రిజిస్టర్లను పరిశీలించారు. వేసవి రీత్యా వ్యాక్సిన్ ఉష్ణోగ్రత స్థితిని ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది పరిశీలించాలని సూచించారు. గర్భిణీలకు,పిల్లలకు వేస్తున్న టీకాలు,వాటి ఆవశ్యకత పై అక్కడ వారికి డిఐఒ జగన్మోహనరావు అవగాహన కల్పించారు. అదేవిధంగా రక్తహీనత నివారణకు ఐరన్ సిరప్స్, ఐరన్ మాత్రలు, పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, ఎఎన్ఎమ్ దుర్గమ్మ, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్నాథపురంలో జగనన్నే మా భవిష్యత్తు



**మెంటాడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మండలంలోని జగన్నాథపురం పంచాయితీలో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం సచివాలయం కన్వీనర్ పల్లికిల అప్పలనాయుడు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బంకపల్లి ప్రసాద్, వైసీపీ నాయకుడు చిన్నమనాయుడు,గ్రామ వాలంటీర్లు, గృహ సారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. జగనన్న పరిపాలన బాగుందా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వాలు కంటే ఈ ప్రభుత్వ పథకాలందరికీ అందుతున్నా అని కుటుంబ సభ్యులు ఆనంద వ్యక్తపరిచారు. ఇంకా ఎవరికైనా అర్హత కలిగి ఉండి అందలేదే వారిని గుర్తించి మాకు తెలియజేయాలని గృహసారథులకు వాలంటీర్లకు సచివాలయ కన్వీనర్ సర్పంచ్ ప్రసాద్ చెప్పారు. ప్రతి ఇంటికి జగనన్న మా నమ్మకం స్టిక్కర్ అంటించి 8296082960 నెంబర్కు మిస్డ్ కాల్ ఇవ్వండని తెలియజేశారు.

## టీడీపీలో చేరిన వైసీపీ గిరిజన సర్పంచ్‌లు



**సాలూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర గిరిజనులకు సహకారం అందించలేకపోతున్నారని,కనీసం గిరిజన గ్రామాలకు రోడ్లు వేయలేకపోతున్నారని ఎవరికి చెప్పాలో తెలియక జగన్ ప్రభుత్వంలో ఉన్న సర్పంచ్‌లు టీడీపీలోకి చేరుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు జి. సంధ్యారాణి తెలిపారు. బుధవారం ఉదయం సంధ్యారాణి టీడీపీ శ్రేణులతో కలిసి గిరిజన గ్రామాలను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతు జగన్ ప్రభుత్వం సర్పంచుల నిధులు స్వాహా చేస్తూ, కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా మాకు అందించకుండా మోసం చేస్తున్నారని సర్పంచ్‌లు ఆవేదన చెందుతున్నారన్నారు. అందువల్ల డెన్సరాయి, సంపంగిపాడు పంచాయితీలలో ఇద్దరు సర్పంచులు, గిరిజన కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారన్నారు. వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించామని ఈ సందర్భంగా సంధ్యారాణి స్థానిక విలేకరులకు తెలిపారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

### వైద్యాధికారి సంతోషిరూప



**దత్తిరాజేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** వడదెబ్బ తగలకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలని కె.కొత్తవలస ప్రాథమిక వైద్యురాలు డాక్టర్ సంతోషి రూప అన్నారు. మండలంలోని గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడాతూ ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం నాలుగు గంటల మధ్యలో ఎండలోకి వెళ్ళకూడదని అత్యవసర పరిస్థితులు ఎండలోకి వెళ్లాల్సి పరిస్థితి వస్తే తెల్లని దుస్తులు, గొడుగు, టోపీ వంటివి దరించుకుని వెళ్ళాలి. ఏమైనా సమస్యలు ఏర్పడితే ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చని, తీవ్రంగా ఉన్నట్లయితే 108 వాహనం ద్వారా దగ్గర్లో ఉన్న ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డి.వి.గిరిబాబు, సి.హెచ్.కె.జ్యోతి, యమునా, సర్పంచ్ వెంకటరావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల శిబిరాన్ని వినియోగించుకోవాలి



**బొబ్బిలి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సంక్షేమశాఖ వారు ఆధ్వర్యంలో ఆలిమ్‌కో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలు కోసం గుర్తింపు శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నియోజకర్గంలో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు ఆన్‌లైన్ చేసి వారికి ఏవిధమైన ఉపకరణాలు అవసరమవుతాయో తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా మంజూరైన మూడు చక్రాలు బళ్లను అందజేశారు. వీరితోపాటు ఎంపిడిఒ అల్లు భాస్కరరావు, శంబంగి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కళావతి కుటుంబాన్ని పరామర్శించిన ఉపముఖ్యమంత్రి



**వీరఘట్టం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి సోదరుడు విశ్వాసరాయి లక్ష్మణరావు మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. సమాచారం అందుకు్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి పిడిక రాజన్నదొర బుధవారం వీరఘట్టం మండలంలోని వండువ గ్రామంలో ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, వైసిపి నాయకులు, పాలవలస దవళేశ్వరరావు, వండువ సర్పంచ్ మిడితాన కళ్యాణి తదితరులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు.

### చంద్రబాబుతో సమావేశమైన

## ఎపి పంచాయితీ రాజ్ చాంబర్ కార్యదర్శి రాజారావు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఎపి పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు బుధవారం విజయవాడలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో సమావేశ అయ్యారు. పంచాయితీరాజ్ చాంబర్‌తో పాటు రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రతినిధులు చంద్రబాబుకు పంచాయితీ రాజ్ వ్యవస్థ ప్రస్తుత కష్టాలపూ ఏకరువు పెట్టారు. సకాలంలో విడుదల కాని నిధులు, అభివృద్ధి లేమి, పంచాయితీల ఆర్థిక కష్టాలు గురించి చంద్రబాబుకు సమగ్రంగా వివరించినట్లు గేదెల రాజారావు వివరించారు. ఈ సమావేశంలో పంచాయతీ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మి, పూసపాటిపాలెం సర్పంచ్ రౌతి సోమునాయుడు తదితరులు పాల్గొన్నట్లు రాజారావు వివరించారు.

## దేశ ప్రగతిలో యువ ఇంజనీర్లు భాగస్వాములు కావాలి



**గరివిడి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** యువ ఇంజనీర్లు దేశ ప్రగతిలో బాగస్వాములు కావాలని డాక్టర బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ (ఎచ్చెర్ల) వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు పిలుపునిచ్చారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల 22వ వార్షికోత్స వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.సి వెంకటరావు విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసిస్తూ ప్రతీ విద్యార్థి నాలుగేళ్ల కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. నిబద్ధత, అంకితభావాలే కొలమానంగా భావించి ఇంజనీరింగ్ విద్యలో నిష్ణాతులు కావాలన్నారు. తాము చదివిన అవకాశాలకు, ఖ్యాతి తెచ్చి, కనన్నఆరి కలలు సాకారం చేసి దేశ పురోభివృద్ధిలో ప్రతీ సాంకేతిక విద్యార్థి, భాగస్వాములు, కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థిల్ని ప్రభావితం చేస్తారని, విద్యార్థులు సమాజాన్ని ప్రభావితం చేస్తారన్నారు. విద్యార్థులు ఉద్యోగం కోసమే విద్య నార్జించి కూడదని ఉపాధి అవకాశాలు కల్పనకు, ఉద్యోగాలు సృష్టించేందుకు విద్యార్జన చేయాలన్నారు. ఇంజనీరింగ్ విద్యే కీలకభూమిక పోషిస్తున్న తరుణంలో ప్రతీ ఇంజనీరింగ్ విద్యార్థి నిరంతరం చదునే ధ్యాసగా శ్వాసగా సాగాలన్నారు. ఉపాధ్యాయులు బోధనకే పరిమితం కాకూడదని విద్యార్థుల్ని సామాజిక పురోగతికి ఉపయుక్తంగా నిలిచే విధంగా మలచాలన్నారు. ఎ.యు బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ప్రొఫెసర్ పి.శ్రీనివాసరావు ఉపన్యసిస్తూ సాంకేతిక రంగంలో వస్తున్న విప్తవాత్మక మారుపలకు అనుగుణంగా ఆధునాతన పద్దతులు ఉపయోగించి కొత్త ఆలోచనలతో, సరికొత్త ఆవిష్కరణకు విద్యార్థులు పాటుపడాలన్నారు. ప్రణాళికా బద్దంగా విద్యార్జన చేయాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అధ్యక్షతన జరిగిన వేడుకల సభలో జిల్లా పరిశ్రమలశాఖ సహాయ సంచాలకులు టి.వంశీమోహన్, వైస్ ప్రినిసపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు ప్రశంసా పత్రాలను అతిథులు అందించారు. తొలుత అంబేద్కర్ యూనివర్సిటీ పి.సీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆనందడోలికల్లో ఓలలాడించాయి. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు సభికుల్ని మంత్ర ముగ్దుల్ని చేశాయి. విద్యార్థులు తమ హావ భావాలతో ప్రదర్శించిన స్కిట్ ప్రదర్శనలు అక్కడి వారిని ఆలోచంఇపజేశాయి. విద్యార్థులు ఆలపించే గీతాలు శ్రోతల్ని తన్మయిత్వ పరిచాయి.

## ప్రకృతిపేరున మరో పార్టీ



**విజయనగరం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ప్రకృతి ఆధారంగా మరో కొత్తపార్టీ ఏర్పాటైంది. నేచురిజమ్ (ప్రకృతి వాదం) పేరున పార్టీని ప్రారంభిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు వాకాడ వెంకటనాయుడు చెప్పారు. విజయనగరంలోని ఒక హోటల్‌ల్లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ రాజకీయ పక్షాలతో పాటు పలు ప్రాంతీయ రాజకీయ పక్షాలలో కార్యకర్తగా పని చేసిన అనుభవంతో ప్రజలు అందరికీ వర్తించేలా ఒక రాజకీయపక్షాన్ని స్థాపించాలన్న తన ఆలోచనకి ప్రతిరూపమే ఈ నేచురిజమ్ పార్టీ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గాంధీ విగ్రహం ముందు సమైక్యాంధ్ర కోసం పది రోజుల పాటు అమరణ నిరహారదీక్ష కూడా చేపట్టడం జరిగిందన్నారు. ప్రకృతి ప్రాధాన్యతను తెలిజెప్పడం, కులంలేని భారతదేశాన్ని నిర్మించడం, ఓటరులో మార్పు తీసుకురావడం, వ్యక్తిగత విమర్శలు, బూతులు లేని రాజకీయ వాతావరణాన్ని ప్రజలకు పరిచయం చేయడం తదితర పార్టీ లక్ష్యాలను వాకాడ వివరించారు. తమ పార్టీ గుర్తింపు నిమిత్తం త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేయనున్నట్లు తెలిపారు.

## సమగ్ర వ్యవసాయ పద్ధతులపై శిక్షణ



**శృంగవరపుకోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మండలంలోని బొడ్డవర రైతుభరోసా కేంద్రం పరిధిలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, బెంగుళూరు లోని ఐ.సి.ఎ.ఆర్., ఎన్.బి.ఐ.ఎ.ఆర్‌ల సమన్వయంతో సమగ్ర వ్యవసాయ పద్ధతులపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం వ్యవసాయ పరిశోధనా కేంద్రం, విజయనగరం (ఏరువాక కేంద్రం) పరిధిలోని రెండు వందల వరకు భాగస్వామ్య గిరిజన కుటుంబాలతో, సమగ్ర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న చిన్నకారు రైతాంగానికి వ్యవసాయ, అనుబంధ రంగాలలో (పాడి, లేగదూడలు, కోళ్ళు, జీవాల పెంపకం) శాస్త్రవేత్తల సూచనలు పాటించడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చని నిర్ధారణ జరిగిందని తెలియజేశారు. మార్పు దిశగా పయనించి వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తిని సాధించుకోవచ్చని తెలిపారు. రైతుల అదనపు ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలని, పంటల్లో జీవ నియంత్రణ గురించి తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుతం గిరిజన ప్రాంతాల్లో రైతులు సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో పాటు ఆధునిక పంటలు, విలువ ఆధారిత పంటల ఉత్పత్తులు పండించే మార్గాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు రైతులకు సమగ్ర వ్యవసాయ పద్ధతులు, అనుబంధ రంగాలలో ఉత్పత్తులు పండించే విధానం, తదితర విధివిధానాలపై అవగాహన కల్పించారు. తదుపరి రైతులకు చిరుధాన్య విత్తనాలు, మేకలు, వనశ్రీ కోళ్ళు, డ్యూప్లెక్స్ కోడి గూళ్ళు, జీడి మామిడి అంట్లు, కూరగాయల విత్తనములు, గిరిజన రైతులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనా, ఎం.పి.టి.సి లక్ష్మి, నాయకులు మురళీరాజు, కేతా వీరన్న, సన్యాసిదేముడు, బెంగుళూరుకు చెందిన శాస్త్రవేత్తలు డా.ఎస్.ఎన్. సుశీల్, డా.కె.శ్రీదేవి, అనకాపల్లికి చెందిన సీనియర్ శాస్త్రవేత్త డా.జగన్నాధరావు, జిల్లా వ్యవసాయాధికారి, కొత్తవలస డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయాధికారి, విజయనగరం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు అనురాధ, శ్రీనివాసరావు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి కొళాయిలు ప్రారంభం

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు



**వేపాడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఇంటింటికి కొళాయి సౌకర్యము ఉన్నందున గ్రామస్తులంతా నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ పైడిరాజు కోరారు. మండలంలో చినగుడిపాల గ్రామ పంచాయితీ శివారు బోజంకి వానిపాలెంలో ఇంటింటి కొళాయిలు కార్యక్రమాన్ని సర్పంచ్ బోజంకి రామునాయుడు ఆధ్వర్యంలో ప్రారంభించారు. వేసవి కాలము వచ్చేసరికి ఈ గ్రామంలో మంచినీటి కోసం గ్రామస్తులంతా అనేక అవస్థలు పడేవారు. ఈ నేపథ్యంలో యువ సర్పంచ్ కృషి ఫలితంగా ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ నిధులు సుమారు 12 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఆ మేరకు 70 శాతం పనులు పూర్తి చేయగా మిగతా 30 శాతం పనులు నెలరోజుల వ్యవధిలో పూర్తి చేసి ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను పైడిరాజు ఆదేశించారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న తరుణంలో తమకు మంచినీటి సౌకర్యం కల్పించి నందుకు గ్రామస్తులంతా హర్షాన్ని వ్యక్తం చేస్తూ సర్పంచ్‌లకు, అధికారులకు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈ దేవి, చినగుడిపాల గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు, కార్యదర్శి చీపురుపల్లి శ్వేత, వర్క్ ఇన్స్పెక్టర్ కామేశ్వరరావు, వాలంటీర్ దేవుడు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలి



**విజయనగరం కలెక్టరేట్,ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** గర్భిణీలు,బాలింతలు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలలో క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందివ్వాలని ఐసిడిఎస్ గంట్యాడ ప్రాజెక్టు అధికారిణి ఉమాభారతి కోరారు. బుధవారం స్థానిక 30వ వార్డు పరిధి ధర్మపురిలో గల మూడు అంగన్వాడీ కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భరంగా ఆయా కేంద్రాల సిబ్బందికి పలు సూచనలు అందజేసారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని,క్రమం తప్పకుండా బాలింతలకు,గర్భిణీలు,చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

గురువారం, 13 ఏప్రిల్ 2023

## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.నాగలక్ష్మి



**విజయనగరం, ఏప్రిల్12 (ప్రభాత వార్త) :** జిల్లా కలెక్టర్‌గా ఎస్.నాగలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. కలెక్టర్‌గా తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగలక్ష్మికి జిల్లా అధికారులు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, ఎన్‌జీఓలు, వివిధ శాఖల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**సమన్వయంతో ముందుకు వెళ్తాం :**

ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని సమన్వయంతో పని చేసి, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. తమను నేరుగా కలిసి సమస్యలు ఏవైనా చెప్పుకోవచ్చని సూచించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రతీ ఒక్కరూ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** నగరంలోని 43వ డివిజన్లో 26.05 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభోత్సవాలు చేశారు. ప్రారంభ వారోత్సవాలలో భాగంగా ఈరోజు పాల్‌నగర్ ప్రాంతంలో రహదారులు ప్రారంభించి ప్రజాభినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ వి.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో జరుగుతున్న అభివృద్ధి గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు శంకుస్థాపనలు వారోత్సవాలు చేపట్టి సుమారు మూడు కోట్ల రూపాయలతో పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు. పూర్తయిన పనులకు ప్రారంభ వారోత్సవాలుగా చేపట్టి ప్రతిరోజు లక్షల రూపాయలు విలువచేసే అభివృద్ధి పనులు ప్రారంభించడం ప్రజల అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ఆయన చూపుతున్న శ్రద్ద వల్లనే నగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రధాన జంక్షన్ల సుందరీకరణతో నగరీకరణ దిశగా అడుగులు పడ్డాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ దాసరి సత్యవతి, డివిజన్ నాయకులు వంతరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**విజయనగరం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** గత మూడురోజులుగా విజయనగరంలో తీవ్రంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పాదచారులకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర వాసవీ ఫౌండేషన్ పిలుపు మేరకు జిల్లా వాసవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు లాంతర్లు జంక్షన్ వద్ద 'చలి వేంద్రం 'ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు మండవిల్లి వెంకటరాజు తెలిపారు. వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ మజ్జిగ, నిమ్మరసం తదితర ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జోనల్ అధ్యక్షుడు తవ్వా మోహనరావు మాట్లాడుతూ ఎండలు ఎక్కువుగా వున్నందున ఉదయం 12 గంటలలోపు ఇంటికి చేరెలా జాగ్రత్తలు పాటిస్తే వడదెబ్బకు గురికాకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఛైర్మెన్ రవ్వా వెంకటేశ్వరరావు, కొ ప్రాజెక్టు ఛైర్మెన్ తమ్మన మల్లికార్జునరావు, ఫౌండేషన్ కార్యదర్శి ఏడుకొండలు, రాంజీ,శాఖా సత్యన్నారాయణ, బోడా నానాజీ, గుంపిన నారాయణరావు, నరసింహమూర్తి, బండారు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి రోజువారీ క్యాన్సర్ వైద్యం




**విజయనగరం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** రోజువారీ క్యాన్సర్ వైద్యాన్ని విజయనగరంలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డాక్టర్ వంశీధర్ పుట్రేవు చెప్పారు. విజయనగరంలోని గుమ్చీ రోడ్డులో ఉన్న శ్రీ విశాఖ డాక్టర్ ప్లాజాలో ప్రారంభించిన డైలీ క్యాన్సర్ క్లినిక్‌లో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీధర్ మాట్లాడుతూ విశాఖకు చెందిన బ్రిందా క్యాన్సర్ హాస్పటల్ ప్రస్తుతం విజయనగరంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రతీరోజూ క్యాన్సర్ నిపుణులు నగరప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. దీనివల్ల విశాఖకు వ్యయప్రయసలతో క్యాన్సర్ వైద్యం కోసం వెళ్ళే శ్రమ తప్పుతుందన్నారు. తొలిదశలోనే క్యాన్సర్‌ను గుర్తించి తగు విధంగా చికిత్స అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు విశాఖలో క్యాన్సర్‌కు చికిత్స తీసుకున్నవాళ్లు కూడా విజయనగరంలోనే ఇకపై దానిని కొనసాగించవచ్చనన్నారు.

## సమస్యలు తెలుసుకునేందుకు గడపగడప కార్యక్రమం

### ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య



**దత్తిరాజేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ప్రజల యొక్క సమస్యలు తెలుసుకునేందుకు గడపగడప కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. బుధవారం మండలంలోని దాసుపేట గ్రామంలో గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పలనర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించి, అడిగి తెలుసుకున్నారు. ఇంకా సంక్షేమ పథకాలు అందని అర్హులు ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గడపగడపలో వచ్చిన సమస్యలను. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు. జడ్పిటిసి రౌతు రాజేశ్వరి వైస్ ఎంపీపీ. మిత్తిరెడ్డి రమేష్ నాయుడు. జిల్లా బీసీ సెల్ ఛైర్మన్ మంత్రి అప్పలనాయుడు. జేసీఎస్ కన్వీనర్ మహాదేవ ఫణీంద్ర వైసీపీ నాయకులు సిరిపురం శంకర్రావు శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


**పబ్లిక్ నోటీసు**

**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్**

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)

రి. నెం. ABC - CS/006/2015

HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖాపై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా బ్యాంకుకు తెలియపరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
|---|---|---|
| 1 | Sri Reddi Ayyappa, GI no : 30607 S/o.Reddi Narsinga Rao, #1-181, Sivalaym Street, Punyagiri Road, S Kota Mandal, Vizianagaram-535145 Ph No: 9849065410 / 7702821687 | The property an extent-of 172.22Sq. yards of site in two items (132.22 Sq. Yards in items no.1 and ½ share of 40 sq. yards in item no. 2 i.e Passage) with RCC roofed construction therein, in R.S No: 169-6(P) & 7(P), Siri Layout, Plot No:23(P), Assessment No: 10611 situated at Srungavarapukota (V,GP & M), Vizianagaram District. Value : Rs. 51.30 Lakhs |
| | VIZIANAGARAM Date: 11.04.2023 | Branch Manager M V N MURTY Cell: 9281029462/8555833588 |

## నేడు విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ



**వంగర, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
నేడు రాజాంలో నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన విభిన్న ప్రతిభవంతు లందరికీ ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీలో భాగంగా ముందుగా అంగ వైకల్యం గల వారిని ఎంపిక చేయను న్నట్లు వంగర ఎంపీడీవో వి.శ్రీనివాస రావు బుధవారం తెలిపారు. వీటికోసం నేడు రాజాంలో గల వెంకటేశ్వరకల్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వాహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ శిబిరానికి వంగర, రేగిడి, సంతకవిటి, రాజాం, మండలాల్లో ఉన్నటువంటి వివిధ రకాల అంగవైకల్యం గల వారందరూ అక్కడకు చేరుకోవలసి ఉంటుందన్నారు. అక్కడ, వైకల్య శాతాన్ని బట్టి ఈ పరికరాలకు ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి, భారత ప్రభుత్వంచే గుర్తించబడిన ప్రముఖ కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం "అలిమ్ కో" వారి సహాయంతో చీపురుపల్లి రోడ్డు రాజాం నందు జిల్లా యంత్రాంగం సహాయంతో గుర్తింపు శిబిరం నిర్వహించి ఉచిత ఉపకరణాలు అంటే మూడు చక్రముల సైకిల్, వీల్ ఛైర్, చెవిటి మిషన్, బ్యాటిరీ ఆపరేటింగ్ మూడు చక్రముల బండి తదితర సహాయ వస్తు పరికరాలు పంపిణీ కోసం వికలాంగులను పరిశీలించన్నట్లు ఎంపీడీవో శ్రీను చెప్పారు.

## కొత్త పనులకు అంచనాలు తయారు చేయాలి



**సంతకవిటి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
మండలంలో బుధవారం ఏపీఓలకి ఈసీలకి ఎఫ్ఏలకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాధచారి గత సంవత్సరంలో అయిన పనిపై సోషల్ ఆడిట్ జరుగుతుందని సూచించారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరూ కొత్త పనులకి అంచనా వేసి ప్రతి ఒక్కరూ వేతనదారులకి సక్రమంగా పని ఉండేటట్లు చూడాలన్నారు. వేసవికాలం రావడంతో తొందరగా పనికి వెళ్లి ఎండ ఎక్కే సమయానికి ఇంటికి రావాలని సూచించారు. సాయంత్రం మూడు గంటల నుంచి 5:30 వరకు పని చేయాలని చెప్పారు. రోడ్లకు ఇరువైపు మొక్కలు వేయించాలని సూచించారు. నీరు చెట్టు కార్యక్రమం బాగా అభివృద్ధి చెందాలని చెప్పడం జరిగింది.

## బొబ్బిలి తెలుగుదేశం ప్రచార రథం సిద్ధం



**బొబ్బిలి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
బొబ్బిలి నియోజకవర్గ ప్రచార రథం సిద్ధం చేశామని ఆర్‌విఎస్‌కెకె రంగారావు, బేబినాయన తెలియజేశారు. బుధవారం స్థానిక కోటలో తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జి బేబినాయన ఆధ్వ ర్యంలో తనవ్యక్తిగత పార్టీ వాహనం సిద్ధం చేసామన్నారు. ఈ వాహనాన్ని వేణుగోపాలస్వామి ఆలయంలో, డాడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమమానికి పార్టీనాయకులు, కార్య కర్తల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హరిజన వీధిలో వృధాగా పోతున్న నీరు



**రాజాం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
మున్సిపాలిటీ పరిధిలో ఉన్న హరిజనవీధిలో మంచినీటి పైప్‌లైన్ మరమ్మతుకు గురై లీక్ అవడంతో వృధాగా పోతున్న మంచినీరు. ఇలా లీక్ అవడంతో మంచినీటి సరఫరా సరిగా రావడం లేదని స్థానికులు ఆందోళన చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మతుకు గురైన మంచినీటి పైప్‌లైన్‌ను బాగు చేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు నియమికపత్రాలు అందజేత



**సంతకవిటి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
మండలంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్.జగన్‌మోహన్‌రావు కొత్తగా ఎంపికైన ఫీల్డ్ అసిస్టెంట్లు పప్పల సంధ్య, వాల్తేరు ఎస్.రంగారావు, తమరం ప్రసాద్‌రావు, కాకరపల్లి ఈ ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లకు నియమికపత్రాలను అందజేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ విధులను సక్రమంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. అక్రమాలకు అన్యాయాలకు చోటు ఇవ్వకూడదని ఆయన చెప్పారు.

## అభివృద్ధి పనులు చెడగొట్టే పని మానుకోవాలి




**శృంగవరపుకోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేపట్టిన సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా గత రెండు రోజులుగా తాను శాసనసభ్యురాలిగా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనులు వద్ద సెల్ఫీ తీసుకుని ఛాలెంజ్ చేయటం వల్ల బుధవారం శృంగవరపుకోట నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు, విద్యార్థులు పడుతున్న కష్టాలు తెలుసుకోలేని, అభివృద్ధి పనులు చేయలేని చేతకాక గుర్తుతెలియని వ్యక్తులు, నేను శాసనసభ్యురాలుగా ఉన్న 2014 నుండి 2019 సమయంలో జామి మండలం, రామభద్రపురం గ్రామం వద్ద ఎల్ కోట అలమండ రైల్వే స్టేషన్ నుండి కిర్ల మెరక వరకు సిమెంట్ రోడ్లు నిర్మాణం సుమారు రూ.44 లక్షల వ్యయంతో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వం హయాంలో నిర్మించడం జరిగింది. కానీ గత రెండు రోజులు నుండి నేను సెల్ఫీ ఛాలెంజ్ చేయటంతో అది చూసి ఓర్వలేక గుర్తు తెలియని వ్యక్తులు చిల్లరి వేశాలు వేసుకోని శిలాఫలకాలను ధ్వంసం చేసి శునకానందాన్ని పొందడం తప్పా, రాష్ట్ర ప్రజల భవిష్యత్ ను ఆలోచించని ఈ దుర్మాగ ప్రభుత్వం భవనాలను కూలకొట్టడం, ఉన్న భవనాలకు రంగులు వేయడం, అప్పటి టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి పనులను కూడా లేనట్టు ప్రజలకు చూపించడం హాస్యాస్పదం అని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గుండెల్లో తెలుగుదేశం పార్టీ గూడుకట్టుకొని ఉందన్న విషయం సైకో జగన్ రెడ్డి కి తెలుసుకోలేక, మరోపక్క మా యువనాయకుడు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి సైకో ముఖ్యమంత్రి మరియు వారి ఎమ్మెల్యేలు కొట్టిమిట్టిలాడుతూ అల్లాడిపోతున్నారు అని ఎద్దవా చేశారు. ఆ శిలా ఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరఫున పోలీస్ వారిని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో నెల్లిమర్ల క్రీడాకారుల ప్రతిభ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
చిత్తూరు జిల్లాలో గత రెండురోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో నెల్లిమర్లకు చెందిన ఇద్దరు క్రీడాకారులు సాధించారు. నెల్లిమర్లకు చెందిన సిగడపు శరత్‌కుమార్ 74 కిలోల విభాగంలో రజత పతకం సాధించగా, మిరియాల సునీల్‌కుమార్ 65 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు కుస్తీ శిక్షకుడు వడ్డాది వెంకటకుమార్ చెప్పారు. వీరికి ప్రయాణ ఖర్చుల నిమిత్తం రెండు వేల రూపాయిల ఆర్థిక సాయం చేసి సగడపు ఆదినారాయణ ప్రోత్సాహం అందించినట్లు వెంకటకుమార్ తెలిపారు. విజేతలుగా నిలిచిన శరత్‌కుమార్, సునీల్‌కుమార్‌లను కోచ్ వెంకట్‌తో పాటు ఆదినారాయణ అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ సదుపాయాలు కల్పిస్తే భవిష్యత్తులో జరిగే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ సీఐగా నర్సింహమూర్తి



**విజయనగరం క్రైం ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
స్పెషల్ బ్రాంచ్ సీఐగా నర్సింహ మూర్తి ఇ.నర్సింహమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం ఎస్పీ. ఎం.దీపికను మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీసు కంట్రోల్ రూం సిఐగా పనిచేసి ఆయన బదిలీ పై స్పెషల్ బ్రాంచ్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

### ఎంవిజిఆర్ కళాశాలలో రెండురోజుల పాటు

## నేషనల్ టెక్నికల్ స్టూడెంట్ సింపోసియం




**విజయనగరంటౌన్, ఏప్రిల్12 (ప్రభాత వార్త) :**
డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్, ఎం.వి.జి.ఆర్.కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 12, 13 తేదీలలో రెండు రోజుల సింపోజియం-2023 నేషనల్ టెక్నికల్ స్టూడెంట్ సింపోసియం నిర్వహించారు. దీనికి సంబంధించి, బుధవారం సెమినార్స్-2023 ప్రారంభ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ చీఫ్ సైంటిస్ట్, సిఎస్ఐఆర్, భువనేశ్వర్, మాజీ ప్రెసిడెంట్ ఐఇఇ డా. రఘుపాత్రుని భీమారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గౌరవ అతిథి డా.రఘుపాత్రుని భీమా రావు కెమికల్ ఇంజనీరింగ్ ప్రాధాన్యత గురించి తెలియజేశారు. పర్యావరణ సమతుల్యత, ఇంధన వనరుల పొదుపు, నీటి వనరుల పొదుపు తదితర సహజ వనరుల సద్వినియోగం ప్రకృతిని కాపాడటంలో అధ్యయనం చేస్తూ కొత్త కొత్త శాస్త్ర, సాంకేతిక పద్ధతులను అభివృద్ధి చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కెమికల్ ఇంజనీర్లు కృషి చెయ్యాలని, ఈ పద్ధతులను మరింత మెరుగైన విధానాలుగా ముందుకు తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా. వై.ఎం.సి శేఖర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల పరంగా ఈవెంట్‌కు ఇతర సంస్థల నుండి వచ్చిన స్పందన పట్ల చాలా సంతోషం వ్యక్తపరిచారు. విద్యార్థుల నుండి ఉత్తమ అవుట్‌పుట్ తీసుకురావడానికి సహాయపడే ఈ రకమైన సింపోజియం నిర్వహిస్తునందుకు డిపార్ట్‌మెంట్‌ని అభినందించారు. కెమికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతి, సెమినార్స్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ బి. సర్వారావు సింపోజియంలో నిర్వహిస్తున్న వివిధ సాంకేతిక కార్యక్రమాలను వివరిస్తూ పేపర్, పోస్టర్ ప్రెజెంటేషన్‌లు, ప్రాజెక్ట్ ఎక్స్‌పో కోసం వివిధ సంస్థల నుండి సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి కెమికల్ ఇంజనీరింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలవ డిజైన్ మార్పు చేయాలి

### పోలవరం ఎడమ కాలువ సూపరిండెంట్ ఇంజనీర్‌ను కలిసిన రైతు సంఘం నాయకులు



**విజయనగరం, ఏప్రిల్12 (ప్రభాత వార్త) :**
ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలవ డిజైన్ మార్పు చేయాలని పోలవరం ఎడమ కాలువ సూపరిండెంట్ ఇంజనీర్ కలిసి రైతు సంఘం నాయకులు కోరారు. ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సూచన మేరకు రాజమండ్రిలో ఉన్న పోలవరం ఎడమ కాలువ సూపరిండెంట్ ఇంజనీర్ ఏసుబాబుని కలవడం జరిగింది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలవ డిజైన్ మార్పు గురించి వివరించడం జరిగింది. దానికి సముఖంగా స్పందించినటువంటి ఇంజనీర్ క్రింది ఆఫీసర్లను సాధ్య అసాధ్యలను పరిశీలించమని చెబుతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతు సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, సుజల స్రవంతి పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు బోధంకి గౌరినాయుడు, పోరాట కమిటీ కన్వీనర్ చల్లా జగన్ ఇతర రైతు నాయకులు పాల్గొన్నారు.

## సెంచూరియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**బొండపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
సెంచూరియన్ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం గరుడబిల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఈ శిబిరంలో పలువురు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ పరీక్షలో నలుగురికి కాటారాక్ట్, కంటి లోపాలు పది మందికి టెరేజియం, ముగ్గురికి ఉన్నట్లు గుర్తించారు. గ్రామ సర్పంచ్ బొద్దల కృష్ణవేణి, ఎంపిటిసి పాలూరు జోగమ్మ, అప్టోమెట్రి విభాగపదితి శ్రావణి, అధ్యాపకురాలు అలనా బొద్దల చిన్నంనాయుడు, ఈశ్వర్ పాల్గొన్నారు. కంటి శిబిరాలు విరివిగా చేపట్టాలని రిజిస్ట్రార్ ప్రొ.పి.ఎస్.వి.రమణరావు కోరారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.రాజు విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

### సంక్షేమ ఫలాలు అందిస్తున్న

## జగన్ సర్కార్‌కి అండగా ఉండండి

### - జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**గరివిడి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
సంక్షేమ పాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి, అండగా ఉండాలని ప్రజానీకానికి జడ్పీఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. బుధవారం సాయంత్రం గరివిడిలో మా భవిష్యత్ నువ్వే జగన్ కార్యక్రమంలో చిన్నశ్రీను ప్రజలకు జగన్ సర్కార్ చేస్తున్న సుపరిపాలనపై అంశాలు వివరించారు. ప్రజల మద్దతు వైకాపా ప్రభుత్వానికి అందివ్వాలన్నారు. సంక్షేమ పథకాలపై ఆరాతీసి ఎవరెవరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. మానమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లని ఆయన అతికించి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకున్నారు. ప్రజా మద్దతుని కూడగట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎ.ఎం.సి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, బమ్మిడి కార్తీక్, కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, నీలాద్రి సూర్యనారాయణ, వలిరెడ్డి లక్ష్మణ, గుడివాడ వెంకట శ్రీరాములనాయుడు, రామకృష్ణరాజు, పి.కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజాదరణతో వైకాపాశ్రేణుల్లో ఆనందం తొణికిసలాడింది.

## ఈ నెల 15 నుంచి 18 వరకు గ్రామ సభలు

**లక్కవరపుకోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
మండలంలో గల 31గ్రామ పంచాయతీలకు సంబంధించి 2023వ సంవత్సరం ఏప్రిల్ నెల మొదటి విడత చట్టబద్ధమైన గ్రామసభలు ఎల్.కోట మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావు బుధవారం విలేకర్లకు తెలిపారు. ఈ గ్రామ సభల్లో వార్డు సభ్యులు ఎంపిటిసి సభ్యులు గ్రామసభ సభ్యులు, ఓటర్లు గ్రామ ప్రజలందరూ పాల్గొంటారని గ్రామ సభలు 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ

**రామభద్రపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రముఖ కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం అలిమ్ కోలి వారి సహాయంతో బొబ్బిలి నియోజకవర్గంలో ఈనెల 12న కళాభారతి ఆడిటోరియం వద్ద జిల్లా యంత్రాంగం సహాయంతో గుర్తింపు శిబిరం నిర్వహించి మూడు చక్రముల సైకిల్, వీల్ ఛైర్, చెవిటి మిషన్, బ్యాటిరీ ఆపరేటింగ్ మూడుచక్రాల బండి సహాయ వస్తు పరికరాలు పంపిణీ జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. లోపాలు ఉన్న విభిన్న ప్రతిభావంతులకి ప్రతి విభిన్న ప్రతిభావంతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సహాయ ఉపకరణాలు ఉచితంగా సుమారు రెండు నెలల కాలంలో అందించబడును.కనుక బొబ్బిలి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని సచివాలయ పంచాయతీ సెక్రటరీలు వెల్ఫేర్ అసిస్టెంట్లు ఐఈఆర్పీ ,స్పెషల్ స్కూల్ అసిస్టెంట్స్ మరియు వాలంటీర్లు విభిన్న ప్రతిభవంతులు ఒక్కరిని కూడా విడిచిపెట్టకుండా గుర్తించి ఈ గుర్తింపు శిబిరాలకు వచ్చేటట్లు చేసి వారు ఉచితంగా సహాయ ఉపకరణాలు పొందడానికి సహకరించాలని గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు ఆదేశించి ఉన్నారు.దీనిని మండల స్థాయిలో మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించారు.

## అభివృద్ధి, సంక్షేమమే వైకాపా అజెండా

### - జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వెల్లడి



**గుర్ల, ఏప్రిల్ 12 (ప్రభాత వార్త) :**
గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పన సారధిగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం గోసాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ మౌళిక వశతలు కల్పనకు చర్యలు చేపట్టినట్టు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో మాట తప్పకుండా హామీలు ఇస్తూ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజల్లో విశ్వసనీయత చెక్కు చెదరలేదని పేర్కొన్నారు. మూడున్నర ఏళ్లలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఏకైక సీఎం జగన్ అని పునరుద్ఘాటించారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావులేకుండా అవినీతి రహిత పాలన, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. యువతకు ఉపాధి కల్పన, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, జగనన్న విద్యాదీవెన, విద్యాకానుక, అమ్మఒడి, మత్స్యకార భరోసా, కాపునేస్తం, అగ్రకులాల్లోని పేదలకు ప్రత్యేక కార్పొరేషన్ల ద్వారా అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగు తున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాలు అమలు పరుస్తూ మూడేళ్లుగా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు, జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాని కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు, జెడ్పిటిసి శీర అప్పలనాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతి రావు, బెల్లాన బంగారునాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధేయవాదంలో ఉద్యమం నిర్వహిస్తాం..!

### - అమరావతి ఎపి జెఎసి అధ్యక్షుడు బొప్పరాజు



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
ఉద్యోగులకు న్యాయం చేసే వరకు గాంధేయవాదంతో ఉద్యమం నిర్వహిస్తా మని ఎపి జెఎసి రాష్ట్ర ఛైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఎపి జెఎసి అమరావతి ప్రకటిం చిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం గాంధేయవాదంతోనే నిరసన కార్యక్ర మాలను చేపడతామని తెలిపారు. ఇప్పటికే అమరావతి ఎపి జెఎసి ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమా లను చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరమ న్నారు. తమకు చట్టబద్ధంగా రావాల్సిన బకాయిలు గురించి సరైన వివరణ ఇవ్వడం లేదని, జీతాల విషయంలో ఎన్నిసార్లు అడిగినా ప్రభుత్వం నుంచి కనీస సమాధానం కూడా లేదన్నారు. ప్రతి నెలా జీతం ఏ సమయానికి పడుతుందో కూడా తెలియని పరిస్థితుల్లో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఉందని పూర్తి స్థాయిలో అన్ని లెక్కలు చేప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అర్థికపరమైన అంశాలను ప్రభుత్వ ఉద్యోగులకే చెప్పకపోతే ఇంక ప్రజలకు ఏం చెబుతారని, తెలంగాణలో ఉద్యోగులకు ఎలాంటి బకాయిలు లేవన్నారు. రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, ఇంతగా ఉద్యోగులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వలో చలనం లేకపోవడం విచారకరమన్నారు. సిఎఫ్ఎంఎస్ వ్యవస్థ ఉద్యోగుల పాలిట ప్రస్తుతం ఉరితాడు అయిందని, ట్రెజరీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నేతలు పాల్గొన్నారు.

## మే 1న పైడితల్లి అమ్మవారి దేవర మహోత్సవం

### ఉత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నాం: ఇ.ఓ సుధారాణి



**విజయనగరం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి దేవర మహోత్సవం మే 1వ తేదీన నిర్వహించి ఆ రోజున అమ్మవారిని వనం గుడి నుండి చదురుగుడికి తీసుకు వచ్చే కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.ఎల్.సుధారాణి వెల్లడించారు. ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు, ట్రస్టు బోర్డు సభ్యులతో కలిసి అమ్మవారి కళ్యాణ మంటపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉత్సవ విశేషాలను తెలిపారు. మే 1వ తేదీన సాయంత్రం 400 గంటలకు ఆలయ సంప్రదాయాల ప్రకారం వనం గుడి నుండి అమ్మవారు బయలుదేరి హుకుంపేటలో గల ఆలయ పూజారి ఇంటికి చేరుకుంటారని, రాత్రి 10 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 2వ తేదీ ఉదయం 630 గంటలకు మూడు లాంతర్లు వద్ద నున్న చదురు గుడికి చేరుకుంటారని తెలిపారు. దేవర ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ట్రస్టు బోర్డు సభ్యులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ ఉత్సవంలో భక్తులంతా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పేర్కొన్నారు. ఈ ఉత్సవానికి సంబందించి ఆలయ తలయారీ ద్వారా ఈ నెల 24న చాటింపు వేయిస్తున్నామని చెప్పారు. ఈ పత్రికా సమావేశంలో ట్రస్టు బోర్డు సభ్యులు పతివాడ వెంకట రావు, ఎం.కే.బి.శ్రీనివాస రావు, బలివాడ పార్వతి, గంధం లావణ్య, ఎస్.అచ్చి రెడ్డి, చిల్లా పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన సుదీర్ఘ నిరీక్షణ..!

### - 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు పోస్టింగులు



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
సుదీర్ఘ కాలంగా వేచి చూస్తున్న 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల కల ఎట్టకేలకు ఫలించింది. రెండున్నర దశాబ్దాల క్రితం డిఎస్సీ పరీక్ష రాసి ఫలితాలు కోసం వేచి ఉన్న అభ్యర్థులకు బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగులిచ్చారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 1998 డీఎస్సీలో విజయనగరం జిల్లాలో క్వాలిఫై అయిన 504 మందికి గాను ఖాళీగా ఉన్న 489పోస్టులను కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేసే ప్రక్రియను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఏ ముఖ్యమంత్రి 1998 డీఎస్సీ అభ్యర్థికి కోసం ఆలోచించిన విధంగా గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించి అన్ని అడ్డంకులు తొలగిస్తూ వారికి అండగా నిలిచి పాదయాత్రలో వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నేపథ్యంలో నేడు వారికి ఉద్యోగాలు కల్పిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ముఖ్యమంత్రికి అండగా ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి, విద్యా శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ చొరవతో ఈ అవకాశం కలిగిన అభ్యర్థులు అధ్యాపకులుగా సమాజంలో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించుకున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ డాక్టర్ ఎం అశోక్ కుమార్ గారు, డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్ గారు, డిఇఒ లింగేశ్వర్ రెడ్డి గారు మరియు 1998 డీఎస్సీలో క్వాలిఫై అయిన అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

**మక్కువ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
మండలంలో నూతనంగా పది ఉపాధ్యాయులు పోస్టులను భర్తీ చేస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి మల్లేశ్వరరావు తెలియజేశారు. ఈ నూతనంగా భర్తీ అవ్వనున్న ఉపాధ్యాయులు 1998 డిఎస్సీ అభ్యర్థులుగా తెలిపారు. బుధవారం కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తవడంతో వెంటనే గురువారం విధులకు హాజరవ్వాల్సిందిగా తెలిపారు. వీరికి మార్కొండపుట్టి, పతగాసీల, చెముడు, బాగుజుల, మెండంగి, అలగురువు, మెట్టవలస, కె.పెద్దవలసలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ఉపాధ్యాయుల్లో ఒకరు పోల అప్పారావు ప్రస్తుత ఎంపిటిసిగా కొనసాగుతున్నారు.

## రూ. 25 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



విశాఖలో 58వ వార్డులో 25 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. వాణిపాలెం గ్రామంలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ సౌజన్యంతో 18.20 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన తలపెట్టిన గ్రామ సామాజిక భవనం శంకుస్థాపన కార్యక్రమం, 5 లక్షల రూపాయలు ఖర్చుతో చేసిన ఓపెన్ జిమ్, 1.50 లక్షల రూపాయల ఖర్చుతో చేసిన బోరుబావిని ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని పశ్చిమ నియోజకవర్గం



సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు. తదనంతరం ఎదురువాణి పాలెం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రతి గడపకు ఏ విధంగా చేరాయో తెలుసుకొని వారు ఆ ప్రభుత్వం వల్ల ఏ విధంగా లబ్ది పొందారో వారి మాటల్లోనే ఆనంద భాష్పాలతో అక్క చెల్లెలు, అవ్వలు ప్రేమతో చెప్పిన మాటలు విని అభిమానంతో వారికి చేసిన మేలు ను జగనన్న ప్రభుత్వంపై ఉన్న విశ్వాసంతో వచ్చే ఎన్నికల్లో మరల జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మా అందరిపై ఉందని లబ్దిదారులు అర్హులైన గ్రామస్తులు అందరూ ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ అధ్యక్షులు గుబిలించిన కృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ బిసి కృష్ణ, 59వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్, జెసిఎస్ కన్వీనర్లు పిల్లా కన్నబాబు, 90వ వార్డు నాయకులు నమ్మి శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి వి రమణి, స్థానిక నాయకులు ఎదురు అప్పలస్వామి ఎదురురాజు, డి వేణుగోపాలరెడ్డి, అప్పలరెడ్డి, ప్రసాద్‌రెడ్డి రామారావు, గోవిందు కన్నబాబు, వెంకటలక్ష్మి, సత్య సుబ్బలక్ష్మి, రామారావు, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఫెర్టిలైజర్స్ ప్రతినిధులు ఈ రంగనాయకులు సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, హెడ్ ఈహెచ్ఎస్ కె శ్రీకాంత్, పిల్లా నారాయణ పాత్రుడు, వెంకటరమణ, సిఎస్ఆర్ డిప్యూటీ మేనేజర్ వేణుగోపాలరెడ్డి, గ్రామస్తులు, పార్టీ నాయకులు, మహిళలు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్య, ఉద్యోగ ఉపాధి మా బాధ్యత

### విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజ్



విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మా విద్యార్థులకు విద్య ఉద్యోగం ఉపాధి కల్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకి బాట వేయడమే మా బాధ్యత అని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజీలో సర్వజ్ఞ సంస్థ ఆధ్వర్యంలో నెం1 ఓటిటి సారధ్యంతో ఏప్రిల్ 28న నరవలో గల కాలేజీలోని దేశస్థాయి పెట్టుబడి దారులు వెంచర్ కా ్యపిట్లిస్టు అంతర్జాతీయ స్థాయి నిపుణులు విశాఖ జిల్లా ప్రజా ప్రతినిధులు మంత్రులు, ఎంఎస్ఎం ఈ ముఖ్య అధికారులు బ్యాంకు అధికారులు యువౌత్సాహికులు వేత్తలు స్టూడెంట్స్ దర్బార్ నిర్వహించారు. దానికి సంబంధిత పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్వజ్ఞ సంస్థ సీఎండీ మంచాల సాయి సుధాకర్ నాయుడు సీఈఓ డా.డోలేనాథ్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంపొందించడానికి సాంప్రదాయపరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధుల సమీకరణ పథకాన్ని నిరోద్యోగులకు ఉపాధి కల్పించటం కోసం నిధులు సమీకరణ పథకాన్ని నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖ మంత్రుల యుద్ధప్రాతిపదికన అమలు చెయ్యాలని అన్నారు. ఈనెల 28న ఈ కార్యక్రమానికి ఆసక్తి కలిగినవారు రెజిస్ట్రేషన్ కోడ్, పాస్‌ల కోసం ఈ నెంబర్‌కు 9392502849 వాట్సప్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## ప్రపంచ నోటి ఆరోగ్య దినాచరణతో వివిధ చొరవలతో సెన్సొడైన్ భారతీయులు

### బి సెన్సిటివ్ టు ఓరల్ హెల్త్

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మార్చి నెల 13 నుంచి 31 వరకు ఒక ప్రచారోద్యమాన్ని ప్రారంభించింది. వినియోగదారులు తమంత తాముగా నోటి సంరక్షణ గురించి తెలుసుకునేలా వారి అవగాహన కల్పించడానికి ఒక ప్రాధమిక దంతనిపుణుడి సంప్రదింపునకు వారికి వీలు కలిగించడానికి ఈ ప్రచారోద్యమం బి సెన్సిటివ్ టు ఓరల్ హెల్త్ ప్రారంభించింది. ఇండియాలో 70 నగరాలలో 5వేల మంది రోగులకు లక్ష్యంగా చేసుకొదని దంత పరిశుభ్రత నోటి సంరక్షణ గురించిన ప్రాధమికాంశాలపై అవగాహన కల్పించడానికి సెన్సొడైన్ బృందం దాదాపుగా 500 శిబిరాలను ఏర్పాటు చేయాలని యోచించింది. దాదాపు 30వేల మందికి ఉచిత దంత సంప్రదింపులను ఇవ్వడానికి లక్ష్యంగా చేసుకొంది. నోటి సంరక్షణ ఫలితాంశాలను మెరుగుపరచుకోవడానికి మంచి నోటి పరిశుభ్రత నిర్వహణ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలనే మా నిబద్ధతకు ఈ చొరవలు ప్రతిబింబంగా ఉంటాయని అన్నారు.

## 11వ వార్డులో 'మా నమ్మకం నువ్వే జగన్'

ఆరిలోవ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ ఆదేశాలు మేరకు స్థానిక 11వ వార్డు 15వ సచివాలయం పరిధిలోగల పార్వతీనగర్‌లో 'మా నమ్మకం నువ్వే జగన్' అనే ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల సమాచారంతో ముద్రించిన కరపత్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు కాళ్ళ సూరిబాబు, షేక్ గౌష్య, వార్డు బిసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాస్, కాళ్ళ అప్పలరాజు, కనకల పైడిరాజు, చొక్కర రఘు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## 40 ఏళ్ళలో ఉన్నవారు కంటి పరీక్షలు చేయించుకోవాలి

### ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యనిపుణులు డా॥ శివాని కొడాలి

ఆరిలోవ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త





వనమందరం పెరుగుతున్న వయస్సును ఒకే విధంగా అనుభవించము, కానీ మద్య వయస్సులలో దాదాపు విశ్వవ్యాప్తమైన సూచిక ఒకటి ఉందని, తగ్గుతున్న కంటిచూపు (ప్రెస్బయోపియా) అదనంగా, పొడిబారిన కళ్ళు, శుక్లం, గ్లకోమా, మధుమేహం రెటినోపతి, వయో-సంబంధిత మాక్యులర్ క్షీణత వంటి కొన్ని కంటి వ్యాధులు వృద్ధాప్యంలో సర్వసాధారణమని, 40 ఏళ్ళలో ఉన్నవారు తప్పని సరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యనిపుణులు డా॥ శివాని కొడాలి ఒక ప్రకటనలో తెలిపారు. దృష్టి హాని, పార్శ్వదృష్టి హాని, దృష్టిలో హెచ్చుతగ్గులు, ఫ్లోటర్లు లేదా మెరుపులు లేదా వక్రంగా చిత్రాలను చూడటం ఈ కంటి సమస్యలు వయస్సు జీవనశైలి సంబంధిత ఇతర ఆరోగ్య సమస్యలకు సంబంధించినవి తెలిపారు. స్త్రీలకు మనోపాజ్ సమయంలో హార్మోనులలో మార్పులు కూడా కంటి సమస్యలను ప్రేరేపించవచ్చునని, అనేక వైద్య మరియు సాంకేతిక పురోగమనాలతో చాలా కంటి సమస్యలను క్రమబద్ద మూల్యాంకనలు మరియు సముచిత చికిత్సతో నివారించవచ్చునన్నారు. అందుకే మంచి కంటి ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి ఒక నివారణ చర్యగా 40లలో ఉన్న వారు వార్షికంగా వ్యాకో చింపజేసి చేసే కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం

5వ పేజీ తరువాయి



గడపకు వెళ్ళి లబ్దిదారులను కలిసి నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై అవగాహన కల్పిస్తూ జగనన్నే అందించిన కిట్టును అనుసరిస్తూ ఆయన పాలన కోసం అడిగి తెలుసుకున్నారు. ఆయన పాలనపై మహిళలు చాలా సంతృప్తితో సంతోషంగా ఉన్నామని ప్రభుత్వ కార్యాలయాలకు కాళ్ళు అరిగేలా తిరిగకుండా నేరుగా వాలంటీర్లు ఇంటికి వస్తున్నారని అందుకు చాలా సంతోషంగా వుందన్నారు. గత కాలంలో నాయకులు సిఫార్సులు గాని ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా గడప వద్దకే అందిస్తున్నారని మళ్ళీ జగనే రావాలి కావాలని కోరడంతో గడప గడపలో ప్రజలు నుంచి వస్తున్న మంచి స్పందనకు వారి నీరజనం పడుతున్నారని వైసీపీ శ్రేణులు ఆనందంతో సంతోషం



వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రచారాన్ని ప్రజల వద్దకు వెళ్లి అడుగుతున్న నేపధ్యంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు పార్టీ నాయకులు నేటి ప్రభుత్వం దగ్గరగా వుండాలని వారి సాదకబాధకాలను అవగాహన చేసుకుంటూ అర్హులైన వారికి జగనన్న సంక్షేమ పథకాలు అందేలా చేయడం ఈ ప్రభుత్వ లక్ష్యంగా వివరిస్తున్నామని తెలిపారు.



## వాల్తేరు రైల్వే డివిజన్‌లో రూ. 640.18 కోట్లతో అభివృద్ధి పనులు

### రైల్వే డిఆర్ఎం అనూప్ సత్‌పతి

జ్ఞానాపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



వాల్తేరు రైల్వే ఆధ్వర్యంలో సుమారు రూ. 640.18 కోట్లతో నూతన రైల్వే లైన్లు, ఫ్లైఓవర్ వంతెనలు నిర్మించనున్నారు. కేంద్ర ఫైనాన్స్ డైరేట్రేట్ ఆఫ్ మినిస్ట్రీస్ ఆఫ్ రైల్వే అనుమతుల మేరకు ఈ నిధులు వాల్తేరు డివిజన్‌కు మంజూరు చేసినట్లు డిఆర్ఎం తెలిపారు. దీనిపై వాల్తేరు రైల్వే డిఆర్ఎం అనూప్ సత్‌పతి పలు అభివృద్ధి కార్యక్రమాలను తెలిపారు. పెందుర్తి, సింహాచలం నార్త్ ప్రాంతాల్లో ఫ్లైఓవర్ వంతెన నిర్మాణాన్ని రూ. 183.65 కోట్లతో 7.135 కిలోమీటర్ల ఏర్పాటు చేయనున్నట్లు డిఆర్ఎం తెలిపారు. దువ్వాడ నుంచి సింహాచలం నార్త్‌ల మధ్య మూడు, నాలుగో లైన్లు రూ. 302.25 కోట్లతో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వీటిలో సివిల్ పనులకోసం రూ. 223.36 కోట్లు, ఎస్ అండ్ టి పనుల కోసం రూ. 52.63 కోట్లు, ఎలక్ట్రికల్ (జి) రూ. 6.02 కోట్లు, ఎలక్ట్రికల్ (టిఆర్‌పి) కోసం రూ. 20.24 కోట్లు వెచ్చించనున్నారు. గంగవరం పోర్టు నుంచి విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్‌ల మధ్య 12.04 కిలోమీటర్ల దూరానికి 3వ, 4వ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. వడ్లపూడి గేట్, గంగవరం పోర్టులు కూడా ఇందులో భాగస్వామ్యంగా ఉంటాయి. వీటిలో సివిల్ పనులకు రూ. 98.46 కోట్లు, ఎస్ అండ్ టి పనుల కోసం రూ. 39.70 కోట్లు, ఎలక్ట్రికల్ (జి) రూ. 3.25 కోట్లు, ఎలక్ట్రికల్ (టిఆర్‌పి) కోసం రూ. 12.87 కోట్లు వెచ్చించనున్నట్లు డిఆర్ఎం సత్‌పతి తెలిపారు. వాల్తేరు డివిజన్ పరిధిలో అనేక అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయడం ద్వారా ఈ డివిజన్ మరింత అబివృద్ధి పథంలో ఉంటుందన్నారు.

## అనకాపల్లి జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల ధర్నా

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అమరావతి జేఏసీ రాష్ట్ర పిలుపు మేరకు అనకాపల్లి జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీజేఏసీ రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని పెండింగ్‌లో ఉన్న మూడు కొత్త డిఎలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని ఫిబ్రవరి 13న సిఎస్‌కి ఇచ్చిన 50పేజీల మెమోడరంలో ఉన్న డిమాండ్లు పరిష్కరించాలి. కొత్త జిల్లా కేంద్రాల్లో 16శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలి పిఆర్సి ఏరియల్స్‌ను వెంటనే చెల్లించాలని ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు పెన్షన్లు చెల్లించాలని 11వ పిఆర్‌సి ప్రతిపాదించిన పే స్కేలు బయట పెట్టాలని పెండింగ్‌లో ఉన్న 4డిఏ ఏరియాస్‌ను విడుదల చేయాలని తెలిపారు.

## అమేజాన్ పే, భారత్ బిల్ పేతో లోన్ చెల్లింపులు కోసం తక్షణ పరిష్కారం

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

కస్టమర్ అనుభవం భద్రతను పెంచడానికి తమ నిరంతర ప్రయత్నాలలో భాగంగా అమేజాన్ పే భారత్ బిల్ పే సహకారంతో తమ లోన్ చెల్లింపు శ్రేణిని మరింత శక్తివంతం చేసింది. లోన్ చెల్లింపు విద్యుచ్ఛక్తి మున్సిపల్ పన్ను వంటి ఇతర ఆప్షన్స్ బిల్లు చెల్లింపులో ప్రముఖ శ్రేణిలలో ఒకటిగా ఉంది. ఈ శ్రేణి బ్యాంక్స్, మైక్రోఫైనాన్స సంస్థలు ఎన్‌బీఎఫ్ సీ లు ద్వారా తమ లోన్స్‌ను పదొంది తమ ఈఎంఐలను సకాలంలో చెల్లించడానికి సౌకర్యవంతమైన చెల్లింపు ఎంపిక అవసరమైన కస్టమర్స్ కోసం ఆప్షన్ సమన్వయం చేస్తుంది. అమేజైన్ పే విభాగాన్ని సందర్శించవచ్చు లోన్ రీపేమెంట్ ఆప్షన్‌పై క్లిక్ చేయవచ్చు ప్రత్యామ్నాయంగా వార్డు అమెజాన్.ఇన్ హోమ్ స్క్రీన్‌పై లభించే పే బిల్స్ సులభంగా క్లిక్ చేయవచ్చు. ఈ భాగస్వామ్యంపై నూపుర్ చతుర్వేది సీఈఓ ఎన్ పీసీఐ భారత్ బిల్ పే లిమిటెడ్ ఇలా వ్యాఖ్యానించారు. సంప్రదాయబద్దమైన రుణదాతలు ఆధునిక ఆర్థిక సంస్థలు నుంచి లోన్స్ పొందే కస్టమర్స్ కోసం సులబంగా ద లోన్ పొందే కస్టమర్స్ కోసం సులభంగా లోన్ ఈఎంఐ చెల్లింపు పరిష్కారం పరిచయం చేయడానికి అమేజాన్ పేతో అనుబంధాన్ని కలిగి ఉన్నందుకు ఆనందిస్తున్నాము.

14వ వార్డు 4టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర యువజన విభాగం వారు ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగనన్న. యువరధం ప్రచారలో భాగంగా కార్యక్రమంలో పాల్గొన్న 14వ వార్డు కార్పొరేటర్





కె అనిల్‌కుమార్ రాజు, కె సత్యనారాయణ, సమెట్ల వెంటేష్ తదితరులు పాల్గొన్నారు.

(విశాఖపట్నం -ప్రభాతవార్త)

## ఏపీ హోటల్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు స్థానిక రైల్వే క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఈ టోర్నమెంట్లో 18 జట్లు పాల్గొనున్నాయి. బుధవారం జరిగిన



మ్యాచ్‌లో రాడిసన్ బ్లూ హోటల్ తాజ్ జట్లు తలపడ్డాయి. ఇందులో రాడిసన్ బ్లూ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి బసవల్ల హోటల్స్ చైర్మన్ రాఘవేంద్రరావు డైరెక్టర్ వెంకటకృష్ణ సారధ్యం వహించగా నగరంలోని అన్ని హోటల్స్ జనరల్ మేనేజర్స్, హెచ్‌ఆర్ మేనేజర్లు పాల్గొన్నారు. ఈ టోర్నీ ఈనెల 15వ తేదీ వరకు జరగనుంది.

## రైల్వే స్పోర్ట్స్ మీట్ పోస్టర్‌ను విడుదల చేసిన డిఆర్ఎం సత్‌పతి

### ఏప్రిల్ 14వ తేదీ నుంచి మే నెల 9 వరకు రైల్వే స్పోర్ట్స్ మీట్

జ్ఞానాపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



వాల్తేరు డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్ డిపార్టమెంటల్ స్పోర్ట్స్ మీట్ పోస్టర్‌ను రైల్వే డిఆర్ఎం అనూప్ సత్‌పతి విడుదల చేశారు. రైల్వే పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి మే నెల 9వ తేదీ వరకు రైల్వే స్పోర్ట్స్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళా ప్రారంభోత్సవాన్ని ఈనెల 14వ తేదీ శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నట్లు సత్‌పతి తెలిపారు. 19 ఈవెంట్స్ నుంచి పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వీటిలో ఎనిమిది ఈవెంట్స్‌ల్లో మహిళలు కూడా పాల్గొనవచ్చున్నారు. రైల్వే పరిధిలో ఉన్న అరకు, దమన్‌జోడి, కోరాపుట్, కిరండోల్, బాచ్‌లీ, రాయఘడ, పలాసా, శ్రీకాకుళం తదితర ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) మనోజ్‌కుమార్ సాహు, స్పోర్ట్స్ అధికారి ప్రవీణ్ భటి, అసిస్టెంట్ స్పోర్ట్స్ అధికారి బి.అవనీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంజనేయ స్వామికి సింధూర అర్చన

జగదాంబ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర్యనగర్లో వేంచేసిఉన్న శ్రీయోగ సిద్ధాంజనేయ స్వామి వారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో సింధూర అర్చన ఉత్సవ మూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సన్నిదానంలో భక్తులచే సామూహికంగా సుందరకాండ పారాయనం జరగింది. అనంతరం విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ఆలయకమిటీ సభ్యులు పరిసర ప్రాంత వాసులు పాల్గొన్నారు. శ్రీరామనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

## ఘనంగా క్రిస్టియన్ మిషన్ 122వ జనరల్ కన్వెన్షన్ మహాసభలు

### ముఖ్యఅతిథి డా.బొల్లవరపు జాన్‌వెస్లీ



జగదాంబ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఇండియన్ క్రిస్టియన్ మిషన్ 122వ జనరల్ కన్వెన్షన్ మహాసభల సందర్భంగా ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియం, ఐసిఎం కాంపౌండ్‌లో ఏర్పాటు చేసిన రెండు రోజుల ఉజ్జీవ కార ్యక్రమాలకు చివరిరోజైన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్‌క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ క్రిస్టియన్ మిషన్‌సంఘ బిషప్‌డాక్టర్ నక్కాజాన్, ఎస్‌డి.రాజు సభకు అధ్యక్షత వహించారు. బిషప్ ఎన్‌జెఎస్‌డి రాజుమాట్లాడుతూ క్రైస్తవులందరూ ఐకమత్యంగాఉండాలని, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను శాంతియుతంగా అరికట్టాలని, శాంతియుతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ సమావేశానికి ముఖ్యప్రసంగీకులుగా క్రైస్తవ ఆధ్యాత్మిక వేదాంతకర్త ఎల్‌కె.మృత్యుంజయ మాట్లాడుతూ క్రీస్తుయొక్క జననం, మరణానికి సంబంధించిన ముఖ్య విషయాలను వివరించారు. ముఖ్యఅతిథి బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ నిన్నువలే నీ పొరుగు వారిని ప్రేమించుము అని యేసుక్రీస్తు చెప్పిన మాటలను మనందరం ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రైస్తవ్యం అంటేనే శాంతి, సహనం, ప్రేమ, నమ్మకం, దయ, కలిగి ఉండడమని అటువంటి గుణగణాలను మనవ్యక్తిత్వంలో మనం ఇతరులకు కనపడేలా చేసినప్పుడే దేవుడు మెచ్చుకుంటాడని, ఆ విధంగా ప్రతి ఒక్కరు ఎదుటివారిపట్ల కనికరం కలిగి ఉండాలన్నారు. ఈ రాష్ట్రంలో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి క్రైస్తవుల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన సంఘ కాపరులకు రూ.5వేలు గౌరవ వేతనాన్ని అందిస్తున్నారన్నారు. జెరూసలేం వెళ్ళేయాత్రికులకు 60 వేలరూపాయలు రాయితీనిదారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి వర్ధం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిస్టేట్ లేబర్‌బోర్డు వైస్‌చైర్మన్ దయాల్‌నవీన్, ఎపిపిఎఫ్ ప్రెసిడెంట్ జీవన్‌కుమార్ , రెవరెండ్ డెస్మండ్స్, ఒవరెండ్ డానియేల్, బిషప్ అగస్టిన్ , బిషప్ ఆఫ్నా, బిషప్ జాషువారాజ్, బిషప్ శాంసన్, డాక్టర్ జాన్‌లియో, ఐసిఎం సంఘాల ప్రతినిధులు క్రైస్తవ మత పెద్దలు అధికసంఖ్యలో క్రైస్తవ కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT

★ SERVING STAFF NEEDED FOR HOTEL, MVP COLONY, ACCOMMODATION AND FOOD WILL BE PROVIDED, 8686622722.

(RO.NO:1616)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME సెంటర్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం జిల్లా-530002

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

| రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ | మోడల్/కలర్ | కిలోమీటర్లు | కనీసపు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| AP 39 TA 3677 | ASHOK LEYLAND ECOMET 1412 E4/4/ DIESEL | 2019/ NP BROWN | 54397 | రూ. 11,25,000/- | రూ. 1,12,500/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 04-05-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥12.00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 03-05-2023 సా॥ 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) కారును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 5) తేది.17-04-2023 నుండి 03-05-2023 వరకు బ్యాంక్ పనివేళలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం. వద్ద తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 80194 16342. 6) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.

తేది : 12-04-2023, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, SBI, SMEC, విశాఖపట్నం

## హుకుంపేటలో ఆసరా కార్యక్రమం : పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



హుకుంపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఆసరా కార్యక్రమానికి వచ్చిన అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు గిరిజనులు బుధవారం అడ్డుకున్నారు. అసెంబ్లీలో అభివృద్ధి చెందిన బీసీఏలో ఉన్న బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ వైసిపి జగన్ ప్రభుత్వం తీర్మానం చేయడంపై భగ్గుమన్న గిరిజనలు గిరిజనుల ఓట్లతో గెలిచిన మీరు ఎందుకు వ్యతిరేకించలేదని ఎమ్మెల్యేలను నిలదీశారు. బోయ వాల్మీకులను ఎస్టీలుగా చేరిస్తే గిరిజన భూములకు రక్షణ లేకుండా పోతుందని చిన్నచిన్న ఆశ అంగన్వాడీ ఉద్యోగాలు కూడా గిరిజనులకు రావని జీవో నెంబర్ మూడును రద్దుచేసి గిరిజన నిరుద్యోగులకు ఉపాధి లేకుండా జగన్ ప్రభుత్వం చేసిన అన్నారు. మీరు చేసిన ద్రోహాన్ని సహించేది లేదని ఇకనైనా చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని గిరిజన సంఘాలతో సీఎం జగన్ వద్ద బోయ వాల్మీకులతో పంచాయితీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ తీర్మానంపై వెనక్కి తగ్గకపోతే తమ పదవులకు రాజీనామా చేసి గిరిజన ఉద్యమాలలో పాల్గొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సూడీపల్లి కొండలరావు గిరిజన సంఘం మండల కార్యదర్శి స్థాపన కృష్ణారావు సొంతం హైమావతి లక్ష్మణరావు సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

హుకుంపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఆసరా పథకం ద్వారా ప్రభుత్వ అందిస్తున్న నగదును మహిళలు ఆర్థికంగా ఎదగాలని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆసరా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 160 మహిళా సంఘం గ్రూపులకు 1896 మంది మహిళా సభ్యులు ఉన్నారని వారికి 40.35 లక్షల మంజూరు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. వీటిని మహిళల సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. అలాగే గతంలో ఇలాంటి బృహత్తరమైన పథకాలు ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టలేదని అది ఒక్క సీఎం జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ప్రవేశపెట్టారని తెలిపారు. మాది పేదల ప్రభుత్వమని ఎల్లవేళలా పేదల కోసం శ్రమిస్తూ వారిని ఆర్థిక అభివృద్ధి సాధించేటట్టు ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. అనంతరం 40, 35 లక్షల మెగా చెక్కును మహిళలకు అందించారు. అలాగే ఇటీవల అసెంబ్లీలో చేసిన బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంపై ఆదివాసులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఎంపీపీ కూడా రాజబాబు జెడ్పిటిసి రేగం మత్స్యలింగం హుకుంపేట సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ, నాయకులు బత్తిని రవి ప్రసాద్ శామ్యూల్ కుంతుర్ల సర్పంచ్ సాంబ పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రచారం చేయడం తప్ప...!

### పంచాయితీ నిధులు, రోడ్లు గండి పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం!!

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు



గొలుగొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

గొలుగొండ మండలం గొలుగొండ వీరభద్ర గుడి వద్ద సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా ప్రజాధనాన్ని రంగులు మార్చడం, కరపత్రాలు ప్రచారం చేయడం తప్ప పంచాయితీ నిధులు గండి పెడుతూ పంచాయితీ అభివృద్ధి పనులకు పూర్తి వైఫల్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ ఈనెల 14వ తేదీ డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని భారత రాజ్యాంగ చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని రాష్ట్ర ప్రజా సమస్యలపై వామపక్ష పార్టీలు రాష్ట్ర సమితి పిలుపు మేరకు నెలరోజుల పాటు కరపత్రాలతో ప్రచారం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మేకా సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి మేకా భాస్కర్‌రావు, ఏఐవైఎఫ్ జి.రాధాకృష్ణ, అప్పలనాయుడు, బాబులు దొర, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం

గొలుగొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గ వెలిగొండ మండలం ఎల్ పురం మేజర్ పంచాయితీలో మండల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సీ కాలనీలోకి అడుగుపెట్టిన వెంటనే వారందరూ ఎంతో సంతోషంగా హారతులు ఇస్తూ మందు గుండు సామాన్లు పేలుస్తూ జగనన్న ప్రభుత్వంలో వారు అందుకున్న సంక్షేమ పథకాలు ద్వారా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లోచల సుజాత మండల అధ్యక్షులు గజ్జలపు మణికుమారి ఎంపిటిసి బుల్లి ప్రసాద్ వైఎస్సార్సీపీ కార్యకర్తలు కర్రి ప్రకాష్‌రావు కాళ్ల సత్తిబాబు గృహ సారథులు వాలంటీర్లు భారీ జన సమూహం పాల్గొన్నారు.

## మల్లెతోట గ్రామాన్ని మొదటి ప్రియారిటీ గ్రామంగా గుర్తించాలి

### పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతకు ఆర్ అండ్ ర్ ప్యాకేజీ ఇవ్వాలి

మోతుగూడెం/చింతూరు, ఏప్రిల్12, ప్రభాతవార్త



చింతూరు మండలంలోని మల్లెతోట గ్రామాన్ని పోలవరం ముంపు ప్రాంతంగా గుర్తించి 41.15 కం టూరులో కలిపి ఆర్ అండ్ ఆర్, పునరావాస ప్యాకేజీ ఇప్పించాలని కోరుతూ బుధవారం మల్లెతోట గ్రామస్తులు చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేషన్ అధికారి ప్రవీణ్ ఆదిత్యని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని గ్రామాలని పోలవరం ముంపు మొదటి ప్రియారిటీ గ్రామాలుగా గుర్తించామని వాటి అన్నిటికీ గ్రామ సభలు సర్వేలు పూర్తి అయిన వెంటనే మరికొన్ని గ్రామాలను కూడా మొదటి ప్రియారిటీ గ్రామాలుగా గుర్తిస్తామని తెలిపారు. అదేవిధంగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లామని తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లాడే శ్రీనివాసరావు ధర్ముల మల్లయ్య రుక్మిణి ముచ్చిక కృష్ణకుమారి రుచిక రాములమ్మ బుచ్చమ్మ మంగమ్మ వీరభద్రం, గొర్రె లక్ష్మీనారాయణ ముల్లి సింగయ్య కాక రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్పీ తుహిన్ సిన్హాను మర్యాద పూర్వకంగా కలిసిన సిఐ


పాడేరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్.పి)గా బాధ్యతలు స్వీకరించిన తుహిన్ సిన్హా ను పాడేరు కేంద్రం పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు సిఐ సుధాకర్ తెలిపారు.

## లబ్ధిదారుల ఖాతాలకు రూ.92.70లక్షలు జమ చేసిన సిఎం జగన్

పాడేరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



జిల్లాలో 618 మంది లబ్ధిదారులకు రూ.92.70 లక్షలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జమ చేశారు. బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురం నుండి ఈబిసి నేస్తం రెండవ విడత ఆర్థిక సహాయాన్ని సి.ఎం. ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఐటీడీఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ ఈబిసి నేస్తం ప్రారంభం ప్రత్యక్ష ప్రచారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటి విడత ఎంత మందికి వచ్చిందని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వి.మురళి, బిసి కార్పొరేషన్ ఎఇఓ కె.శంకరరావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన సర్పంచ్ స్వామి

పాడేరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త



జిల్లా ఆసుపత్రిలో రోగులను టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండు రంగ స్వామి పరామర్శించారు. అనారోగ్యంతో జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముంచంగి పుట్ మండలం రంగబయలు పంచాయితీ వల్లంగి గ్రామానికి చెందిన కోర్ర, మునిని, దారెలా సర్పంచ్ తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు పాండురంగ స్వామి పరామర్శించి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కోర్ర, ముని జారీ పడిపోవడంతో కుడికాలు ప్యాక్చర్ కావడంతో బ్లడ్ పర్సంటేజ్ పెరిగిన తర్వాత ఆపరేషన్ చేస్తామని డాక్టర్లు అన్నారని దైర్యంగా ఉండాలని ఏ అవసరం వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని ఆపరేషన్ అయిన తర్వాత గ్రామానికి వెళ్లాలని దైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు పాండురంగ స్వామి రోగులను భరోసా ఇచ్చారు. తెలుగుదేశం నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌వి నగర్ శాంతి సాధన పాఠశాలను సందర్శించిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు

### విద్యార్థుల భావితరాల భవిష్యత్తుకు బాటలు వేద్దాం -నవ నిర్మాణ సమాజానికి నాంది పలుకుదాం -పిల్లలను వేధింపులకు గురి చేస్తే తలిదండ్రులు అధికారులపై చర్యలు తప్పవు : రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొండు సీతారాం





గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మండలంలోని ఆర్‌వి నగర్ శాంతిసాధన పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొండు సీతారాం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు మేమెంటోలు అందజేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రులందరూ బాధ్యత కలిగి ఉండాలని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. క్రమం తప్పకుండా తమ పిల్లలను పాఠశాలలకు పంపించడం వల్ల క్రమశిక్షణ, మెరుగుపడి విధేయతతో విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల అరికట్టి నవనిర్మాణ సమాజ మార్పుకు శ్రీకారం చుట్టడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తల్లిదండ్రులు గాని, ఉపాధ్యాయులు గాని పిల్లలకు వేధింపు చర్యలకు గురి చేస్తే బాలల హక్కుల పరిరక్షణ సమితి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార ప్రమాణాలు సరిగ్గా నిర్వహించాలని, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలపై అధికారులు నిఘా పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కోల్పోయి అనాధలుగా ఉన్నటువంటి పేద పిల్లలకు మిషన్ వాత్సల్య పథక ఫలాలు అందేలాగా అంగన్వాడీ సిబ్బంది కృషి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలో అవగాహన లోపంతో చాలామంది నిరుపేదలు మిషన్ వాత్సల్య వంటి పథకాల నోచుకోకపోవచ్చని అన్ని శాఖల సమన్వయంతో వాలంటీర్ల సహాయంతో గడపగడపకు సమాచారం చేరవేయాలని సూచించారు. అనంతరం అంగన్వాడి సిబ్బందితో సమావేశం నిర్వహించి మండలంలో అన్ని కేంద్రాలలో మెరుగైన పౌష్టికాహారం అందించేలాగా చర్యలు చేపట్టాలని సిడిపిఓ లక్ష్మీదేవిని ఆదేశించారు. ప్రతిరోజు పిల్లలు అంగన్వాడీ కేంద్రాలలో హాజరయ్యేలాగా అంగన్వాడీ టీచర్లు చొరవ చూపాలని అన్నారు. ప్రతిరోజు విధులకు హాజరై తమ బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జికెవీది సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి ఏటిడబ్ల్యూఓ జయలక్ష్మి, ఎంఈఓ చంద్రశేఖర్, పిఓపిఆర్డి పాపారావు, ఆర్ఐ మహాదేవ్, బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు, బాలల హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ లవకుశ, సభ్యులు బిలాస్కార్, సాగర్, శివ ప్రసాద్, కిరణ్ కుమార్, చిట్టిబాబు, ప్రవీణ, ప్రసన్న, కాకి వెంకాయమ్మ, శాంతి సాధన పాఠశాల కరస్పాండెంట్ హ్యారి ఫిలిప్స్, ప్రిన్సిపాల్ భాగ్యమేరీ, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

### క్లస్టర్ ఇన్‌చార్జీకి జూమ్ మీటింగ్ యాప్‌లో దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త



అరకు వ్యాలీ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జీలతో జూమ్ మీటింగ్ యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ అరకు వ్యాలీ నియోజక వర్గ ఇన్‌చార్జీ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ జూమ్ మీటింగ్ యాప్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్లను పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని ఇప్పటికే బాదుడే బాదుడు కార్యక్రమం అలాగే ప్రస్తుతం ఇదేం ఖర్మ కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అందుకు ప్రజా వ్యతిరేక ప్రభుత్వ కార్యక్రమాలును ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లే భాధ్యత క్లస్టర్లదే అని ఇన్‌చార్జీ మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. ఈ జూమ్ మీటింగ్ యాప్‌లో అరకు నియోజక వర్గ టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్పీ

పాడేరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తుహిన్ సిన్హా అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఎస్పీ బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## 14న అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలంటూ ఏజెన్సీ వ్యాప్తంగా ఒకరోజు దీక్ష

పాడేరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త



డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బోయవాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానంను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14వ తేదీ ఉదయం తొమ్మిది గంటల నుంచి ఒక రోజు నిరసన దీక్ష జరుగనుందని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖిశేషాద్రి, కార్యదర్శి బోయన సింహాచలం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకరోజు దీక్షలు పాడేరు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద, అరకువేలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద, చింతపల్లిలో తహశీల్దార్ కార్యాలయం వద్ద, పెదబయలు అంబేద్కర్ పార్కు వద్ద, ముంచంగిపుట్‌లో అంబేద్కర్ పార్కు వద్ద, ఒకరోజు నిరసన దీక్ష నిర్వహించనున్నారు. మిగతా మండల కేంద్రాల్లో కూడా వారి అను కూలతను బట్టి నిరసన దీక్ష నిర్వహించాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం కోరారు. ఈ నిరసన దీక్షలో అందరూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నా మన్నారు. అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు మీ మీ మండలాల ఉద్యోగ ఉపాధ్యాయులను సమీక రించి నిరసన దీక్షను సంపూర్ణంగా విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ ఉద్యమం బోయవాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానంను రద్దు చేసి, ఏ ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చమని ప్రభుత్వం ప్రకటించేవరకు ఉద్యమాన్ని వివిధ పద్ధతుల్లో కొనసాగుతోందని, ఆ ఉద్యమానికి ఆదివాసీ ప్రజలు, ఉద్యోగ ఉపాధ్యాయులు సన్నద్ధంగా ఉండాలని ముఖి శేషాద్రి పిలుపునిచ్చారు.

## గొర్రెలు మేకలు పెంపకం దారుల సంక్షేమ సంఘం ఏర్పాటు



మాడుగుల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం బి.సింగవరం గ్రామంలో శ్రీ రాధాకృష్ణ గొర్రెలు మేకల పెంపకం దారుల సంక్షేమ సేవా సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించారు. ఎన్నికల అధికారి చీడికాడ పశు వైద్య అధికారిణి డా.జి.గాయత్రీ దేవి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. సంఘ నూతన అధ్యక్షులుగా చప్పా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఉరికేటి రాజబాబు, కార్యదర్శిగా పంచదారల గంగరాజు, డైరెక్టర్లు గా బట్టరాజు, చప్ప అప్పల స్వామి, పంచదారల గోవిందా, ఊరికిటి అప్పలకొండ, ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఎన్నికల అధికారి డా.జి.గాయత్రీ దేవి అధ్యక్షుడిగా ఎన్నికైన చప్ప శ్రీనివాసరావుకు సంఘ సభ్యులు సమక్షంలో నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో పశుసంవర్ధక సహాయకులు మొర్తా శ్రీనివాసరావు, సంఘం మాజీ అధ్యక్షులు పంచదారల శ్రీనివాసరావు, పంచదారల దేములు, శ్రీ రాధాకృష్ణ, గొర్రెలు మేకల సంక్షేమ సంఘ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన అధ్యక్షుని ఈ సందర్భంగా అభినందించారు.

## మహిళా శిశు సంక్షేమ ఆర్‌జెడి ఆకస్మిక పర్యటన

మాడుగుల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మహిళా శిశు సంఖ్యాంశాక ప్రాంతీయ ఉపసంచాలకులు చిన్మయిదేవి బుధవారం మాడుగుల మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మాడుగుల మండలం ఎం.కోటపాడు అంగన్వాడి టు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రీస్కూల్ విద్యార్థుల వివరాలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో వున్న సౌకర్యాలను పరిశీలించి, మరుగుదొడ్ల వినియోగం, విద్యార్థులకు గర్భిణులకు అందిస్తున్న పోషకాహార పదార్థాల వివరాలు, వాటి నిల్వలను ఆబ్జెడ్ పరిశీలించారు. అలాగే వైఎస్సార్ యాప్, మొబైల్ యాప్ తదితర వాటి ద్వారా లబ్ధిదారుల వివరాలను సమీక్షించారు. అనంతరం మాడుగుల ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో సూపర్‌వైజర్లతో సమావేశం అయ్యారు వివిధ విషయాల గురించి సిడిపిఓ శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. అలాగే యాపుల నిర్వహణ, రోజువారి అప్డేట్లు, రికార్డు నిర్వహణ వంటి వాటి గురించి కూడా సమీక్ష జరిపి తన సూచనలు చేశారు. చిన్నారులకు గర్భిణులకు అందించే పోషకాహార విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేపట్టాలని సూపర్‌వైజర్లకు పిఓకి సూచించారు.

## మాడుగుల మండలంలో పాఠశాలలు సందర్శించిన డైట్ బృందం

మాడుగుల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



డైట్ టీమ్, భీమునిపట్నం డైట్ బృందం బుధవారం మాడుగుల మండలంలో గల మాడుగుల, వీరనారాయణ, జి.అగ్రహారం మండల ప్రాథమిక పాఠశాలలను, వీరనారాయణ, జి.అగ్రహారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను భీమునిపట్నం డైట్ బృందం బుధవారం పర్యవేక్షించారు. ఈ టీమ్‌లో జిజి ఎస్.నాగేశ్వరరావు, జి.రవి, సిఏ వి.సోమయాజులు పాఠశాలల అకడమిక్ మోనటరింగ్‌లో భాగంగా పాఠశాలల పనితీరు, ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్ పుస్తకాలు, విద్యార్థులు నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్, 8వ తరగతి విద్యార్థుల టిఏబిల వినియోగం, మధ్యాహ్న భోజన పథకం, నాడు-నేడు పనులు పర్యవేక్షి0చి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా టిఏబిల వినియోగంపై మరింత శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులను ఈ నెలాఖరులో జరిగే ఎస్ఏ-2 పరీక్షలకు క్లాస్ బేస్ట్ అసైన్మెంట్స్ పద్ధతిలో తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతం 9వ తరగతి చదివే విద్యార్థులకు 10వ తరగతి మాదిరిగా ప్రశ్న పత్రాలు రాసే విధంగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పర్యవేక్షణలో మాడుగుల మండల విద్యాశాఖాధికారిణి బి.దేముడమ్మ, సంబంధిత క్లష్టర్ల సిఆర్‌పిలు, సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భార్యా భర్తలకు కరోనా.. ఉలిక్కిపడిన చోడవరం

చోడవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

కరోనా పిలుపుతో చోడవరం మరోసారి గతంలో కరుణ సమయంలో చోడవరం మండలంలో అనేక మంది ఈ మహమ్మారి బారినపడి వేదనకు ఇబ్బందులకు ఈ నేపథ్యంలో ప్రజలు ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో మరల మహమ్మారి తట్టి దీంతో మండలంలోని జన్నవరం గ్రామానికి చెందిన దంపతులకు కరోనా సోకింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన యువకుడు (33) ఈ నెల 9న సింగపూర్ నుండి తన స్వగ్రామం వచ్చేందుకు విశాఖపట్నం ఎయిర్ పోర్టులో విమానం దిగగా ఆయనకు వైద్య సిబ్బంది కరోనా పరీక్షలు చేసి ఇంటికి పంపించారు. అయితే ఈనెల 10వ తేదీన వచ్చిన రిపోర్టులో అతనికి కరోనా నిర్ధారణ కావడంతో గవరవరం పిహెచ్‌సి వైద్యాధికారి డా.దమయంతి ఆధ్వర్యంలో మంగళవారం కుటుంబం సభ్యులు 6గురికి కరోనా పరీక్షలు నిర్వహించగా బుధవారం వచ్చిన రిపోర్టులో భార్యకు కరోనా నిర్ధారణ అయింది. దీంతో గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి, శానిటేషన్ పనులు చేపట్టారు. ఒకే కుటుంబంలో భార్యా భర్తలకు కరోనా నిర్ధారణ కావడంతో జన్నవరం తోపాటు చోడవరం మండలం ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఇప్పటివరకు ప్రశాంతంగా ఉన్న ప్రజలు చోడవరం ప్రాంతానికి కరోనా సోకడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కరోనా నిబంధనలు పాటించాలని, అనుమానం ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి దమయంతి కోరారు.

## బూడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ పిఆర్ ఇంజనీరింగ్ అసోసియేషన్

మాడుగుల, ఏప్రిల్12 ప్రభాతవార్త

పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి కావడంతో ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల సభ్యులు డిఈఈలు, ఏఈఈలు బుధవారం సాయంత్రం తారువలోని క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడుని కలిసి కేక్ కట్ చేసే అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు, సచివాలయాలు, డిజిటల్ లైబ్రరీలు, అంగన్వాడీ కేంద్రాలు, మొదలైన అన్ని నిర్మాణాలు పూర్తి నాణ్యతతో నిర్ణీతకాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రాధాన్యత భవనాల నిర్మాణలకు కావాల్సిన నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు. తను బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో సాధించిన పురోగతిని ప్రజలకు చూపించాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు జి.ఎస్.ఎస్ ప్రసాద్, కార్యదర్శి ఎల్.సత్య నారాయణ, విశాఖ జిల్లా అధ్యక్షులు జగదీశ్ బాబు, కార్యదర్శి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవరాపల్లి మండలానికి చెందిన పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఉప ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపారు.



## చోడవరం ఎస్సైగా సూర్యనారాయణ

చోడవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

చోడవరం ఎస్ఐగా ఏ.సూర్యనారాయణ బుధవారం బాధ్య తలు చేపట్టారు. ఈయన ఏడిపేట పోలీస్ స్టేషన్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ఎస్ఐ యమున అనకాపల్లి శిక్షణ కేంద్రానికి బదిలీ కావడంతో ఆమె స్థానంలో సూర్యనారాయణ నియామకం అయినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి.అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త ఎస్ఐని అభినందించారు.

## జంగమ తెలకల కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం

చోడవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



రాష్ట్ర జంగమ్మ కార్పొరేషన్, తెలకల కార్పొరేషన్ డైరెక్టర్లుగా అత్తిలి జగన్, దూది సత్తిబాబులు నియామకం ఈ మేరకు బుధవారం సాయంత్రం చోడవరం శాసనసభ్యులు, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ వారికి ఉత్తర్వులు ప్రతులను పార్టీ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర జంగమ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అత్తిలి జగన్ రాష్ట్ర తేలకల కార్పొరేషన్ డైరెక్టర్‌గా దూది సత్తిబాబు నియామకమవడంతో వీరిద్దరూ శాస నసభ్యులు కరణం ధర్మశ్రీని చోడవరం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ వారిద్దరిని శాలువాళతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ధర్మశ్రీ మాట్లాడుతూ డైరెక్టర్‌గా నియామకం కాబడిన వీరిద్దరూ వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు అందరూ హాజరయ్యారు.

## కోటవురట్ల సిహెచ్‌సిని తనిఖీ చేసిన డీసీహెచ్‌ఓ

వార్త ప్రభావం



కోటవురట్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

కోటవురట్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని అనకాపల్లి డిసిహెచ్‌ఓ శ్రవణ్ కుమార్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది విధులకు ఆలస్యంగా వైద్య సిబ్బంది నరక యాతన పడుతున్న రోగులు అనే శీర్షిక ప్రభాత వార్తలో ప్రచురిత మైన విషయం తెలిసినదే. ఈ కథనాన్ని గుర్తించిన డిసిహెచ్ బుధవారం ఆసుపత్రిని సందర్శించారు. ఈ మేరకు ఆసుపత్రిలోని అన్ని వార్డులను సందర్శించి వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిబ్బంది విధులకు ఆలస్యంగా హాజరు అవ్వడంపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. డిసిహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మినీ ఆలస్యంగా వచ్చిన సిబ్బందికి మెమో జారీ చేయాలని ఆదేశించారు. రోగులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సహాయం అందించాల న్నారు. కోవిడ్ కేసులు పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆస్పత్రిలో అన్ని వార్డులు సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. విధులు పట్ల నిర్లక్ష్యం ఉంటే క్షమించేది లేదని హెచ్చరించారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం విజయవంతం చేద్దాం : వీసం






నక్కపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయంలో ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పిలుపునిచ్చారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ ముఖ్య నాయకులు గృహసారథులు, సచివాలయం కన్వీనర్లతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని పాయకరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేని గెలిపించుకొని విషయంలో కలసికట్టుగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రధానంగా ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో తీసుకెళ్లేందుకు సిద్ధం అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ఉపమాక గ్రామం నుంచి ప్రారంభం జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు సర్పంచ్ నేతలు జయ రత్నకుమారి, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు ఐనంపూడి మణిరాజు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కాకర వెంకట్రావు, వైకాపా నాయకులు తల్లా భార్గవ్, కొలుకులూరు సురేష్ వర్మ, చంద్రుని కొండలరావు, తంగెళ్ళ కృష్ణ, మన బాల తాతారావు, ఎల్లెటి సత్యనారాయణ, వెదుళ్ళ పాపారావు, రమణ, కొప్పిశెట్టి హరిబాబు, కర్రి రాజబాబు, కోన అప్పలరాజు, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, కర్రి బాబ్జి, తూము వైఎస్, కొల్లాటి నానాజీ, కొలనాటి తాతాజీ, కుంచ సురేష్, కాళ్ల శ్రీను ఉపమాక ఎంపిటిసి బుజ్జితోపాటు పలు నాయకులు ఉన్నారు.

# మాకు సాయం చేయండి: భారత్ ప్రధానికి జెలెన్స్కీ లేఖ

**ఢిల్లీ, ఏప్రిల్ 12:** అదనపు మానవతా సాయం కోరుతూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ భారత్ ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు.



రష్యా దాడితో సంక్షోభంలో చిక్కుకుపోయిన ఉక్రెయిన్ ఈ మేరకు అభ్యర్థన చేసింది. ఈ లేఖ గురించి భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. యేదాదికిపైగా ఉక్రెయిన్ దేశం రష్యా దురాక్రమణను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ఆ దేశ విదేశాంగ ఉపమంత్రి ఎమినే జపరోవా భారత్‌లో పర్యటిస్తున్నారు. ప్రధాని మోడీని ఉద్దేశించి జెలెన్స్కీ రాసిన లేఖను ఆమె విదేశాంగ శాఖ అందించారు. వైద్య సామాగ్రి వంటి అదనపు మానవతా సాయం అందించాలని అందులో కోరారు. అయితే భారత్ ముందుకు వచ్చిందని వెల్లడిస్తూ మన విదేశాంగ సహాయ మంత్రి మీనాక్షి లేఖి ట్విట్టర్‌లో స్పందించారు. అలాగే ఉక్రెయిన్ పునర్నిర్మాణం భారత సంస్థలకు ఓ అవకాశమని జపరోవా తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు సోమవారం భారత్ నుంచి ఆమె మరింత సహకారాన్ని కోరారు. మోడీ, ఇతర ఉన్నతాధికారులు తమ దేశంలో పర్యటించాలని అభ్యర్థించారు. అయితే ఇతర దేశాలతో భారత్‌కున్న సంబంధాల విషయంలో సూచనలు చేసే స్థితిలో తమ దేశం లేదన్నారు. రష్యా నుంచి భారత్ భారీ స్థాయిలో చమురు దిగుమతి చేసుకుంటోన్న విషయం విదితమే. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఈ దిగుమతులు పెరిగాయి. యుద్ధం తర్వాత మొదటిసారి భారత్‌లో పర్యటిస్తోన్న ఆమె, మనదేశంపై ప్రశంసలు కురిపించారు. భారత్ ఒక గ్లోబల్ ప్లేయర్, విశ్వ గురువు అని నేను భావిస్తున్నాను అని అన్నారు.

# విపక్ష ఐక్యకూటమి కోసం కార్యాచరణ షురూ



## ఖర్గే రాహుల్‌తో బీహార్ సిఎం నితీష్, డిప్యూటీసిఎంల భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన డిప్యూటి తేజస్వియాదవ్‌తోకలిసి రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేలతో భేటీ కావడం దేశ రాజకీయాల్లో సంచలనం కలిగించింది. అంతేకాకుండా విపక్ష పార్టీలన్నింటినీ ఒకే వేదికపైకి తెచ్చి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేయాలని వారునిర్ణయించారు. భేటీ తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ ప్రతిపక్షం మొత్తం రాజ్యాంగపరిరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని, దేశానికి సరికొత్త దిశా నిర్దేశంచేసేందుకు విపక్ష కూటమి గురుతర బాధ్యతతో పనిచేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ దేశానికి సరికొత్త దిక్సూచిని రూపొందించేందుకు ప్రతిపక్షాల ఐక్యకూటమి పటిష్టంగా పనిచేస్తుందని, వీటిని ప్రజలముందు ఉంచుతామని ప్రజలే నిర్ణయిస్తారని ఆయన అన్నారు. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మొట్టమొదటిసారి రెండు విపక్షాలు వచ్చి కాంగ్రెస్‌తో చేతులుకలిపాయి. మరిన్ని పార్టీలు ఈ వేదికపైకి ఖచ్చితంగా వస్తాయన్న ఆశాభావం వారు వ్యక్తంచేసారు. భేటీలో పాల్గొన్న నేతలందరూ కలిసి ఒకే లక్ష్యంతో పోరాడేందుకు సిద్ధం అయ్యారని ఆదిశగానే కార్యాచరణ షురూ అవుతుందని రాహుల్ వెల్లడించారు. అంతేకాకుండా విపక్ష ఐక్యతకు ఇదొక చారిత్రాత్మక అడుగు అని పేర్కొన్నారు. సంస్థలపైనా, రాజ్యాంగ వ్యవస్థపైనా, దేశంపైనా జరుగుతున్న దాడిని సమైక్యంగా ఎదుర్కొంటామని, అందులోభాగంగా ఒక కీలకమైన అడుగు ఈరోజు వేసినట్లు రాహుల్ అభివర్ణించారు. ఖర్గే నివాసంలోజరిగిన ఈ భేటీకి రానున్నరోజుల్లో మరికొందరు వస్తారన్న ఆశాభావం నాయకులు వ్యక్తంచేసారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మాట్లాడుతూ మరిన్ని ప్రతిపక్ష పార్టీలను ఈ వేదికపైకి తెచ్చేందుకు నిరంతరం కృషిచేస్తామని అన్నారు. ఈరోజు జరిగిన చర్చల తర్వాత ముందు ప్రతిపక్షాల ఐక్యతపై ముందుకువెళుతున్నామని నితీష్‌కుమార్ చెప్పారు. ఖర్గే నివాసంలోనేనేతలందరూ విందులో పాల్గొన్నారు. జెడియు అధ్యక్షుడు లలన్‌సింగ్; బీహార్‌కాంగ్రెస్ చీఫ్ అఖిలేష్‌ప్రసాద్‌సింగ్; కాంగ్రెస్‌నేత సల్మాన్‌ఖుర్షీద్, ఆర్జేడి నేత మనోజ్‌ఝా తదితరులు పాల్గొన్నారు .జనతాదళ్‌యునైటెడ్, రాష్ట్రీయజనతాదళ్, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికే బీహార్‌లోసంకీర్ణ ప్రభుత్వం కొనసాగిస్తున్నాయి. ఈ మూడుపార్టీలే ఇపుడు ఇతర అన్ని పార్టీలను ఒకేవేదికపై తీసుకువచ్చే గురుతరబాధ్యతలను తీసుకున్నాయి. ముందురోజే బీహార్‌సిఎం ఢిల్లీకిచేరుకన్నారు. కాంగ్రెస్‌తోపాటు మరికొందరుప్రతిపక్ష పార్టీలనాయకులను కలుసుకునేందుకు చర్చలుజరుపుతున్నారు. ఆయనతోపాటే తేజస్వియాదవ్‌కూడా ఢిల్లీలోనే ఉన్నారు. ఉందురోజు ఆయనపై నమోదయిన మనీలాండరింగ్‌కేసుకు సంబంధించి తేజస్వి ఇడి విచారణకు హాజరయిన సంగతి తెలిసిందే. భేటీలోనే ఖర్గే అనేకమంది ప్రనతిపక్ష నాయకులతో మాట్లాడారు. తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్, శివసేన నేత ఉద్ధవ్‌థాకరేలతోకూడా చర్చలుజరిపారు. భావసారూప్యత కలిగిన పార్టీలన్నీ ఒకేవేదికపైకి వస్తే బిజెపికి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చెక్‌పెట్టవచ్చుని చర్చల్లో వీరు పలు పార్టీలనాయకులకు సూచించినట్లు తెలిసింది. రానున్న రోజుల్లో మరికొందరు ప్రతిపక్ష ముఖ్యనేతలతో వీరు సంప్రదింపులు జరుపుతారని అంచనా.

# సవాళ్లు ఎదురవుతున్నా నా కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాజస్థాన్ సిఎం గెహ్లోత్‌కు ప్రధాని మోడీ ప్రశంసలు

**జైపూర్, ఏప్రిల్ 12:** రాష్ట్రంలో రాజకీయ సమస్యలు సవాళ్లు ఎదుర్కొంటున్నా రాజస్థాన్‌ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోట్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారని ప్రధానిమోడీ ప్రశంసలు కురిపించారు. ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ప్రధాని మోడీ ప్రశంసించడం ఇపుడు దేశ వ్యాప్తంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్నో సవాళ్లు, సమస్యలు ఎదుర వుతున్నప్పటికీ ముఖ్యమంత్రి గెహ్లోట్‌జీ అభివృద్ధి కార్య క్రమాల్లో పాల్గొన్నారని, తాను ప్రారంభిస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారని, హృదయపూర్వకంగా స్వాగిస్తున్నట్లు మోడీ వెల్లడించారు. జైపూర్ జంక్షన్ రైల్వేస్టేషన్‌లో రాజస్థాన్‌కు కేటాయించినమొట్టమొదటి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, రాజస్థాన్ గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా తదితరులుకూడా హాజరయ్యారు. రైల్వేబోర్డుఛైర్మన్; రైల్వే మంత్రి ఇద్దరూ కూడా రాజస్థాన్‌నుంచి వచ్చినవారేనని, గెహ్లోట్‌జీచేతుల్లో రెండు లడ్డూలు ఉన్నాయని వీరిద్దరినీ ప్రస్తావిస్తూ సంభోదించారు. ఒకరు రైల్వే మంత్రి అయితే మరొకరు రైల్వేబోర్డుఛైర్మన్ ఇద్దరూ మీరాష్ట్రం వారేనని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత చేయాల్సిన పనులు ఇపుడు సత్వరమే జరుగుతున్నాయని, మీకు నాపై ఎంతో నమ్మకం ఉందని, అందువల్లనే ఆపనులను నాముందు ప్రస్తావించారని చెప్పారు. మీనమ్మకం, మీ విశ్వాసం మీతోనా స్నేహానికిప్రతీకనిచెప్పిందన్నారు. మీస్నేహంలో నాపై ఉన్న నమ్మకానికి ఎంతో కృతజ్ఞుడనని మోడీ పేర్కొన్నారు. రాజస్థాన్ సచిన్‌పైలట్ నుంచి అశోక్‌గెహ్లోట్ మళ్లీ అంతర్గత పోరును ఎదుర్కొంటున్నా సంగతి తెలిసిందే. వసుంధరరాజె సింధియా ప్రభుత్వంలో వెల్లువెత్తిన అవినీతిపై విచారణకు గెహ్లోట్‌జీ జంకుతున్నారంటూ పైలట్ ఒకరోజు నిరసనదీక్షను నిర్వహించి హైకమాండ్ ఆగ్రహానికి కూడా గురయ్యారు. ఈనేపథ్యంలోనే బుధవారం రాజస్థాన్‌లో ప్రారంభించిన వందేభారత్‌రైల్ ప్రారంభోత్సవంలో ప్రధానిమోడీ ముఖ్యమంత్రి గెహ్లోట్‌ను ప్రశంసలతో ముంచెత్తారు.

# కర్ణాటక అభ్యర్థుల ఎంపికలో కొత్త ట్విస్ట్

## సీనియర్లను దూరం పెట్టిన బిజెపి!

**బెంగళూరు, ఏప్రిల్ 12:** కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల వేళ బిజెపి సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపిక చేసిన లిస్టులో 52 మంది కొత్త అభ్యర్థులను బరిలోకి దించుతున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో కర్ణాటకలో పలువురు సీనియర్లకు బిజెపి అధిష్టానం హ్యాండిచ్చింది. కాగా 224 అసెంబ్లీ స్థానాలకు గాను 189 మంది అభ్యర్థులతో బిజెపి మొదటి జాబితాను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సిటి రవి అభ్యర్థుల ఎంపికపై కీలక ప్రకటన చేశారు. తాను చిక్‌మంగళూరు నుంచి బరిలోకి దిగుతున్నట్లు స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో గ్రౌండ్ లెవల్ నుంచి పార్టీ బలంగా ఉందన్నారు. ఏప్రిల్ 20వ తేదీన రెండో లిస్టులో మిగతా అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు. బిజెపి ఎప్పుడూ ప్రయోగాలు చేసేందుకు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే 52 మంది కొత్త అభ్యర్థులకు ఎన్నికల్లో అవకాశం ఇచ్చినట్లు వెల్లడించారు. తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇక, బిజెపి అభ్యర్థులపై అరుణ్ సింగ్‌స్పందించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ 52 మంది కొత్త అభ్యర్థులకు అవకాశం కల్పించాము. వారిలో8 మంది మహిళలు, 9 మంది డాక్టర్లు, అయిదుగురులాయర్లు, రిటైర్డ్ ఐపిఎస్‌అధికారి , ముగ్గురు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఎనిమిది మంది సామాజిక కార్యకర్తలు ఉన్నారని స్పష్టం చేశారు. కాగా కర్ణాటక మాజీ సిఎం యడియూరప్ప కుమారుడు బివై విజేంద్రన్‌కు టికెట్ ఇచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మాజీ బెంగుళూరు పోలీస్‌కమీషనర్ భాస్కర్‌రావు చామరాజ్‌పేట్ నుంచి పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్ర మంత్రులైన శశికళజోలాయి, ఆర్‌అశోక్, ప్రభో చౌహాన్, శంకర్ మునియాకప్ప, మునిరత్న, ఎస్టీ సోమశేఖర్, విసి పాటిల్, వర్సిటీ వాసురాజ్, ముర్గేష్ నిరాణి, సిసిపాటిల్, సునీల్‌కుమార్, శివరామ్ హెబ్బార్‌లకు టిక్కెట్లు ఇచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ విశ్వసర్ హెగ్డేకు



కూడా టికెట్ దక్కింది. ఇక, మొదటిలిస్ట్ అభ్యర్థుల్లోలింగాయత్ 51, వొక్కలింగ 41, కుర్బా 7, ఎస్సీ30, ఎస్టీ 16, ఒబిసి సామాజికవర్గం నుంచి 32 మందికి టిక్కెట్లు ఇచ్చారు. ఇదిలా ఉండగా రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోతనకు టికెట్ నిరాకరించడంతో బెలగావి నార్త్‌లోని సిట్టింగ్ బిజెపి ఎమ్మెల్యే అనిల్ బెనకే మద్దతు దారులు నిరసనకు దిగారు. అలాగే అలాగే ఎమ్మెల్యే మహదేవప్ప యాదవ్‌కు టిక్కెట్ నిరాకరించడంపై బెళగావిలోని రామ్‌దుర్గ్ నియోజకవర్గంలో ఆయన మద్దతుదారులు నిరసన తెలిపారు. ఈ నియోజకవర్గం నుంచి ఇటీవల బిజెపిలో చేరిన చిక్క రేవణ్ణకు టికెట్ దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంనరతి జగదీష్ షెట్లర్ తిరుగుబాటు ధోరణిని ప్రదర్శించడంతో బిజెపి అధిష్టానం ఆయనను ఢిల్లీకి పిలిచి మాట్లాతున్నట్లు సమాచారం.

# కెడి సినిమా షూటింగ్‌లో సంజయ్‌దత్‌కు గాయాలు

**బెంగళూరు, ఏప్రిల్ 12:** బాలివుడ్‌అగ్రశ్రేణి నటుడు సంజయ్‌దత్‌కు అనూహ్యంగా ప్రమాదం తప్పింది. కన్నడ చిత్రం కెడి షూటింగ్‌లో బాంబు పేలుడు దృశ్యాల్లో నటిస్తున్న సంజయ్‌దత్‌కు షూటింగ్‌లోనే గాయాల య్యాయి.



బెంగ లూరులో ఈ చిత్రం షూటింగ్‌జరుగుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. సంజయ్‌దత్‌కు ముఖంపైనా, చేతులు, భుజంపైనా గాయాలయినట్లు సిబ్బంది తెలిపారు. బాంబుపేలుడుతో అద్దం ముక్కలు ఎగిరిపడి సంజయ్‌దత్‌కు గుచ్చుకోవడంతో ఈ గాయాలయ్యాయి. ప్రాథమిక చికిత్స అనంతరం ఆయన ముంబయికి తిరిగి వెళ్లిపోయారు. ఈ సంఘటనతో కొంతసేపు షూటింగ్ నిలిచిపోయింది. ప్రమాదానికి కల అసలు కారణం తెలియరాలేదు. బెంగళూరులోని మగదిరోడ్‌లో ఈ ప్రమాదంజరిగింది. గాయాలనుంచిసంజయ్‌దత్ కోలుకుంటున్నట్లు చిత్రం యూనిట్ తెలిపింది. హీరో పాత్రలతో విలన్లతోపోరాడే పాత్రలు ఎన్నింటిలో సంజయ్‌దత్‌చేసారు. నాలుగు దశాబ్దాల హిందీ సినిమా కెరీర్‌తర్వాత ఇపుడు కన్నడసినిమాల్లోనే విలన్ పాత్రలకు వచ్యాచరు. తాజాగా వస్తున్న కెడి సినిమాలో ఆయన విలన్‌పాత్రలో కనిపిస్తున్నారు. బెంగ లూరులో 1970లో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈచిత్రా న్ని నిర్మిస్తున్నారు. యాక్షన్ హీరో ధృవల సర్జా .విరవి చంద్రన్, శిల్పాశెట్టికుంద్రా, సంజయ్‌దత్ వంటి అగ్రశ్రేణి నటులు నటిస్తున్నారు. కెజిఎఫ్ ఫ్రాంచైజీ ఈ చిత్రాని నిర్మిస్తోంది. కెడి చిత్రాన్ని ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. శిల్పాశెట్టి కూడా కీలక పాత్రపోషిస్తోంది. తమిళం, కన్నడ, తెలుగు, మలయాళం, హిం దీ భాషల్లో ఈ చిత్రం విడుదలవుతుంది. పాన్‌ఇండియా స్థాయి లో నిర్మిస్తుండటంతో సంజయ్‌దత్‌ను ఎంపికచేసినట్లు తెలుస్తోంది.

# ప్రపంచదేశాల్లో 68.52కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు

## 68.39 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, ఏప్రిల్ 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.52కోట్లమందికిరోనాసోకి వారిలో 68.39 లక్షలమందిచనిపోయారు. మరో 39,613మందిపరిస్థితి విష మించింది. రికవరీలు 65.78 కోట్లకుపైగా ఉన్నా మరో 2.03 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.82 కోట్లమందికి కరోనాసోకి 20.33 లక్షలమందిచనిపోయారు. మరో 6416 మందిపరిస్థితి ఆందో ళనగా ఉంది. రికవరీలు 24.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6880 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.08 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.58 కోట్లకుపైగా నమోదుకాగా 15.42 లక్షలమందిచనిపోయారు. మరో 15,526 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగామరో 1.41 కోట్లమంది ఇప్పటికీ ఆందోళనకరపరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,170 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,67,769 మందిపరిస్థితి విషమించినట్లు తెలుస్తోంది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కేసులురాగా 2,58,672 మరణాలు సంభవించాయి. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,73,817 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,824 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా ఉన్నాయి.వీరుకాకుండా 1,50,408 మందిఇప్పటికీ ఆసుపత్రుల్లో చేరి వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ఆదేశాలు హెల్త్ బులిటెన్లు వెలువరించాయి.

# వచ్చేవారమే బైడెన్ సునాక్‌ల భేటీ - ఉత్తర ఐర్లాండ్ సరిహద్దుల్లో పర్యటన

లండన్, ఏప్రిల్ 12: బ్రిటన్‌ప్రధానమంత్రి రిషిసునక్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌లు వచ్చేవారం భేటీ కానున్నారు. ఉత్తర అఐర్లాండ్‌లో వీరి భేటీ జరుగుతుందని, ఐరిష్ సరిహద్దును వీరిద్దరూ కలిసి సందర్శిస్తారని అంచనా. ప్రస్తుతం ఉత్తర ఐర్లాండ్‌లోనెలకొన్న రాజకీయ అనిశ్చితిని సర్దుబాటుచేసుకునేందుకు కూడా వీరి భేటీ మేలుచేస్తుందని పరిశీలకులు చెపుతున్నారు. గుడ్‌ఫ్రైడే శాంతి ఒప్పందంలోభాగంగా 25వ వార్షికోత్సవంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాల్గొంటారని అంచనా. ఆనాడు అమెరికా దౌత్యంతోనే 1998లో ఒప్పందం జరిగింది. ఉత్తర ఐర్లాండ్ రాజకీయాల్లో శాంతిని నెలకొల్పడంతోపాటు బ్రిటన్‌యూరోపియన్ యూనియన్‌నుంచి



వైదొలగడంపై వచ్చిన ఉద్రిక్తతలు బైడెన్ రాకతో సద్దుమణుగుతాయని అంచనా. సునక్ బైడెన్‌ను ఎయిర్‌ఫోర్స్ వన్‌లో వచ్చే బైడెన్‌ను గ్రీట్‌చేస్తారు. ఇద్దరూ కలిసి ఐర్లాండ్ సరిహద్దుల్లో పర్యటిస్తారు. బైడెన్ తరచూ తన ఐరిష్‌మూలాలగురించి ప్రస్తావిస్తూ ఉంటారు ఐరిష్ రిపబ్లిక్‌లో తన పర్యటనలో కొంత సమయం వెచ్చిస్తారని అంచనా. తమ కుటుంబీకులు ఉన్న ప్రాచీన ఇళ్లను కూడా సందర్శించడంతోపాటు రాజధాని డబ్లిన్‌నగరంలో కూడా ఎక్కువసేపు గడుపుతారు. ఆనాడు యుద్ధవాతావరణం నెలకొన్నప్రాంతాల్లో అమెరిక ఆజోక్యంతోనే శాంతి ఒప్పందం జరిగింది. తదనంతరం మళ్లీ బ్రెగ్జిట్ సందర్భంగా ఉత్తర ఐర్లాండ్ ఐర్లాండ్ బ్రిటన్‌ను వ్యతిరేకించింది. ఒకదశలో జోబైడెన్‌సైతంబ్రిటన్ బ్రెగ్జిట్ వాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. అయినా కూడా రిఫరెండమ్ కారణంగా బ్రెగ్జిట్ అమోదం జరపాల్సి వచ్చింది. ఫలితంగానే ముగ్గురుప్రధానమంత్రులు మారారు. ప్రస్తుతం రిషిసునక్ ఆధ్వర్యంలో అయినా ఐర్లాండ్‌లోశాంతిభద్రతలు నెలకొని బ్రిటన్‌తో సహవాసం చేస్తుందన్న ఆశలు అక్కడ నెలకొంటున్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 7825, మృతులు 11

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,76,002


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7825కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,76,002కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,04,771మంది కోలుకోగా 40,215మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,016కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,51,176కి చేరగా,79,97,840మంది వరకు కోలుకున్నారు. 1,48,461మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,54,020కి చేరింది.అందులో 67,67,854మంది కోలుకున్నారు. 71,660మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,80,212కి చేరింది.

అందులో 40,38,308 మంది కోలుకున్నారు. 40,332మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,99,805కి చేరింది.అందులో 35,59,452 మంది కోలుకున్నారు. 38,052 మంది మర ణించారు.

# టికెట్ కోసం పెద్దల చుట్టూ తిరిగి అడుక్కోను!

## బిజెపి సీనియర్ నాయకుడు లక్ష్మణ్‌సవది రాజీనామా

**బెంగళూరు, ఏప్రిల్ 12:** ఎన్నికల్లో మంచి అనుభవం సీనియారిటీ ఉన్న తనకు టికెట్ తిరస్కరించారని, తానేమీ టికెట్‌కోసం పెద్దలచుట్టూ తిరుగుతూ అడుక్కొనేవాడినికాదని కర్ణాటక సీనియర్ నాయకుడులక్ష్మణ్ సవది పేర్కొన్నారు. బుధవారం ఆయన బిజెపికి రాజీనామాచేసారు. అంతేకాకుండా కాంగ్రెస్‌నుంచి ఆయనకు ఫోన్లు రావడంతో సంప్రదింపులు కూడా జరుపుతున్నారు. త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన సన్నిహితులు స్పష్టంచేసారు. టికెట్ల కేటాయింపుపై బిజెపిలో అంతర్గత ముసలం ముదిరింది. పార్టీ మొదటి జాబితాలో కొందరికి టికెట్లు కేటాయించకపోవడంపైనే రుసరుసలు పెరిగాయి. వచ్చేనెలలోనేజరగనున్న ఎన్నికలకు ఆశావహులంతా ఎంతో నమ్మకంతో ఉంటే పార్టీ హైకమాండ్ వారి ఆశలపై నీళ్లు చల్లుతోందన్న విమర్శలున్నాయి. బిజెపి మాజీ ఎమ్మెల్యే దొడ్డప్పగౌడ పాటిల్ నారిబోల్ కూడా తాను పార్టీనుంచి వైదొలుగుతున్నట్లు తెలిపారు. మరోమంత్రి ఎస్ అంగర కూడా రాజీనామా హెచ్చరికలుచేసారు. ఈ ముగ్గురికీ హైకమాండ్ టికెట్లు నిరాకరించింది. అడ్డుకునే చిప్పపట్టుకుని యాచించేవాడిని కాదని, అందువల్లనే పార్టీనుంచి దూరం కావాలని నిర్ణయించుకున్నట్లు సవది వెల్లడించారు. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్ మాట్లాడుతూ తనతో ఎవ్వరూ బిజెపినేతలు ఇప్పటివరకూ సంప్రదింపులు జరపలేదని, నాకు టచ్‌లోకి కూడా రాలేదని స్పష్టంచేసారు. లక్ష్మణ్‌సవది మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడియూరప్పకు అత్యంత విధేయునిగా కొనసాగారు. అంతేకాకుండా లింగాయత్ నాయకుల్లో అత్యంతశక్తివంతమైన నాయకుడిగాపేరొంది. అలాగే సంస్థాగత నైపుణ్యంలో అందెవేసిన చేయి అని ఇప్పటికీ పార్టీనాయకులు చెపుతారు. 2018 ఎన్నికల్లో ఆయనపై పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి మహేష్ కుమాథహళ్లి గెలిచారు. అథని నియోజకవర్గంనుంచి లక్ష్మణ్‌పోటీచేసి ఓటమి చవిచూసారు. ఏడాది తర్వాత కాంగ్రెస్,.జనతాదళ్‌ఎస్ ప్రభుత్వంలో సామూహిక ఫిరాయింపులు జరిపిన సంఘటనలో లక్ష్మణ్ సవది పాత్రపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి. 2012లో తీవ్రస్థాయి వివాదం చెలరేగినా ఆయన అసెంబ్లీలో పోర్న్‌విడియోచూస్తున్నట్లుకనిపించినా నెట్టుకుని రాగలిగారు. మహేశ్ కుమతహళ్లి కూడా ఆనాడు ఫిరాయింపు నేతల్లో ఒకరుగా



ఉన్నారు. ఆనాడు పార్టీ ఫిరాయించి వచ్చిన అనేకమందికి టికెట్లు ఇచ్చారు. వారంతా ఇపుడు ఎమ్మెల్యేలుగా కూడా కొనసాగుతున్నారని లక్ష్మణ్‌సవది చెపుతున్నారు. ఇప్పటికే మాజీ సీఎం జగదీష్‌షెట్టార్ కూడా టికెట్ కేటాయింపుల్లో తనకు రిక్తహస్తంచూపించడంపై మండిపడుతున్నారు. నాయకత్వంతో చర్చించేందుకు ఆయన ఢిల్లీలోనే మకాం వేసారు. అయితే ఆయనకు ఎంతమాత్రం ఫలితం ఉండదని కూడా చెపుతున్నారు. యెడియూరప్ప మాత్రం షెట్టార్‌కు 99శాతం టికెట్ లభించే అవకాశం ఉందన్నారు. టికెట్‌రానిపక్షంలో తాను స్వతంత్ర అభ్యర్థిగా కూడా పోటీచేస్తానని హైకమాండ్‌ను షెట్టార్ హెచ్చరించారు.జాబితా వెల్లడికాకముందే సీనియర్ నాయకుడు మంత్రి కెఎస్ ఈశ్వరప్ప తాను ఎన్నికల రాజకీయాలనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అంతకుముందే తనకు టికెట్ ఇవ్వకపోవచ్చన్న సంకేతాలు రావడంతో ముందే గౌరవప్రదంగా తప్పుకున్నారు. మొత్తం 189 మంది అభ్యర్థులతో తొలిజాబితాను బిజెపి ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న అనేక మంది ఎమ్మెల్యేలను జాబితానుంచి తప్పించారు. కాంగ్రెస్‌నుంచి వచ్చి బిజెపిలో చేరినవారికి టికెట్లు ఇచ్చారని ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. మొదటిజాబితాలో 52 మంది కొత్త అభ్యర్థులున్నారు.

# ఐసిస్ ఉగ్రవాదులకంటే హీనంగా రష్యా దళాలు

## కత్తితో ఉక్రెయిన్ యుద్ధఖైదీల తలలు తెగనరుకుతున్న విడియోల విడుదల

**క్కీవ్, ఏప్రిల్ 12:** రష్యా దళాల్లోని సైనికులు యుద్ధ నేరాలకు పాల్పడుతున్నారని, పట్టు బడిన ఉక్రెయిన్ సైనికుల తలలను నరికివేయడంచూస్తుంటే వారు ఐసిస్ ఉగ్రవాదులకంటే హీనంగా ఉన్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్స్కీ ఆరోపించారు. రష్యా అనుసరిస్తున్న యుద్ధనేరాలపై విచారణ తప్పదని, ఎప్పటికైనా ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సిం దేనని ఆయన పేర్కొన్నారు. రెండురోజుల నుంచి ఇంటర్నెట్‌లో రష్యాసైనికులు ఒక వ్యక్తిని పట్టుకుని కత్తితో కోసి ఒక సైనికుడి తలను వేరుచేస్తున్నట్లు విడియో విడుదలయింది. ఆ సైనికుడి చేతికి పసుపురంగు బ్యాండ్ ఉంది. వాటిని కేవలం ఉక్రెయిన్‌సైనికులు మాత్రమే ధరిస్తారు. దీన్నిబట్టిచూస్తే రష్యా సైనికబలగాలు తాము ఆక్రమించుకున్న ప్రాంతాల్లో యుద్ధనేరాలకు పాల్పడుతు న్నారని ఆయన ఆరోపించారు. ఈ మృగాలు ఉక్రెయిన్‌పౌరులను ఎలా చంపుతున్నారనడానికి ఇదే నిదర్శనమని ఉక్రెయిన్ అధ్యక్షుడుపేర్కొన్నారు. చట్ట బద్ధమైన బాద్యత వహించి తీరాల్సిం దేనని, ఉగ్రవాదాన్ని జయిస్తామని తెలిపారు. ఉక్రెయిన్ విదేశాంగమంత్రి డిమిత్రో కులేబా మాట్లాడుతూ రష్యాదళాలు ఉక్రెయిన్ యుద్ధఖైదీని ఎలా చంపుతున్నదీ ప్రత్యక్షంగా విడియో పంపించి ప్రజలను, ఉక్రెయిన్‌సైనికులను మరింతగా భయభ్రాంతులకు గురిచేసే కుట్రలకు తెరతీసారని ఆరోపించారు. ఐసిస్ కంటే అధ్వానంగా రష్యా మారిందని అందులోనూ ఇపుడు ఐక్యరాజ్యసమితి భద్రతామండలికి అధ్యక్షస్థానంలో ఉందని రష్యా ఉగ్రవాదులను ఉక్రెయిన్‌నుంచి పారద్రోలుతామని, ఐక్యరాజ్యసమితి ఈ యుద్ధనేరాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని జెలెన్‌స్కీ తెలిపారు. 2014:2017 మధ్యకాలంలో ఐసిస్ మిలిటెంట్లు ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్న విడియోలను విడుదల చేస్తుండే వారు. ఇపుడు రష్యా దళాలు ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నాయని ఉక్రెయిన్ నేతలు ఆరోపిస్తున్నారు. ఆదేశ సెక్యూ రిటీ ఏజెన్సీ ఈ విడియోపై విచారణ జరుపుతున్నామని యుద్ధనేరం కిందనే పరిగణిస్తున్నట్లు వెలలడించింది. ఉక్రెయిన్‌లో రష్యా ఆక్రమిత ప్రాంతాల్లో ఆ దళాలు మృగాల్లాగా వ్యవహరిస్తున్నాయని జెలెన్‌స్కీ ధ్వజమెత్తారు.

# సొంత పౌరులపై సైనిక ప్రభుత్వం వైమానిక దాడి - చిన్నారులు సహా 100 మంది మృతి

**మయన్మార్, ఏప్రిల్ 12:** మయన్మార్‌లో పాలక సైన్యం దారుణానికి తెగబడింది. సొంత పౌరులపై వైమానిక దాడి జరిపింది. సైనిక పాలనకు వ్యతిరేకించే ఓ వర్గంపై ఆర్మీ ఎయిర్ స్ట్రైక్ చేసింది. ఈ భీకర దాడిలో 100 మందికిపైగా చనిపోయారు. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారు. కాగా సగయింగ్ ప్రాంతంలోని పాజిగై గ్రామంలో సైనిక పాలనను వ్యతిరేకించే ప్రతిపక్షం పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది హాజరయ్యారు. సరిగ్గా అదే సమయంలో మయన్మార్ సైన్యం ఆ గ్రామంపై ఫైటర్ జెట్‌తో బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 100 మందికిపైగా మరణించగా, మృతుల్లో మహిళలు, 20 నుంచి 30మంది చిన్నారులు, స్థానికంగా ఏర్పడిన ప్రభుత్వం వ్యతిరేక సాయుధ గ్రూపులు, ఇతర ప్రతిపక్ష సంస్థల నాయకులు కూడా ఉన్నారని ప్రత్యక్ష సాక్షి ఒకరు మీడియాతో వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. అయితే మయన్మార్ సైన్యం వివరాలను బయటకు పొక్కనీయకపోవడంతో కచ్చితమైన మృతుల సంఖ్య తెలియడం లేదు. ఇక ఈ దాడి తామే చేసినట్లు అక్కడి సైనిక



ప్రభుత్వం జుంటా ప్రకటించింది. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నందున పాజిగై గ్రామంపై అటాక్ చేశామని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ధృవీకరించారు. ఈ ఘటనను ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండించింది. మయన్మార్ మిలిటరీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ప్రతినిధి స్టెఫాన్ దుజారిక్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా అమాయక పౌరులపై సాయుధ దళాల దాడిని ఉగ్రవాద సైన్యం జరిపిన హేయమైన చర్యగా ప్రతిపక్ష నేషనల్ యూనిటీ ప్రభుత్వం పేర్కొంది. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 2021లో ప్రజాస్వామ్య ప్రభుత్వం నుంచి సైన్యం దేశ అధికారాన్ని లాక్కుంది.

# ఈశాన్య రాష్ట్రాలపై ప్రధాని మోడీ ఫుల్ ఫోకస్

## అసోంలో రూ.14,300 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

**డిస్పూర్, ఏప్రిల్ 12:** ఢిల్లీకి ఈశాన్య రాష్ట్రాలు భౌగోళికంగా దూరం కావొచ్చు. కానీ నా మనస్సుకు మాత్రం దగ్గరే అంటూ గతంలో వ్యాఖ్యానించిన ప్రధాని మోడీ వారి ఆశలను సాకారం చేసేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఏప్రిల్ 14న అస్సాంలో పర్యటించనుండడం, వేలాది కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనుండడం విశేషం. ఈ పర్యటనలో ప్రధాని మోడీ దాదాపు రూ.14,300 కోట్లతో నిర్మించిన ఎయిమ్స్, మూడు మెడికల్ కాలేజీలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో ఇతర ప్రాజెక్టులతో పాటు, పలాష్‌బరి-సువల్‌కుచిని కలుపుతూ బ్రహ్మపుత్ర నదిపై వంతెనకు శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటు రంగ్‌ఘర్, శివసాగ సందరీకరణ కార్యక్రమాన్ని కూడా మోడీ ప్రారంభిస్తారని పిఎంఓ ప్రకటనలో తెలిపింది. 10వేల మందికిపైగా ప్రదర్శకులు పాల్గొనే మెగా బిహు నృత్య కార్యక్రమంలో కూడా ప్రధాని మోడీ పాల్గొననున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాన మంత్రి మోడీ, గౌహతిలోని ఎయిమ్స్‌కు చేరుకుని, కొత్తగా నిర్మించిన క్యాంపస్‌ని జాతికి అంకితం చేస్తారు.

అస్సాం అడ్వాన్స్‌డ్ హెల్త్ కేర్ ఇన్నోవేషన్ ఇన్‌స్టిట్యూట్‌కి శంకుస్థాపన చేస్తారు. అర్హులైన లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డులను పంపిణీ చేయనున్నారు.

## విక్టరీ వెంకటేష్ 'సైంధవ్' కీలక షెడ్యూల్ కంప్లీట్



విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్ మార్క్ చిత్రం సైంధవ్..కు టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. విహారికి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ శరవేగం గా జరుగుతోంది.. ఈచిత్రం ఇప్పటికే హైదరాబాద్‌లో చాలా ముఖ్యమైన షెడ్యూల్‌ను పూర్తిచేసు కుంది.. ఓ పాట చిత్రీకరణ కోసం భారీసెట్ వేశారు.. మొదటి షెడ్యూల్‌లోప్రదాన నటులపై కీలకమైన సన్నివేశాలను , ఫైట్ సీక్వెన్స్‌ను గ్రాండ్‌గా రూపొందించారు. సినిమా రూపుదిద్దుకుంటున్న తీరుపట్ల చిత్రం యూనిట్ సంతోషంగా ఉంది.. సినిమా టైటిల్‌పోస్టర్, గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందనతో ఆసక్తిని పెంచాయి.. సైంధవ్ భారీ బడ్జెట్‌లో భారీస్థాయిలో రూపొందుతోంది.. వెంకటేష్‌కెరీర్ లోనే ఇది అత్యంత కాస్ట్లీమూవీ కానుంది. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. అలాగే పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.. పాన్‌ఇండియా మూవీగా అన్నిదక్షిణాది భాషలులతోపాటు హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది.

## టీజర్ బాగుంది సినిమా ఇంకా బాగుంటుంది: రానా

శ్రీ సింహా కోడూరి, కావ్యా కళ్యాణ్‌రామ్ హీరోహీరోయిన్లుగా వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఫణిదీప్ దర్శకత్వంలో రజనీ కొర్రపాటి, రాకేష్‌రెడ్డి గడ్డం, హిమాంక్‌రెడ్డి దువ్వూరి నిర్మిస్తున్నచిత్రం ఉస్తాద్.. ఈసినిమా టీజర్‌ను బుధవారం ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు. శ్రీ సింహా సహా ఈ టీమ్‌లో దాదాపు అందరితో నాకు అనుబంధంఉందన్నారు. రాకేష్ నాతో నెంబర్ వన్ యారి చేశాడని అన్నారు. హిమాంక్ నా టాలెంట్ ఏజెన్సీ నడిపాడని అన్నారు.. ఇక సింహా అయితే బాహుబలి



సమయంలో ఐదేళ్లపాటు,నాతో ట్రావెల్ చేశాడని అన్నారు. టీజర్ చాలా బాగుందని అందరూ మంచి సినిమా చేసుంటారని అనుకుంటున్నానని అన్నారు. నాకు బైక్ నడపటం రాదన్నారు.. అయితే ఎవరైతే బాగా వెహికల్ నడుపుతుంటారో వారిని బాగా ఇష్టపడుతుంటానని అన్నారు.. డైరెక్టర్ ఫణిదీప్‌ను రీసెంట్‌గానే కలిశానని అన్నారు.. పవన్‌కల్యాణ్ టైటిల్ లాంటిదే ఓ మోటార్ బైక్‌కు పెట్టాశాడంటే అతని గట్స్ వేరే స్థాయి అని అర్థమవుతుందన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. హీరో శ్రీసింహా మాట్లాడుతూ, ఈ సినిమా కథ విన్నాను అపుడు అందులో హీరోకి బైక్ బాగా నడపటం రావాలి. నాకేమో అంతంతమాత్రమే వచు ... అందుకని ముందే చెబితే హీరోని ఎక్కడ మార్చేస్తారో అని చెప్పకుండా రేపు షూటింగ్ ఉందనంగా చెప్పానని అన్నారు. తనకు గుండెల్లోరాయి పడ్డట్లయ్యింది..ఈసినిమాలో హీరోకి బైక్‌ఎలాగైతే ఉస్తాద్ అయ్యిందో నాకు కూడ అలాగే అయ్యిందన్నారు. హిమాంక్ రెడ్డి దువ్వూరు,, డైరెక్టర్ ఫణిదేవ్, వెంకటేష్ మహ,యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## 'బిచ్చగాడు 2' నుంచి సాంగ్



బిచ్చగాడు మూవీతో బెస్ట్ హిట్ అందుకున్నారు విజయ్ అంతోని.. తెలుగులోనూ ఈచిత్రంచాలా పెద్ద విజయంసాధించింది.. ఈ చిత్రానికి సీక్వెల్‌గా స్వీయ దర్శకత్వంలో బిచ్చగాడు 2తో వస్తున్నారు విజయ్.. బిచ్చగాడు 2 నుంచి ఆ మధ్య విడుదల చేసిన ఫస్ట్ లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి సెకండ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. చెల్లి వినవే.. నా తల్లీ వినవే.. నీ అన్నను కానూ అమ్మను నేను.. చిట్టీ వినవే.. అంటూ సాగే ఈ గీతాన్ని భాష్యశ్రీ రాయగా అనురాగ్ కులకర్ణి ఆలపించారు... విజయ్ అంతోనీ సంగీతం అందించారు.. అనాథలైన హీరో, అతని సోదరి చిన్నతనంలో అను భవించిన కష్టాలు,సమస్యల నేపథ్యంలోసాగే గీతంలా కన్పిస్తోంది.. ఇప్పటికే ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈ సమ్మర్‌కుమంచి రిజల్ట్ అందుకుంటుందనిఅంటున్నారు...

## ఎన్టీరామా శతకావిష్కరణ

ఎన్టీఆర్ మీద అమిత అభిమానంతో ఎన్టీరామా.. అనే మకుటంతో శతకం రాసి అక్కిరాజుగారు తన అభిమానాన్నిచాటుకున్నారని తెలంగాణ ఎమ్మెల్సీ, తొలి శాసన సభాపతి మధుసూదనాచారి అన్నారు. ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థల నటుడు, పద్యకవి అక్కిరాజు సుందర రామకృష్ణ రచించిన ఎన్టీరామా శతక ఆవిష్కరణను వనస్థలిపురం హిల్‌కాలనీలో నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథి మధుసూదనాచారి



మాట్లాడారు.. రంగస్థలనటుడుగా ఎంతో ఘనంగా రాణించిన సుందర రామకృష్ణ పద్యకవిగా తన ప్రతిభను కనబర్చారన్నారు. సులభమైన శైలిలో ఈ శతకం అందరికీ అర్థం అవుతుందన్నారు. కవి సుందర రామకృష్ణ ప్రతిస్పందిస్తూ.. చిన్నతనం నుంచే ఎన్టీఆర్ అభిమానిగా ఆయన్ని సినిమాల్లో చూస్తూ పెరిగానని అన్నారు.. శ్రీ కృష్ణరాయబారం నాటకం ఢిల్లీలో ఆయన పివి ముందు ప్రదర్శించి వారి ప్రశంసలనుఅందుకోవటం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం అన్నారు. అలాగే జమునతో కలిసి 1983 నుంచి 93 వరకు రంగస్థలంపై కలిసి నటించారని వివరించారు. శతకంలోని పద్యాలన్నీ ఆలపించి వీనుల విందు చేశారు.. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గాయని ప్రసన్న విశ్వకర్మ సంఘ నాయకులు మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ మూవీపై తాజ్ అప్‌డేట్

టాలీవుడ్ లెజండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్‌గా దర్శకుడు మెహర్‌రమేష్ తెరకెక్కిస్తున్న మాస్ చిత్రం భోళాశంకర్.. అందరికీ తెలిసిందే. మరి వాల్తేరు వీరయ్య లాంటి సాలిడ్ హిట్ తర్వాత రీమేక్ అయినప్పటికీ కూడ ఈసినిమాపైమంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమా రిలీజ్ అయితే ఆల్‌రెడీ వాయిదా పడిన సంగతి తెలిసిందే.. అందులో భాగంగా కాస్త గ్యాప్ తీసుకుని మేకర్స్ షూటింగ్‌ను అయితే ఇపుడు



స్టార్ట్‌చేస్తున్నారు. మరి లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఈసినిమాకు ఇంకా నెలరోజులు షూటింగ్ బ్యాలెన్స్ ఉన్నట్టుగా తెలుస్తోంది.. దీంతో షూటింగ్ అంతా కంప్లీట్ చేసుకుని ఈసినిమా ఆగ్టు రిలీజ్‌కు సిద్ధంకానుంది.. ఇక ఈసినిమాలో కీర్తి సురేష్ చిరుసోదరి పాత్రలోనటిస్తోంది.. మహతి సాగర్ సంగీతం అందిస్తున్నారు. ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ బడ్జెట్‌తోఈసినిమాను నిర్మిస్తోంది.




## ఇప్పటి అమ్మాయిలకు అప్పటి శకుంతల కనెక్ట్ అవుతుంది:



ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ దర్శకత్వంలోరూపొందుతున్న పౌరాణిక ప్రేమకథా చిత్రం 'శాకుంతలం' . ఈ ఎపిక్ లవ్‌స్టోరీలో సమంత , దేవ్‌మోహన్ జంటగా నటించారు. ఈ విజువల్ వండర్ ప్రపంచ వ్యాప్తగా ఏప్రిల్ 14న రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు గుణశేఖర్ మీడియాతో మాట్లాడారు.. ఆయ న మాటల్లోనే... మనల్ని ఎగ్జయిట్ చేసే కథలను మనంజనాలకు ఇంకా ఎగ్జయిటింగ్‌గా చెప్పొచ్చు అనే ఆలచనతో ముందు హిరణ్య కశ్యప స్క్రిప్టు మీద 5 ఏళ్లు వర్క్‌చేశాను. అందులో రెండేళ్లు స్క్రిప్టు మీద, 3 ఏళ్లు ప్రీప్రొడక్షన్ మీద వర్క్‌చేశాను.. అంతా పని పూర్తయ్యింది.. ఇక సినిమాను తెరకెక్కించటం మాత్రమే మిగిలిందను కున్న తరుణంలో కోవిడ్ వచ్చిది. అదే సమయంలోమాతో ఉన్న ఓ హాలీవుడ్ సంస్థ మరో వర్క్‌పై ఫోకస్‌పెట్టింది..దీంతో ఆ ప్రాజెక్టును హోల్డ్‌లోపెట్టాం.. లాక్‌డౌన్ సమయంలో కాంపాక్ట్‌గా ఓ లవ్‌స్టోరీ చేద్దామనిపించింది.. లవ్‌స్టోరీ అన్నపుడు కొన్నిపురాణాలు, ఇతిహాసాలు, రిఫర్ చేశాను.. ఆ క్రమంలో అభిజ్ఞాన శాకుంతలం నన్నెంతోఎట్రాక్ట్ చేసింది.. దీన్ని సోషలైజ్ చేయటమెందుకు? అలాగే తీస్తే బెటర్ అని మొదలుపెట్టాను. సమంత మంచి నటికాబట్టి శకుంతల పాత్రలో రొమాంటిక్ యాంగిల్‌ను నేను సెకండ్రీ చేశాను. పెర్ఫార్మర్‌గా క్యారెక్టర్‌ను డిజైన్ చేశాను.. తన ఆత్మాభిమానం కోసం అప్పట్లో నిలబడిందనేది కథాంశం... ఇపుడు మహిళలు, అన్ని రంగాల్లో ఫైట్‌చేస్తూ తమ గుర్తింపు సంపాదించుకుం టున్నారు.. అందుకనే నేటితరం అమ్మాయిలకు అప్పటి శకుంతల కనెక్ట్ అవుతుంది. కాగా శకుంతలకు జంతువులే స్నేహితులు కాబట్టి జంతువులను క్యారెక్టర్స్‌గా చిత్రీకరించాలి.. కాబట్టి నేను సీజీ మీద ఆధారపడాల్సి వచ్చింది. ఇపుడు ఆడియెన్స్‌చాలా అడ్వాన్స్డ్‌గా ఉన్నారు. కాబట్టి వాటిని స్క్రీన్‌పై చూపించాలంటే మంచి బడ్జెట్ కావలి.. లేదా తీయటం మానేయాలి.. సీజీ వర్క్‌కోస్ం 14స్టూడియోస్‌తో కలిసి పనిచేశాం.. త్రీడీని రెగ్యులర్ స్క్రీన్స్‌లోచూడలేమనే సంగతి తెలిసిందే.. దాన్ని బయటి థియేటర్‌లోనే చూడాలి.. అందువల్ల రీసెంట్‌గా ప్రసాద్ ఐమ్యాక్స్‌లో నేను ఆడియెన్స్‌తోకలిసి ఈసినిమా చూశాను. చిన్నచిన్న టెన్నికల్ ఎర్రర్స్‌ను ఐడెంటిఫై చేశాను.. ఇపుడు దాన్నికరెక్ట్ చేస్తున్నాను.. ప్రీమియర్స్‌కు అంతా బయటివాళ్లు వచ్చారు. వారి నుంచి కంటెంట్ మీద సూపర్ రెసా ప్స్ వచ్చింది.. శకుంతల పాత్రలోరెండు షేడ్స్ ఉంటాయి. ఒకటి శృంగార శకుంతల, రెండోది ఆత్మాభిమానం గల శకుంతల... మణిశర్మగారు ఎప్పటి నుంచో పీరియాడిక్ సినిమాచేయాలను కుంటున్నారు. అపుడునేను శాకుంతలం కోసం అప్రోచ్ అయ్యాను. ఆయన తనదైన శైలిలో అద్భుతమైన సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు.

## గోపీచంద్ 'రామబాణం' సెకండ్ సింగిల్

మ్యాచోస్టార్ హీరో గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కలిసి రెండు బ్లాక్‌బస్టర్లను అందించారు. ఇపుడు వారి మూడో చిత్రం రామబాణం. హ్యాట్రిక్ పూర్తిచేయనున్నారు. పీపుల్ మీడియాఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. యాక్షన్ అంశాలతో కూడిన ఫ్యామిలీ



ఎంటర్‌టైనర్‌గా రూపొందుతుంది.. ఫస్ట్‌సింగిల్ ఐఫోన్ సాంగ్‌కు మంచిస ్పందన వచ్చింది..తాజాగా ఈచిత్రం సెకండ్ సింగిల్ దరువెయ్యరా..పాటను ఏప్రిల్ 14న కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జరిగే గ్రాండ్ ఈవెంట్‌లో లాంచ్ చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. గోపీచంద్, డింపుల్ హయతి పండగ వాతావరణంలోసంప్రదాయ దుస్తుల్లో గ్రేస్‌ఫుల్‌గా డ్యాన్స్‌చేస్తున్న అనౌన్‌మెంట్ పోస్టర్ ఆకట్టుకుంది.. భూపతిరాజా ఈచిత్రానికి కథను అందించారు.. మిక్కీ జేమేయర్ సంగీతం అందిస్తున్నారు.. జగపతి బాబు, ఖుష్బూ ముఖ్యతారాగణంగా నటిస్తున్నారు. సమ్మర్‌కానుకగా ఈచిత్రం మే5న విడుదలకు సిద్ధమవుతోంది.

## వెన్నెల పాత్రకి కీర్తిసురేష్ డబ్బింగ్ వీడియో వైరల్

నాచురల్‌స్టార్ నానిహీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దసరా.. ఈ చిత్రంలో కీర్తి సురేష్ నాని సరసన హీరోయిన్‌గా నటించింది. వెన్నెల పాత్రతో కీర్తి సురేష్ ఎంతోమంది హృదయాలను గెలుచుకుంది.. ఈ మేరకు కీర్తి సురేష్ తన పాత్ర వెన్నెలకి డబ్బింగ్




చెబుతున్నవీడియోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు.. ఈ పాత్రకి వెన్నెల వేరే స్థాయిలోడబ్బింగ్ చెబుతోంది.. .ఈవీడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారుతోంది.. సముద్రఖని, సాయికుమార్, పూర్ణ, దీక్షిత్‌శెట్టి తదితరులు కీలక పాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. ఈచిత్రం బాక్సాఫీసువద్ద మంచి వసూళ్లను రాబడుతోంది.

## ఓటిటి లోకి రాబోతున్న 'ఓ కల'

దీపక్ కొలిపాక దర్శకత్వంలో లక్ష్మీ నవ్యమోటూరు, రంజిత్ కుమార్ కొడాలి నిర్మిస్తున్నచిత్రం ఓ కల.. ఈచిత్రం ట్రైలర్‌ను తాజాగా ప్రముఖ నిర్మాత దిల్‌రాజు విడుదల చేశారు. ఏప్రిల్ 13 నుంచి ఈచిత్రం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.. ఎటిర్నిటి ఎంటర్‌టైన్‌మెంట్, అహం అస్మి ఫిల్మ్స్ బ్యానర్‌పై గౌరీశ్ యేలేటి, రోషిణి, ప్రాచీ ఠక్కర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.



ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు దీపక్ కొలిపాక మాట్లాడుతూ, ఓకల చిత్రం అనేది ఓ సోషియో లవ్ డ్రామా అన్నారు. ఈచిత్రంలోని సన్నివేశాలు చాలా మంది నిజ జీవితాలకు దగ్గరగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికీ ఈచిత్రం గుర్తుండిపోతుందన్నారు. ఇది తొలి చిత్రమన్నారు. గతంలో నేను కొన్ని షార్ట్‌ఫిల్మ్స్‌కి దర్శకత్వం వహించినట్టు తెలిపారు. అలాగే దర్శకత్వంలో తాను ప్రత్యేక శిక్షణ పొందానని తెలిపారు. ప్రొడ్యూసర్ మహేష్ మాట్లాడుతూ, ఓ కల చిత్రం ఏప్రిల్ 13న విడుదల అవుతుందన్నారు. ఈచిత్రాన్నిఆదరించటానికి వచ్చిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. ఇది తన తొలి చిత్రమని, రెండో చిత్రం కూడ షూటింగ్‌పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, హీరోగౌరీశంకర్, హీరోయిన్ రోషిని తదితరులుమాట్లాడారు.

## 'మేమ్ ఫేమస్' ఫస్ట్‌సింగిల్ ముచ్చట్లు



రైటర్ పద్మభూషణ్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్, ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు మేమ్‌ఫేమస్..సుమంత్ ప్రభాస్ ప్రధాన పాత్ర పోషించటంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. మణి ఏగుర్ల, మౌర్యచౌదరి, సార్య, సిరిరాసి ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. అనురాగ్‌రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సినిమా ఫస్ట్‌లుక్, టీజర్‌కు మంచిస్పందన వచ్చింది.. ఇపుడు మేమ్ ఫేమస్ మ్యూజికల్ జర్నీ ప్రారంభం కానుంది.త్వరలోనే ఈసినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయనున్నారు.. రైటర్ పద్మ భూషణ్‌కు అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ అందించిన కళ్యాణ్ నాయక్ మ్యూ ్యజికల్ ఎంటర్‌టైనర్ మేమ్ ఫేమస్ కోసం 9 పాటలను కంపోజ్ చేశారు. ఆస్కార్ వేదికపై తెలుగు పతాకాన్ని ఎగురవేసిన కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ ఒక్కో పాటను పాడారు. ప్రముఖ గాయని మంగ్లీ మరో పాటను ఆలపించారు. మిగిలిన పాటలను ప్రముఖ సింగర్స్ ఆలపించారు.. ఈచిత్రం ఫస్ట్ సింగిల్ 'అయ్యయ్యో ..పాటను ఏప్రిల్ 14న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.

## యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లు అందజేసిన ఎంజీఆర్ యువసేన



కొత్తూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలో గల పారాపురం గ్రామ యువతకు బుధవారం ప్రముఖ సామాజికవేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మామిడి గోవిందరావు యువసేన సభ్యులు వాలీబాల్ మరియు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ యువసేన సభ్యులు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా పాతపట్నం నియోజకవర్గంలో యువతకు క్రికెట్, వాలీబాల్, టోర్నమెంట్లు నిర్వహిస్తూ క్రీడాకారులకు దుస్తులు, వాలీబాల్, క్రికెట్ కిట్లు ఎంజీఆర్ అందజేస్తున్న సంగతి విధితమే. గ్రామీణ యువకులు కష్టపడి క్రీడల్లో రాణించి క్రీడల ద్వారా గ్రామాలకు కీర్తిప్రతిష్టలతో పాటు గ్రామాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఎంజీఆర్ యువసేన సభ్యులు సూచించారు. కార్యక్రమంలో ఆరుబోలు దశరథరావు, బుడ్డ చక్రధర్, వాలిపల్లి వెంకటరమణ, బిల్లింగి భాస్కరరావు, రామకృష్ణ, పారాపురం ఎంజీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నెయ్యిల కుల మైదాన మత్స్యకారుల అవగాహన ఆత్మీయ సమ్మేళనం



పలాస, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

నరసన్నపేట నియోజకవర్గం పోలాకిలో శ్రీకాకుళం జిల్లా నెయ్యిల కుల మైదాన మత్స్యకారుల అవగాహన ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొని మాట్లాడారు. వైఎస్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు ఇవ్వడం జరిగిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నెయ్యిల కుల మైదాన మత్స్యకారుల కోరిక మేరకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, తద్వారా రాజకీయ ప్రాతినిధ్యం కూడా పెంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే మీ కోరిక మేరకు 75 శాతం సబ్సిడీతో వలలు, ఇతర వేట వస్తువులు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టిలో ఉంచగా ప్రస్తుతం సబ్సిడీతో పాటు ఎఫ్‌డిఐస్ నిధులు సైతం వాటికి జోడించి 75 శాతంతో అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరితో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, డీసీసీబి చైర్మన్ కరిమి రాజారావు, జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షులు కోనాడ నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షులు నెయ్యిల కుల సంక్షేమ సంఘం సింగిడి సూరిబాబు, సింగిడి వాసు, గురునాధరావు, వెంకటరమణ, సింహాద్రి, లోకేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు



ఆమదాలవలస, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పన ద్వారా అభివృద్ధికి నిజమైన సారధిగా నిలుస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం కలివరం గ్రామపంచాయతీ పరిధిలో ముద్దాడపేట గ్రామం వద్ద సుమారు 3 కోట్ల 63లక్షల నిధులతో సుమారు 5 కిలోమీటర్ల పనులు పూర్తి చేసిన ఆమదాలవలస నుంచి వయా కనుగులవలస, ముద్దాడపేట రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోను సర్వమత గ్రంథాలుగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజల్లో విశ్వసనీయత చెక్కు చెదరలేదని పేర్కొన్నారు. గత మూడున్నర ఏళ్లలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సిఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకు వచ్చిన ఏకైక సిఎం జగన్ అని పునరుద్ఘాటించారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావు లేకుండా అవినీతి రహిత పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. యువతకు ఉపాధికల్పన, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, జగనన్న విద్యాదీవెన, విద్యాకానుక, అమ్మఒడి, మత్స్యకార భరోసా, కాపునేస్తం, అగ్రకులాల్లోని పేదలకు ప్రత్యేక కార్పోరేషన్ల ద్వారా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కిడ్నీ బాధితులను ఆదుకోవడంతో పాటు విమానాశ్రయాలు, నౌకాశ్రయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి అంతే స్థాయిలో సంక్షేమాన్ని అందించడమే సీఎంభావిస్తున్నారన్నారు. ప్రజల్లో తన స్థానాన్ని మరింత పదిల పర్చుకుని ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ఎంతో నిర్భరంగా పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాలు అమలు పరుస్తూ మూడేళ్లుగా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గరుగుబెల్లి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు, స్థానిక సర్పంచ్ తొంపల ఉమా, స్థానిక నాయకులు గురుగుబెల్లి గిరి, పైడి మురళి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## చర్యలు తప్పవు : ఎంఈఓ

మందస, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మండలం కిల్లోయి కాలనీలో ఉన్న ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ మరియు ప్రధానోపాధ్యాయుడు నిర్లక్ష్యం కారణంగా వంట పనిలో పిల్లల్ని నియమించడంతో 9వ తరగతి చదువుతున్న టి.గోపికి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గోపికి తీవ్రంగా చేయి కాలిపోయింది. ఈ ప్రమాదాన్ని దాచిపెట్టి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి బాధ్యత వహించవల్సిన ప్రధానోపాధ్యాయుడు తీవ్రమైన నిర్లక్ష్యంతో సమస్యను మరుగుపర్చాలని ప్రయత్నించడం వల్ల గోపి చెయ్యి మరింత ఇన్ఫెక్షన్‌కు గురైంది. కిల్లోయి గిరిజన హాస్టల్‌లో చదవుతున్న అనేక మంది ఎస్సీ, ఎస్టీ పిల్లలు ఇలాంటి ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. ఇంతకు మునుపు కూడా ఒక గిరిజన అబ్బాయి మరణించిన సంగతి తెలుస్తోంది. వెంటనే ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి. అతి పేద కుటుంబం అయిన ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి. హాస్టల్లో ఉన్న సమస్యలను ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ప్రజా సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖాధికారి లక్ష్మణరావు తెలిపారు.

## లోతుగెడ్డ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు-నువ్వే మా నమ్మకం



కొత్తూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం కొత్త కొత్తూరు (కూర్మనాథపురం) గ్రామంలో బుధవారం కొత్తూరు వైస్ ఎంపీపీ పాతపట్నం నియోజకవర్గనేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు.. మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలు గురించి నేరుగా ప్రజల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. జగనన్న పాలనలో ప్రజలు స్పందించిన తీరుకు లోతుగెడ్డ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో రెండోసారి మరలా జగనన్నే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం తథ్యమని ఇది ప్రజల మాటగా ఆయన స్థానిక విలేకర్లకు వెల్లడించారు. కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్, కర్లెమ్మ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, లోతుగెడ్డ ఆనంద్,లోతుగెడ్డ కృష్ణ, రామదాసు, చోడవరపు అప్పలస్వామి జ్ఞానేశ్వరరావు పిన్నింటి జలనాయుడు, టొంపల గోపి తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణ కోసం చర్యలు చేపట్టండి : ఎంపీడీఓ



సంతబొమ్మాళి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

వేసవిలో నీటి ఎద్దడి రాకుండా గ్రామాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ ఉమాసుందరి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏ పంచాయతీల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంది కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. భావనపాడులో త్రాగునీటి ఇబ్బందులు ఉన్నాయని పక్కనున్న దేవునాల్తాడ నుంచి త్రాగునీరు తెచ్చుకోవల్సి వస్తుందని కార్యదర్శి రాజు అధికారులు దృష్టికి తెచ్చి ఇక్కడ ట్యాంకర్‌ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. అలాగే హెచ్‌ఎన్‌పేటలో బోరు వేసినా ఉప్పునీరే వస్తుందని, బోరుభద్రలో రెండు బోరులు పాడయ్యాయని అధికారుల దృష్టికి తెచ్చారు. నీటి ఎద్దడి నివారణకు కోసం కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, ఫిర్యాదు రిజిస్టర్ పెట్టామని ఎంపీడీఓ చెప్పారు. ఎక్కడ తాగునీటి ఇబ్బంది ఉన్నా ముందుగా రిజిస్టర్‌లో నమోదు చేసి కావల్సిన సామాగ్రిని తీసుకు వెళ్లాలని ఎంపీడీఓ సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ ప్రతినిధులు పొందల రామకృష్ణ, నక్క భీమారావు, పంచాయతీ విస్తరణాధికారి శశిభూషణరావు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ మధు, పలువురు కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

## ఏరియా కోఆర్డినేటర్‌గా రవికుమార్ బాధ్యతలు స్వీకరణ

ఆమదాలవలస, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ గ్రామీణ నిర్మూలనా సంస్థ (సెర్ప్) ద్వారా ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలను, నవరత్నాల పేరుతో గ్రామీణ ప్రజలకు లబ్ధి చేకూర్చుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు ఎచ్చెర్ల, ఆమదాలవలస నియోజకవర్గాలకు ఏరియా కోఆర్డినేటర్‌గా పి.రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన డిఆర్‌డిఏలో డిపిఎం ఫైనాన్స్‌గా పని చేశారు. బుధవారం శాసనసభాపతిని మర్యాదపూర్వకంగా కలుసుకునిమండల మహిళా సమాఖ్యలో బాధ్యతలు తీసుకున్నారు. తదనంతరం మండల మహిళా సమాఖ్య సిబ్బంది సమీక్ష సమావేశంకు అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి పుష్పగుచ్ఛంతో స్వాగతించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పైడి కూర్మారావు, అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావు, ఉమా, జగదీష్, ఎఫ్‌పిఓ, సిసి రామప్పడు తదితరులు పాల్గొన్నారు.

## భావనపాడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పరిసర ప్రాంతాలు పరిశీలించిన ఎమ్మెల్సీ 'దువ్వాడ'



టెక్కలి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్న ప్రతిష్టాత్మకమైన భావనపాడు గ్రీన్ ఫీల్డ్ పోర్టు పరిసర ప్రాంతాలను ఎమ్మెల్సీ, టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పరిశీలించారు. గత అనేక సంవత్సరాలుగా కలగానే మిగిలిపోయిన పోర్టుని ర్మాణం మరికొద్ది రోజుల్లో సహకారమవుతున్న నేపథ్యంలో సిఎం పర్యటనకు ఏర్పాట్లును దగ్గరుండి మరి పర్యవేక్షించారు. పోర్టు కాంట్రాక్టుపనులు దక్కించుకున్న విశ్వసముద్ర కన్‌స్ట్రక్షన్స్ అధినేత అనిల్‌కుమార్‌తో కలిసి మూలపేట, లింగుడు, నౌపడ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జరుగుతున్న పనులను సమీక్షించారు. లక్షలాది మంది అభిమానులు ప్రజలు జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. జీడి తోటలు దాటుకుంటూ సముద్రతీర ప్రాంతంలో పర్యటించారు. అనంతరం నౌపడా ప్రాంతంలో పునరావాసానికి ఏటాయించిన స్థలంలోనే బహిరంగ సభ నిర్వహించేందుకు సలహాలు జరుగుతున్న నేపథ్యంలో దువ్వాడ శ్రీనివాస్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఏదేమైనా సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్, ఎస్‌పి రాధికతో సమీక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం సంయుక్త కలెక్టర్ నవీన్‌కుమార్, టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, సిఐ చంద్రమౌళి, వివిధ హోదాల్లో గల అధికారులు, మూలపేట పంచాయతీ సర్పంచ్ జీరు బాబూరావు, సంతబొమ్మాళి వైస్ ఎంపీపీ సభ్యులు నక్క భీమారావు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలికిపెంట పంచాయతీలో 'జనం కోసం జనసేన'



ఆమదాలవలస, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలం తెలికిపెంట పంచాయతీ పర్వతాలుపేట, అగ్రహారం గ్రామాల్లో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, షన్ముఖ వ్యూహం, అధినేత కౌలు రైతులకు అండగా నిలబడే విధానం మరియు నియోజకవర్గంలో పార్టీ గెలిస్తే ప్రజల పక్షాన నిలబడి చేసే పనులు వివిధ అంశాలతో కరపత్రం రూపంలో జనం కోసం జనసేన కార్యక్రమంతో వివరించి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటుగా నియోజకవర్గం నాయకులు పైడి మురళిమోహన్, మండల నాయకులు ముదాడ్ల నాగరాజు, టంకాల తిరుపతి, రాకోటి రమేష్, కొంతరాపు మౌళి, మురాల మిన్నారావు, మోహన్, దుర్గాప్రసాద్, శ్రీధర్, రమేష్, కోటి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ వాయిదాపై హర్షం



కోటబొమ్మాళి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మండలంలోని దంత పంచాయతీని సారవకోట మండలంలో విలీనం చేయాలని ప్రతిపాదనలు చేస్తున్న నేపథ్యంలో బుధవారం గ్రామంలో జరగాల్సిన ప్రజాభిప్రాయసేకరణ వాయిదా పడడంపై స్థానిక టీడీపీ కార్యకర్తలు చల్ల సింహాచలం, మండవెల్లి మోహనరావు, సిమ్మ అ ప్పారావు, సిమ్మ వెంకటరావు, వెలమల చక్రధరం, వెలమల రాము, నక్క కృష్ణారావు, దండుపాటి ఆదినారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెంది అన్ని విధాలా సౌకర్యంగా ఉన్న కోటబొమ్మాళి మండలం విడిచి అరకొర సౌకర్యాలు ఉన్న సారవకోట మండలంలో విలీనం చేయడం ఎంత వరకు సబబవని వారు అన్నారు.

## వైఎస్సార్ సీపీకి మద్ధతుగా నిలవాలి



కోటబొమ్మాళి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ప్రజల కోసం ముఖ్యంగా పేద ప్రజానీకం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలంతా మద్ధతుగా నిలవాలని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావులు కోరారు. బుధవారం మండలంలోని కన్నెవలస పంచాయతీ చుట్టుగుండం గ్రామంలో నిర్వహించిన జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మనమంతా అండగా నిలవాలని వారు కోరారు. అనంతరం గ్రామంలో మురికి కాలువల నిర్మాణానికి మండల పరిషత్ నిధులు మంజూరు చేశారు. భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సింగుపురం వినోద్, ఎంపీటిసి బొడ్డు అప్పన్న, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు మహిళలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## కలిగాంలో 'జగనన్నే మా భవిష్యత్తు-నువ్వే మా నమ్మకం జగనన్న'



కొత్తూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కలిగాం గ్రామంలో సర్పంచ్ సనపల కోటేశ్వరరావు, కన్వీనర్లు, గృహసారధుల బృందంతో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు గ్రామంలోని ప్రతి గడపను సందర్శించి ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి ముమ్మర ప్రచారం చేస్తూ రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం నుంచి ప్రస్తుత శాసన సభ్యురాలు రెడ్డి శాంతిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో కలిగాం సర్పంచ్ సనపల కోటేశ్వరరావు, పారాపురం ఎంపీటిసి వనుము లక్ష్మినారాయణ, కొత్తూరు ఎంపిటిసి మరియు మండల వైకాపా ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, పారాపురం మాజీ సర్పంచ్ గర్భాక రామారావు, సాయి పంకజ్‌దాస్, కన్వీనర్ యందవ రవికుమార్, వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధిహామీ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ



సోంపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

సోంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ సమావేశంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మనదాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు మాట్లాడుతూ మండలంలో గల ప్రతి పంచాయతీలో జాబ్‌కార్డ్స్ లేని వారికి జాబ్‌కార్డులు త్వరగా ఇవ్వాలని మరియు అలాగే ప్రతిరోజు వేతనం రూ.272లు వచ్చేటట్టుగా ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్స్‌కు సూచించారు. అలాగే చెరువులు, మదుములు, కాలువలు, ఉపాధిహామీ మహిళలతో చేయించుకుని పంటలు పండించే రైతులకు ఇబ్బంది పడకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ దాసుతో పాటు ఎంపీడీఓ వెంకటరమణ, ఎపిఓ ప్రమీల, ఇరిగేషన్ జెఇ సూర్యప్రకాష్, జెడ్పీటిసి ప్రతినిధి తడక జోగారావు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## హెచ్‌ఎన్‌పేట వెల్‌నెస్ సెంటర్‌కు ఎంఎల్‌హెచ్‌పి డుమ్మా

సంతబొమ్మాళి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త




నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో హనుమంతునాయుడుపేటలో వెల్‌నెస్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఎంఎల్‌హెచ్‌పి కళ్యాణి తరచూ విధులకు డుమ్మా కొడుతున్నారు. ఎప్పుడు ఆ కేంద్రానికి వెళ్లినా తాళాలే దర్శనమిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఎంఎల్‌హెచ్‌పి వెల్‌నెస్ సెంటర్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ హనుమంతు నాయుడుపేట ఎంఎల్‌హెచ్‌పి అలా వ్యవహరించడం లేదని మీడియా బృందం పరిశీలనలో తేలింది. బుధవారం మీడియా బృందం నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి హనుమంతు నాయుడుపేట వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించగా సెంటర్ తాళాలు వేసి ఉన్నారు. ఆ సెంటర్‌లో ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు ఎమ్మెల్యే హెచ్‌పి ఎవరు లేకపోవడం గమనార్హం. గతంలో కూడా మీడియా బృందం ఇదే వెల్‌నెస్ కేంద్రాన్ని పరిశీలించినప్పుడు తాళాలు వేసే ఉన్నారు. అదే సమయంలో ఎంఎల్‌హెచ్‌పి కళ్యాణి వివరణ కోరగా వ్యక్తిగత సమస్య వలన రాలేదని తెలిపారు. దీంతో ఇదే విషయాన్ని డిప్యూటీ డిఎం అండ్‌హెచ్‌ఓ లక్ష్మి తులసి దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయింది. బుధవారం మీడియా బృందం పరిశీలించినప్పుడు వెల్‌నెస్ సెంటర్ తెరవకపోవడంతో అదే బృందం కె.లింగుడు వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించగా అక్కడ ఎంఎల్‌హెచ్‌పి వైద్య సిబ్బందితో మూలపేటలో పాఠశాలలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. కళ్యాణి వెల్‌నెస్ సెంటర్‌కు డుమ్మా కొడుతూ ఆసుపత్రిలోనే తరచూ ఉంటున్నారని తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతంలో సరైన వైద్యం అందించాలని ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు న్యాయం చేస్తారని పలువురు కోరుతున్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## రోడ్డు పనులను వేగవంతం చేయాలి

### ఐటిడిఏ పీఓ కల్పనాకుమారి



వీరఘట్టం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

వీరఘట్టం పట్టణంలో చేపడుతున్న రోడ్డు పనులను వేగవంతం చేయాలని, అందుకు తగ్గ చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ పిఓ కల్పానా కుమారి అన్నారు. బుధవారం పిఓగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వీరఘట్టంలో చేపడుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఇజీఎస్ నిధులు రూ.5.50 కోట్లతో 1.2 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. 2 లైన్ల నుంచి 4 లైన్ల ఒడ్డుగా విస్తరణ పనులు చేపడతున్నామని అన్నారు. ఈరోడ్డు పనులు వేగవంతం చేయుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ మురళి, ఆర్‌అండ్‌బి డీఈ గౌరీశ్వరరావు, ఏఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అవ్వాతాతలకు వైఎస్సార్ కంటి వెలుగు ఉచిత నేత్ర శిబిరం



కొత్తూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో అంధత్వ నివారణ లక్ష్యంగా రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత కంటి వైద్య సేవలు అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్న విషయం అందరికీ తెల్సిందే. ఈ మేరకు కొత్తూరు మండల కేంద్రంలోని గూనభద్ర సచివాలయ పరిధిలో సర్పంచ్ కె.వైకుంఠరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం జరిగింది. ఈ ఉచిత శిబిరానికి 68 మంది కంటి రోగులు హాజరు కాగా నలుగురికి అంతర కుసుమాలు ఉన్నట్లు ప్రముఖ ఆప్తాలమిక్ అధికారి డాక్టర్ ఇప్పిలి జానకిరామయ్య తెలిపారు. వీరందరికీ మే నెల 8వ తేదీన శ్రీకాకుళం తరలించనున్నట్లు తెలిపారు. శిబిరానికి హాజరైన వారిలో దృష్టి లోపం కలిగిన 23 మందికి కంటి అద్దాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన వారందరికీ సర్పంచ్ చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి కళ్యాణి, ఎఎన్‌ఎం ముత్యాలమ్మ, ఆశాలు భాగ్యలక్ష్మి, సుదేష్ణ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వైద్యశిబిరం



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. సుమారు 150మందికి పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పి.దేవేంద్రరెడ్డి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణవేణి, హేమ, రామ్మూర్తి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాలు నిర్ధారించుకోవాలి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

విద్యార్థులు లక్ష్యాలను నిర్ధారించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి అన్నారు. బెల్లుపడ ప్రాథమిక పాఠశాల 76వ వార్షికోత్సవం హెచ్‌ఎం నల్ల నీలాచలం అధ్యక్షతన జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, 14వ వార్డు కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ ఆశి లత, కస్తూర్బాగాంధీ స్పెషల్ ఆఫీసర్ పి.లక్ష్మిదేవి, ఉపాధ్యాయులు ప్రత్యూష, సత్యానంద్, ఎ.వి. పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## సొంతపార్టీ వారికే కండువా కప్పుకునే దుస్థితికి తెలుగుదేశం



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

సొంతపార్టీ వారికే కండువా కప్పుకునే దుస్థితికి తెలుగుదేశం పార్టీ దిగజారడం హాస్యాస్పదంగా ఉందని జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మరెడ్డి ఎద్దేవా చేశారు. మండల పరిషత్‌కార్యాలయ ఆవరణలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కీర్తిపురంలో జరిగిన సభలో ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అశోక్‌ల సమక్షంలో పార్టీలో చేరిన వైస్ సర్పంచ్ గిన్ని బాలరాజు తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి అని ఆధారాలతో నిరూపించారు. బొడ్డబడ బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిల్లి కృపారాణిలు ఏడుకోట్ల రూపాయలు ఎసిఎపి నిధులు మంజూరు చేశారని చెప్పారు. కార్యక్రమంలో దక్కత నూకయ్యరెడ్డి, చిట్టిబాబు, రాజశేఖర్‌రెడ్డి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా రవీంద్రభారతిలో కిడ్స్ స్నాతకోత్సవం



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

స్థానిక రవీంద్రభారతిలో కిడ్స్ స్నాతకోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ గేదెల కన్నంనాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ వెచ్చా నీలిమ 75 మంది యుకెజి చిన్నారులకు సర్టిఫికేట్లు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డీన్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా పరిహారం పంపిణీ



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 13వ వార్డు బెల్లుపడకు చెందిన మీన మోహనరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని భార్య మహాలక్ష్మికి వైఎస్సార్ బీమా తక్షణ పరిహారం 10వేల రూపాయలు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతినిధి బుడ్డెపు త్రినాధ్, అడ్మిన్ సెక్రటరీ సురేష్, వెల్ఫేర్ సెక్రటరీ బాలకృష్ణ, వాలంటీర్ దేవి, తదితరులు పాల్గొన్నారు.

13-4Pg10:Layout 1 4/13/23 12:20 AM Page 1






# సూర్య ఔట్.. రహానె ఇన్!

## ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ జట్టుకు కసరత్తులు

**న్యూఢిల్లీ:** పేలవమైన ఫామ్‌తో ఫ్యాన్స్‌ను, బిసిసిఐ అంచనాలను తల్లకిందులు చేస్తున్న సూర్యకుమార్‌యాదవ్‌కు ఈసారి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ టోర్నీలో అవకాశం ఛాన్స్ కొనితెచ్చుకున్నాడని తెలుస్తోంది. పేలవమైన బ్యాటింగ్‌తో తీవ్రమైన ఒత్తిడితో సతమతం అవుతున్నట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా నాలుగుసార్లు గోల్డెన్ డక్‌గా వెనుదిరగడాన్ని బిసిసిఐ తీవ్రంగాపరిగణిస్తోంది. ఈనేపథ్యంలోనే వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కు గాయంతో స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ దూరం కావడంతో ఆతనిస్థానంలో సూర్య తుదిజట్టులో ప్లేస్ దక్కించుకుంటాడని అందరూ అంచనావేసారు.

అయితే పేలవమైన ఫామ్‌తో ఆతడిని సెలక్టర్లు పక్కనపెట్టే అవకాశం లేకపోలేదు. ఇక వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానె చెన్నై సూపర్‌కింగ్స్ తరపున చెలరేగుతుండటంతో ఆతడిని మళ్లీ జట్టులోకి తీసుకుంటారని అంచనా. బ్యాకప్‌గా తెలుగు ఆటగాడు హనుమ విహారీపేరుపరిశీ లస్తున్నారు. ఛతేశ్వర్‌పుజారా తన వైస్‌కెప్టెన్సీని నిలబెట్టుకోగలడని వాదనలున్నాయి. జస్‌ప్రీత్‌బుమ్రా, రిషబ్‌పంత్‌లు జట్టుకు దూరం అయిన క్రమంలో పుజారా వైస్‌గా జట్టులో ఉంటాడని బిసిసిఐ అధికారులు చెపుతున్నారు. సూర్యను పక్కనపెడతారని ఇప్పుడే చెప్పలేమని, సెలక్టర్లదే తుదినిర్ణయమని చెపుతున్నారు. 15 మంది ఆటగాల్లతోకూడిన జట్టుతోపాటు ఇద్దరురిజర్వుప్లేయర్లను మాత్రమే డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఎంపికచేయాల్సి ఉంటుంది. జట్టులో పెద్దగా మార్పులుండే అవకాశం లేదు. మయాంక్, సర్ఫరాజ్, అజింకాయ రహానె అద్భుతంగా రాణించినా ఎవరిని ఆడించాలన్నది సెలక్టర్లనిర్ణయం అని బిసిసిఐ అధికారి చెప్పారు. ఐసిసి డెడ్‌లైన్‌ప్రకారంమే ఏడో తేదీలోపు జట్లనుప్రకటించాలి.

మార్పులుచేర్పులకు మే 22వరకూ అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆడిన జట్టునే బిసిసిఐ దాదాపు కొనసాగిస్తుంది. ఐపిఎల్ సీజన్‌ముగిసిన వెంటనే టీమిండియా ఇంగ్లండ్ వెళుతుంది. లండన్‌లోని ఓవల్‌వేదికగాజరిగే ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌లో ఆస్ట్రేలియాతోభారత్‌తలపడుతుంది. తుదిజట్టు అంచనాగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, శుభ్‌మన్‌గిల్, రవీంద్రజడేజా, శ్రీకర్‌భరత్, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌సిరాజ్, మహ్మద్‌షమీ, ఉమేష్‌యాదవ్, ఇషాన్‌కిషన్, జయదేవ్‌ఉనద్కత్, సూర్యకుమార్‌యాదవ్/హనుమ విహారిలు ఉంటారని అంచనా.

# పేసర్లకు తరచూ గాయాలేంటి?

## మాజీ చీఫ్‌కోచ్ రవిశాస్త్రి



**న్యూఢిల్లీ:** టీమిండియా పేసర్లపై మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసాడు. వరుసగా గాయాల పాలుకావడం సరైన పద్ధతి కాదన్నాడు. గత సెప్టెంబరునుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం అయిన జస్‌ప్రీత్‌బుమ్రా ఐపిఎల్ 16వ సీజన్లోనూ ఆడటంలేదు. చెన్నై జట్టు సూపర్ ఫాస్ట్‌బౌలర్ దీపక్‌చాహర్‌కూడా గాయంతో దూరం అయ్యాడు. భారత పేస్‌దళం తరచూ గాయాలు పాలుకావడం భవిష్యత్తులో తీవ్ర ప్రభావం చూపుతుందని రవిశాస్త్రి అన్నాడు. బిసిసిఐ, ఐపిఎల్‌ఫ్రాంచైజీలు తప్పనిసరిగా దృష్టిసారించాలనిసూచించారు. లేకపోతే ఇరువురికీ నష్టమని అన్నాడు. గడచిన మూడునాలుగేళ్లుగా కొంతమంద ఇజాతీయ క్రికెట్ అకాడమీలో శాశ్వత నివాసితులుగా ఉన్నారని, వారికి త్వరలోనే రెసిడెంట్‌పర్మిట్‌కూడా వస్తుందేమోనని ఛలోక్తులు విసిరాడు. ఇది భారత క్రికెట్‌కు మంచిది కాదని, వరుసగా గాయపడుతుంటే ఎక్కువ క్రికెట్ ఆడటం కష్టం అన్నాడు. కనీసం నాలుగు మ్యాచ్లఉ కూడా ఆడలేకపోతే ఎన్సీఎకు వెళ్లి లాభం ఏమిటన్నాడు. ఐపిఎల్‌లోనూ గాయాల బెడద ఎక్కువైందని దీనివల్ల అందరికీ నష్టంచేకూరుతుందని, ప్రతిమూడు మ్యా చ్‌లకు ఎన్‌సిఎకువెళ్లి వస్తుంటే ఇంకేం ఆడతారని ప్రశ్నించాడు. బౌలర్లు ఫిట్‌గా ఉన్నట్లు భావిస్తేనే ఆడాలని, లేనిపక్షంలో జట్టుకు, బిసిసిఐ, ఫ్రాంచైజీలకు తీవ్ర నిరాశను కలిగిస్తుందని రవిశాస్త్రి అన్నాడు.

# ఓటమిలోనూ డేవిడ్ వార్నర్ అరుదైన రికార్డు



**న్యూఢిల్లీ:** ముంబయి ఇండియన్స్‌తో ఢిల్లీస్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్ ఓటమి పాలయినప్పటికీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ అరుదైన రికార్డుసాధించాడు. ఐపిఎల్‌లో మొత్తం 600 ఫోర్లు బాదిన రికార్డుసాధించాడు. ముంబయి ఇండియన్స్‌పై మ్యాచ్‌లో 47 బంతుల్లో ఆరుఫోర్లతో 51 పరుగులుచేసాడు ఈ ఆరు ఫోర్లతో ఆతడు 600 బౌండరీల మార్క్‌ను దాటేసాడు. ఐపిఎల్‌మ్యాచ్‌ల్లో ఇప్పటివరకూ ఆతడు చేసిన బౌండరీలసంఖ్య 604కు చేరింది. అక్కడితో ఆగేది కాదని కూడా ఆతడు చెపుతున్నాడు. మున్ముందు మరిన్న భౌండరీలు కురిపిస్తాడని ఫ్యాన్స్ జోస్యం చెపుతున్నారు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరును ఢీకొట్టాల్సి ఉంది. ఢిల్లీకేపిటల్స్‌కు పరాజయాల బాట పట్టిన నేపథ్యంలో ఈమ్యాచ్ అటు ఆర్సీబీకి కూడా అత్యంతకీలకమైనదే. తొలిమ్యాచ్‌లో గెలిచిన తర్వాత ఆర్సీబీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌ను గెలిచి తీరాల్సిన పరిస్థితిలో ఉంది. ఢిల్లీకిప్రతిష్టాత్మకమైనదే. నాలుగు మ్యాచ్‌లు ఆడినా ఇంకా ఢిల్లీజట్టు బోణీకొట్టలేదు. దీనికితోడు కెప్టెన్సీ తీసుకున్నాక వార్నర్ మ్యాచ్ గెలవాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది.




# మీరు కర్మను నమ్మితే మేం శర్మను నమ్మాం!

## ఆర్సీబీపై ముంబయి ఫ్రాంచైజీ ట్వీట్ వైరల్

**ముంబయి:** ఢిల్లీకేపిటల్స్‌పై ముంబయి ఇండియన్స్ విజయం సాధించి ఐపిఎల్ 16వ సీజన్లఓ తొలి విజయం నమోదుచేసింది. మ్యాచ్ గెలిచాక స్వయంగా ముంబయి ఫ్రాంచైజీ తన ట్విట్టర్‌లోఆర్సీబీని ట్రోల్‌చేస్తూ ఒక పోస్టు పెట్టింది. మీరు కర్మను నమ్ముకున్నారు. మేం మాత్రం శర్మని నమ్మాం అని ట్వీట్‌చేసింది. ముంబయి ఇండియన్స్ ఇంత ఆవేశంగా పోస్టుచేయడానికి వెనుక ఒక కారణం కూడా లేకపోలేదు. సీజన్‌లో తొలిమ్యాచ్ ఆర్సీబీతో ఆడింది. ఆమ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 8 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. కోహ్లీ డుప్లెసిస్‌లు చెలరేగడంతో ఆర్సీబి 172 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే అందుకుంది. ఈమ్యాచ్‌ఆర్సీబీ హోంగ్రౌండ్ బెంగళూరులోజరిగింది. మ్యాచ్‌లో అభిమానులు హద్దుమీరి ప్రవర్తించారు. ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్ సమయంలో రోహిత్ బ్యాటింగ్‌చేస్తుంటే రోహిత్ వడాపావ్ అంటూ హేళనచేసారు. పలుమార్లు ముంబయి ఆటగాల్లను కించపరిచేలా నినాదాలుచేసారు. ఇవన్నీ ముంబయి ఫ్రాంచైజీకి నచ్చలేదు. తాజాగా ముంబయి గెలవడంతో ఫ్రాంచైజీ ఆర్సీబీకి వార్నింగ్ ఇస్తూ ఈపోస్టుపెట్టింది. ముంబయి ఇండియన్స్‌పై గెలిచిన ఆర్సీబీ తర్వాత వరసగా రెండుమ్యాచ్లల్ల ఓడింది. ఇకలక్నోతో జరిగిన మ్యాచ్‌లో అయితేఆర్సీబీ ఓడిన తీరు అందరికి తెలిసిందే. చివరి ఓవర్‌వరకూ థ్రిల్లింగ్‌గా సాగి మ్యాచ్‌లో ఆర్సీబీ ఓటమి పాలయింది. మొదట నికొలస్‌పూరన్, మార్కస్ స్టొయినిస్‌లు ఆర్సీబీనుంచి మ్యా చ్‌నులాగేసుకునే విధంగా ఆడారు. చివరి ఓవర్‌లో ఆర్సీబీ పుంజుకుంది. కర్మఫలితం ఇలాగే రాసి ఉంటే ఓటమిని మాత్రం ఎవరూ తప్పించలేదు. ఆరోజు లక్నోచేతిలో ఆర్సీబీ ఓడిపోవాలని రాసి ఉన్నట్లుంది. ఇక హర్షల్‌పటేల్‌వేసిన చివరి ఓవర్‌లో రెండు వికెట్లు పడినప్పటికీ మన్కడింగ్‌చేసినప్పటికీఆర్సీబీకి కలిసి రాలేదు. అందుకే మ్యాచ్ ఓడిపోయింది. అందులోభాగంగానే ముంబయి ఇండియన్స్ ఈరోజు ఆర్సీబీని హెచ్చరిస్తూ తనశైలిలో ట్వీట్‌చేసింది. ఇపుడు ఈ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది.

# ఆరు ఇన్నింగ్స్‌లో నాలుగుసార్లు డకౌట్

## నిరాశపరుస్తున్న సూర్య ఫామ్



**ముంబయి:** టి20ల్లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాడిగానిలిచిన సూర్యకుమార్ యాదవ్ ఐసిసి ర్యాంకింగ్స్‌లోకూడా టాప్‌లో ఉన్నాడు. కానీ 2023లో సీన్‌పూర్తిగా రివర్స్ అయింది. ఎవరూ ఊహించనిరీతిలో ఆరు ఇన్నింగ్స్‌లోసూర్య నాలుగుసార్లు గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌చేరాడు. ఆస్ట్రేలియాతోజరిగిన మూడు వన్డేల్లో వరుసగా గోల్డెన్‌డక్ అయిన సూర్య తనకు ఎంతో ఇష్టమైన టి20 ఫార్మాట్‌లో సత్తా చాటతాడని అందరూ భావించారు. కానీ ఐపిఎల్ తొలిమ్యాచ్‌లో ఆర్సీబీపై 15 పరుగులుచేసిన సూర్యచెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఒక్కపరుగు మాత్రమేచేసి ఔట్ అయ్డాఉ. ఢిల్లీఓజరిగినమ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలిబంతికే మిస్టర్ 360 ఔట్ అయ్యాడు. ఒకప్పుడు జట్టును ఒంటిచేత్తో గెలిపించిన సూర్య పేలవమైన రీతిలో ఐట్ అవుతుండటం ఫ్యాన్స్‌నునిరాశపరుస్తోంది. వరుసగా విఫలం అవుతున్న సూర్యకు మాజీక్రికెటర్లు అండగా ఉన్నారు. ఢిల్లీ,ముంబై మ్యాచ్ తర్వాత ఢిల్లీక్యాపిటల్స్‌కోచ్ రిక్కీపాంటింగ్ సూర్యతో మాట్లాడాడు. భారత వరల్డ్‌కప్‌జట్టులో సూర్యకు స్థానం కల్పించాలని పాంటింగ్‌సూచించాడు. ఢిల్లీతోమ్యాచ్‌లోమూడు వికెట్లు తీసి ముంబయి విజయంలో కీలకపాత్రపోషించిన పియూష్‌చావ్లా సైతం సూర్యకు అండగా నిలిచాడు. సూర్య మళ్లీ టచ్‌లోకి రావడానికి పెద్ద సమయం పట్టదన్నాడు. సూర్య ఫామ్ మాకు ఎప్పటికీ ఆందోళన కరంకాదు. ఈ ఫార్మాట్‌లో మళ్లీ లయను అందుకోడానికి పది బంతులు చాలు. నాలుగు ఫోర్లు కొడితేచాలు ఫామ్‌లోకి వస్తాం. సూర్య ఫస్ట్‌బాల్‌కే ఔట్ అయ్యాడు. కొన్నిసార్లు జరుగుతుంది. సూర్యకు విశ్వాసం మెండు. ఆతడు ఫామ్‌లోకిరావడానికి పదిబంతులు చాలు అని చావ్లా అన్నాడు. టీమిండియా మాజీ కోచ్‌కూడా సూర్యకు అండగా నిలిచాడు. త్వరలోనే ఛాన్సులు అందుకుంటాడని, ఇది టి20 క్రికెట్ అయిన ఆకుదురుకో దానికి కొంతసమయం తీసుకో అని రవిశాస్త్రి సలహా ఇచ్చాడు.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఏప్రిల్ 12:** బులియన్ మార్కెట్లో ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్న విషయం విదితమే. తాజాగా బంగారం, వెండి ధరలు పెరిగాయి. బుధవారం దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.300 పెరిగి హైదరాబాద్‌లో రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.330 పెరిగి రూ.60,760గా ఉంది. వెండి కిలో రూ.80,400లుగా ఉంది. అదేవిధంగా కిలో వెండి ధర కూడా రూ.300 మేర పెరిగి రూ.76,600లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,850గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.60,910గా ఉంది. కిలో వెండి రూ.76,600లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10గ్రాముల బంగారంధర రూ.55,700 లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.60,760లుగా ఉంది. వెండి కిలోకు రూ.76,600. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 56,300 లుగా



ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.61,420 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.80,400లుగా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.56,300, 24 క్యారెట్లు రూ.60,760లుగా ఉండగా, కిలో వెండి ధర రూ.76,600లుగా కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,750, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,810లుగా ఉంది. కిలో వెండి ధర రూ.80,400లుగా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700, 24 క్యారెట్ల 10 గ్రాములు రూ.60,760గా ఉండగా, కిలో వెండి ధర రూ.80,400లుగా ఉంది. విశాఖపట్నంలో22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700, 24 క్యారెట్లు 10 గ్రాములు రూ.60,760గా ఉండగా, కిలోవెండి ధర రూ. 80,400 లుగా ఉంది.

## వాణిజ్యం

# గీతా గోపీనాథ్‌తో నిర్మలా సీతారామన్ భేటీ

**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** అమెరికా పర్యటనలో ఉన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఐఎంఎఫ్ ప్రపంచబ్యాంకు వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెరుగుతున్న వడ్డీరేట్లు, పెరిగిన రుణాలు, ఆర్థిక రంగానికి ఉన్న ప్రతికూల పరిస్థితులు, ద్రవ్యోల్బణం, భౌగోళిక, రాజకీయ అంశాలు, చైనాలో ఆర్థిక క్షీణత వంటి అంశాలపై చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్‌తో సీతారామన్ మంగళవారం భేటీఅయ్యారు. ఈ భేటీలో రుణ సమస్యలు, ఇతర అంశాలపై చర్చించారు. ఆర్థిక మంత్రితో మంచి చర్చలు జరిగాయి. జి20కి ప్రాతినిధ్యం వహిసుతన్న భారతదేశం రుణ సమస్యలు, క్రిప్టో సంబంధిత సవాళ్లపై పురోగతిని సాధిస్తోంది అని గోపీనాథ్ ట్వీట్ చేశారు.



# ఎంఅండ్ఎం మాజీ చైర్మన్ కన్నుమూత

**ముంబై, ఏప్రిల్ 12:** మహీంద్రా అండ్ మహీంద్రా ఎమెరిటస్ చైర్మన్ కేషుబ్ మహీంద్రా (99)బుధవారం కన్నుమూశారు. ఇన్‌స్పేస్ చైర్మన్ పవన్ కె.గోయెంకా తన ట్విట్టర్ ద్వారా ఈ విషయాన్ని ధృవీకరించారు. పారిశ్రామిక ప్రపంచం నేడు అత్యంత ఉన్నతమైన వ్యక్తిని కోల్పోయింది. వ్యాపారం, ఆర్థిక శాస్త్రం, సామాజిక విషయాల్లో స్ఫూర్తి దాయకమైన వ్యక్తి అంటూ సంతాపాన్ని ప్రకటించారు. 1947లో మహీంద్రా గ్రూప్‌లో చేరిన కేషుబ్ 48 సంవత్సరాల పాటు కంపెనీకి చైర్మన్‌గా నాయకత్వం వహించారు. కేషుబ్ మహీంద్రా పరోపకారి. దేశంలో నైతిక సంస్థలను నిర్మించడంలో దోహపడ్డారు. అనేక



ప్రతిష్టాత్మక సంస్థలు, కమిటీల్లో భాగమై తన వంతు సేవలను అందించారు. కంపెనీ లా అండ్ ఎంఆర్‌టిపిపై సచార్ కమిషన్, పరిశ్రమల సెంట్రల్ అడ్వైజరీ కౌన్సిల్ వంటి కమిటీల్లో పనిచేయడానికి ఆయనను ప్రభుత్వం నియమించింది. 2004-2012 మధ్య కాలంలో న్యూఢిల్లీలోని వాణిజ్యం అండ్ పరిశ్రమల ప్రధాన మంత్రి మండలిలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన సెయిల్, టాటా స్టీల్, టాటా కెమికల్స్, ఇండియన్ హోటల్స్, ఐఎఫ్‌సి, ఐసిఐసిఐతో సహ ప్రైవేట్ అండ్ పబ్లిక్ డొమైన్‌లో అనేక బోర్డులు, కౌన్సిల్‌లలో కూడా పనిచేశారు. పరిశ్రమకు చేసిన కృషిని గుర్తించిన ఫ్రెంచ్ ప్రభుత్వం 1987లో అవార్డుతో సత్కరించింది. ప్రస్తుత ఎంఅండ్ఎం చైర్మన్ ఆనంద్ మహీంద్రాకి మేనమామ కేషుబ్. తన తండ్రి స్థాపించిన మహీంద్రా గ్రూప్‌లో 1963 నుంచి 2012 వరకు చైర్మన్‌గా విశేష సేవలందించారు. ఆయన పదవీ విరమణ తర్వాత, వారసుడిగా మేనల్లుడు ఆనంద్ మహీంద్రాను గ్రూప్ చైర్మన్‌గా ఎంపికయ్యారు.


**ముంబై, ఏప్రిల్ 12:** దేశంలోని యువ ఎంటర్ ప్రెన్యూర్స్, స్టార్టప్ వ్యవస్థాపకులతో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి తన అనుభవాలను పంచుకుంటారు. దీనికి తోడు విద్యార్థులతో కూడా కలుస్తుంటారు. ఈ క్రమంలో వారికి కొన్ని చిట్కాలు, సూచనలు ఇస్తుంటారు. కంపెనీల వ్యవస్థాపకులకు ఇటీవల ఎఆర్ నారాయణ మూర్తి ఒక విలువైన సలహాను ఇచ్చారు. వ్యాపార ఆలోచనలో వైఫల్యాలను ప్రారంభంలోనే గుర్తించడం చాలా ముఖ్యమని అన్నారు. ఎల్లప్పుడూ ఒకే ఆలోచనకు

# ఇన్వెస్టర్లకు ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి గైడ్‌లైన్స్



అతుక్కుని ఉండకూడదని నొక్కి చెప్పారు. స్నాప్‌డీల్ సహ వ్యవస్థాపకుడు కునాల్ బహ్ల్ మాట్లాడుతూ, వ్యవస్థాపకులు తమ ఆలోచనలో 'నిర్మాణ బలహీనత' అని కనుగొంటే, ఆ ఆలోచనను వదులుకోవాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తించాలని అన్నారు. అయితే దానిని ఎప్పుడు వదులుకోవాలి లేదా ఎలాంటి పరిస్థితుల్లో పోరాడాలనేది ఎలా నిర్ణయించుకోవాలని కునాల్ ప్రశ్నించారు. దీనికి బదులిస్తూ నారాయణ మూర్తి 1976లో సాఫ్ట్‌ట్రానిక్స్ అనే కంపెనీని స్థాపించిన సమయాన్ని గుర్తుచేసుకున్నారు. సాఫ్ట్‌ట్రానిక్స్‌లో తన వైఫల్యానికి కారణాలను, తొమ్మిది నెలల్లో దానిని ఎందుకు మూసేసిన కాలానికి వెళ్లారు. ఆ సమయంలో దేశంలో ఐటి సర్వీసెస్ మార్కెట్ లేదని తాను గుర్తించానని గ్రహించినట్లు మూర్తి తెలిపారు. చాలా తక్కువ మంది వద్ద, కొన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద కంప్యూటర్లు ఉండడం అదుకు కారణమని వెల్లడించారు.


# పెరిగిన విమాన ప్రయాణికుల రద్దీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** గత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానయాన పరిశ్రమ రికవరీ బాటలో పయనించిందని ప్రముఖ పరిశోధనా సంస్థ ఇక్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. గత యేడాది 60 శాతం వృద్ధితో పరిశ్రమలో ప్రయాణికుల రద్దీ 13.60 కోట్లకు పెరిగింది. అయినప్పటికీ, 14.15 కోట్లతో కరోనాకు ముందు నాటి కంటే 4శాతం కంటే తక్కువగా ఉందిన ఇక్రా వెల్లడించింది. ఇక్రా తాజా గణాంకాల ప్రకారం, గత యేడాది మార్చితో ముగిసిన సంవత్సరంలో మొత్తం 8.52 కోట్ల మంది ప్రయాణికులు దేశీయ రూట్లలో ప్రయాణించారని భారత విమానయాన సంస్థలు తెలిపాయి. అలాగే ఈ యేడాది మార్చిలో దేశీయ విమాన ప్రయాణికుల రద్దీ 1.30 కోట్లుగా ఉంది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇది 22శాతం అధికమని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ సుప్రియో బెనర్జీ చెప్పారు. దేశీయ విమానయాన ప్రయాణికుల రద్దీ విషయంలో పరిశ్రమ మెరుగైన వృద్ధిని చూసినప్పటికీ, ఏవియేషన్ టర్బైన్ ఇంధనం ధరలుపెరగడం, అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి మారకం బలహీనపడడం వంటి సవాళ్లు పరిశ్రమను వెంటాడుతున్నాయని ఇక్రా అభిప్రాయపడింది. తమ ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదలకు అనుగుణంగా ఛార్జీల పెంపు ఉండేలా విమానయాన సంస్థలు చేస్తున్న ప్రయత్నాలు లాభదాయకతను పెంచేందుకు దోహదపడవచ్చని సుప్రియో బెనర్జీ పేర్కొన్నారు.

# ఆండ్రాయిడ్ యూజర్లకు కొత్త ఫీచర్


**ముంబై, ఏప్రిల్ 12:** ఆండ్రాయిడ్ పరికరాల కోసం గూగుల్ సరికొత్త ఫీచర్‌ను తీసుకొస్తోంది. ఫోన్లలో స్టోరేజ్ సమస్యకు పరిష్కారంగా 'ఆటో ఆర్కైవ్' అనే ఫీచర్‌ను తీసుకొస్తున్నట్లు తన బ్లాగ్ పోస్టులో గూగుల్ పేర్కొంది. ఈ ఫీచర్ వల్ల యూజర్లకు సంబంధించిన ఎలాంటి డేటా తొలగిపోదు. ఇది కేవలం తక్కువగా వాడిన యాప్‌ల డేటాను మాత్రమే ఆర్కైవ్ చేస్తుంది. ఆ యాప్‌లకు సంబంధించిన క్లౌడ్ ఐకాన్ ఫోన్‌లలో అలాగే ఉంటుంది. ఆటో ఆర్కైవ్ అనేది యాప్‌ను పూర్తిగా అన్‌ఇన్‌స్టాల్ చేయాల్సిన అవసరం లేకుండానే ఆండ్రాయిడ్ యూజర్లు తమ ఫోన్లు, ఇతర పరికరాల్లో స్టోరేజ్ స్పేస్‌ను ఖాళీ చేయడానికి రూపొందించిన కొత్త ఫీచర్. ఈ ఫీచర్‌ను యూజర్లు ఎంచుకుంటే వారి ఫోన్లు, ఇతర ఆండ్రాయిడ్ పరికరాల్లో



తక్కువగా వినియోగించే యాప్‌లు పాక్షికంగా తొలగిపోతాయి. దీంతో ఈ మేరకు స్టోరేజ్ స్పేస్ ఖాళీ అవుతుంది. అయితే తమకు సంబంధించిన ముఖ్యమైన డేటా తొలగిపోతుందని యూజర్లు కంగారు పడాల్సిన పనిలేదు. యూజర్ల డేటా, పాక్షికంగా తొలగించిన యాప్ ఐకాన్‌లు కూడా ఫోన్‌లో అలాగే ఉంటాయి. కాబట్టి ఒకవేళ యూజర్లు తొలగించిన యాప్‌ను మళ్లీ ఉపయోగించాలనుకున్నప్పుడు దాన్ని మరోసారి డౌన్‌లోడ్ చేసుకుని ఎక్కడి నుంచి యాప్ డేటా తొలగిపోయిందో తిరిగి అక్కడి నుంచి కొనసాగించవచ్చు. అయితే ఆ యాప్ గూగుల్ ప్లేస్టోర్ అందుబాటులో ఉన్నంతవరకే.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిదో రోజూ లాభాల్లోనే ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఔషధ, ఆరోగ్య సంరక్షణ




రంగ షేర్లు రాణించాయి. ఉదయం సెన్సెక్స్ 60,180.20 వద్ద లాభాల్లో ప్రారంభమై, చివరికి 235.05 పాయింట్లు పెరిగి 60,392.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,759.55 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 90.10 పాయింట్లు పెరిగి 17,812.40 పాయింట్ల వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎస్‌బిఐ, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్ లిమిటెడ్ షేరు బుధవారం 5.87 శాతం పెరిగవ రూ.477.35 వద్ద నిలిచింది. నెస్లే ఇండియా 10 రూపాయల ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై 27 రూపాయల మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఈ షేరు 1.09 శాతం క్షీణించి 19,460 రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.